# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 12-02-2024 | సంపుటి: 16 సంచిక: 327 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నాటో దేశాలపై దాడి చేయమని రష్యాను ప్రోత్సహిస్తా

**అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు**



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బకాయిలు చెల్లించని, రక్షణ బడ్జెట్ పెంచని నాటో దేశాలపై రష్యా దాడి చేస్తే.. తాను రష్యాను ప్రోత్సహిస్తానని చెప్పారు.

మిగతా 2లో..

## రెండేళ్ల తర్వాత యాదాద్రి కొండపైకి ఆటోలకు అనుమతి



యాదగిరిగుట్ట: దాదాపు రెండేళ్ల తర్వాత యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి కొండపైకి ఆటోలను అనుమతించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి జిల్లా కలెక్టర్, డీసీపీ, ఆలయ ఈవోను ఆటో ఎక్కించుకొని ఎమ్మెల్యే స్వయంగా

మిగతా 2లో..








## పాకిస్తాన్‌లో సంకీర్ణ ప్రభుత్వమే!!

ఆర్థిక సంక్షోభం, ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలతో సతమతం అవుతున్న పాకిస్తాన్‌లో ఫిబ్రవరి 8న సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 266 జాతీయ అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల కౌంటింగ్ ఈ రోజు పూర్తైంది. అయితే, ఏ పార్టీకి కూడా స్పష్టమైన మెజారిటీని సొంతం చేసుకోలేదు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఇన్సాఫ్ (%ూు×%)కి చెందిన నేతలు ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగారు. మరోవైపు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పార్టీ అయిన "పాకిస్తాన్ ముస్లింలీగ్-నవాజ్", బిలావల్ భుట్టో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ) పోటీలో నిలిచాయి. అయితే,

మిగతా 2లో..

## పార్టీ గుర్తు కాదు.. సిద్ధాంతాలు ముఖ్యం

### ఎన్నికల కమిషన్‌పై మండిపడిన శరద్ పవార్

మహారాష్ట్ర రాజకీయాలలో కురు వృద్ధుడు శరద్ పవార్ తమ పార్టీ పేరు, గుర్తుని ఎన్నికల కమిషన్ లాగేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ స్థాపించి.. దాని నిర్మాణం చేసిన వ్యక్తిని.. ఆ పార్టీకి ఎన్నికల కమిషన్ దూరం చేసిందని.. ఇలా జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. శరద్ పవార్ 1999లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(%చీజూ%)ని స్థాపించారు. ఇటీవల ఎన్నికల కమిషన్ ఆయన పార్టీ పేరు, ఎన్నికల గుర్తుని ఆయన

మిగతా 2లో..





## ఇరిగేషన్ శాఖపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

### ఇరిగేషన్ శ్వేతపత్రంపై చర్చకు సన్నద్ధం

### కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం

హైదరాబాద్: ప్రజాభవన్‌లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. సోమవారం అసెంబ్లీలో నీటిపారుదలశాఖపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనున్న తరుణంలో ప్రజాభవన్‌లో ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నీటిపారుదల తీరుతెన్నులపై జరిగే చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం, మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశం చేశారు. కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించే విషయంలో నెలకొన్న వివాదంపైనా ప్రధానంగా చర్చించారు. మరోవైపు నిర్మాణ లోపాలు ఎత్తి చూపేందుకు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీని ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. బ్యారేజీ దెబ్బతిన్న ప్రాంతానికి చేరుకొనే విధంగా చదును పనులు చేస్తున్నారు. బ్యారేజీ దిగువన, గోదావరికి తీరానికి వెళ్లే మార్గాలను సులభతరం చేస్తున్నారు. వ్యూపాయింట్ ప్రాంగణం వద్ద 3 వేల మంది కూర్చునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడే నిర్మాణ లోపాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్, సభ నిర్వహించే అవకాశం ఉంది. భద్రతపరంగా ఆయా మార్గాల్లో పోలీసు అధికారులు ప్రయాణించి పరిశీలించారు. రహదారులు, కల్వర్టులను బాంబు స్క్వాడ్ తనిఖీ చేస్తోంది.



## ఈ నెల 20 నుండి బీజేపీ విజయ సంకల్ప యాత్రలు

### తెలంగాణలో అన్ని స్థానాలకు పోటీ చేయబోతున్నాం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

ఈ నెల 20 నుండి బీజేపీ విజయ సంకల్ప యాత్రలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి దేశ వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో సానుకూల వాతావరణం ఉందన్నారు. ప్రజలు నరేంద్ర మోడీకి కమలం పువ్వుకే ఓటేసెందుకు ముందే నిర్ణయం తీసుకున్నారని, తెలంగాణ లో బీజేపీ అన్ని స్థానాలకు పోటీ చేయబోతున్నామన్నారు. తెలంగాణ ప్రజల మద్దతు, ఆశీస్సుల కోసం 5 యాత్రలు

మిగతా 2లో..

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు నోటీసులు

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంచిర్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి%ూా% ఇందులో భాగంగా ఆదివారం నోటీసులు అందజేశారు. నోటీసులు

మిగతా 2లో..



## మరోసారి భారీ నిరసనకు అన్నదాతలు సిద్ధం

### నేడు ఢిల్లీ సరిహద్దుల వద్ద మహాధర్నాకు సన్నద్ధం

మూడేళ్ల క్రితం దేశ రాజధాని ఢిల్లీని భారీ సంఖ్యలో చుట్టుముట్టిన రైతులు.. మరోసారి నిరసనకు రెడీ అయ్యారు. మరి కొన్ని నెలల్లో లోక్ సభ ఎన్నికలుండగా..ఇలాంటి నిరసనలు తమ ప్రభుత్వానికి అపఖ్యాతి తెచ్చిపెడతాయని మోదీ నాయకత్వంలోని బిజేపీ ప్రభుత్వం భయపడుతోంది. అందుకే రైతు సంఘాలను నిరసన చేయకుండా ఆపేందుకు, అణిచివేసేందుకు.. అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఫిబ్రవరి 13న దేశంలోని 200కు రైతు సంఘాలు ఢిల్లీ సరిహద్దుల వద్ద మహాధర్నాకు సన్నధమవుతున్నారు. ఈ ధర్నాలో పంజాబ్, హర్యాణా, కేరళ, కర్ణాటక లాంటి రాష్ట్రాల నుంచి రైతులు

మిగతా 2లో..

## కృష్ణా జలాలపై నేడు అసెంబ్లీలో క్లారిటీ ఇస్తాం


### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

కృష్ణా జలాలపై నేడు అసెంబ్లీలో క్లారిటీ ఇస్తామన్నారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేపు అసెంబ్లీలో మా ప్రశ్నలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలన్నారు. ఎల్లుండి కేసీఆర్ మీటింగ్ స్టార్ట్ అయ్యే లోపు తెలంగాణ ప్రజలకు నిజాలు చెప్తామని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ నీళ్లను జగన్ కోసం ఏపీకి తరలించారని, సెంటిమెంట్ వాడుకుందామంటే ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఏపీకి నీళ్ల విషయంలో కేసీఆర్ సహాయం చేశారని జగన్ అసెంబ్లీ లో చెప్పారని, కేసీఆర్ టీమ్ కి బుద్ధి చెపుతామన్నారు. సెంటిమెంట్ రగిల్చి ఓట్లు

మిగతా 2లో..

## బీజేపీకి ఒంటరిగానే 370 పైగా ఎంపీ సీట్లను గెలుస్తుంది

### ఝబువా లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో నరేంద్రమోడీ



లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని మధ్యప్రదేశ్ ఝబువా నుంచి ప్రధాని నరేంద్రమోడీ ఈ రోజు ప్రారంభించారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ఈ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే 370కి పైగా ఎంపీ సీట్లను గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

## ఆటోమెటిక్‌గా టోల్ వసూలు చేసే ఫాస్టాగ్ తొలగింపు

### కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

టోల్ ప్లాజాల వద్ద టోల్ వసూళ్ళపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జీలు వసూలు చేసే ఫాస్టాగ్‌ను తొలగించాలని నిర్ణయించింది. గతంలో టోల్ ప్లాజాల దగ్గర వాహనదారులు మాన్యువల్‌గా టోల్ ఛార్జీలు చెల్లించాల్సి ఉండేది. తర్వాత ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జీలు వసూలు చేసే ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా దాని స్థానంలో కేంద్రం కొత్తగా జీపీఎస్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్‌ను

మిగతా 2లో..




## పార్లమెంటు ఎన్నికల వేళ..

### తెలంగాణ వ్యాప్తంగా భారీగా ఎంపీడీఓల బదిలీలు


ఇతర తెలంగాణ ఉమ్మడి జిల్లాల బ్యూరో చీప్,
బందెల రాజశేఖర్


ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 11

పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా భారీగా ఎంపీడీవోల బదిలీలు అయ్యారు. రెండు రోజుల క్రితమే రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్లు తహసిల్దార్లు బదిలీ కాగా సీఐలు ఎస్ఐలు బదిలీ అయ్యారు ఆదివారం అధిక సంఖ్యలో మండల స్థాయిలో పనిచేసే ఎంపీడీవోలు బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 395 ఎంపీడీవోలను

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం లేదు

దేశంలో ఆహారధాన్యాల సేకరణ,వ్యవసాయ విధానంలో మార్పులు రానంత వరకు ..వాటి ధరలు అనూహ్యంగా పెరుగుతూనే ఉంటాయి. తాజాగా దేశంలో బియ్యం ధరలు చుక్కలనంటాయి. కర్నూలు సోనా బియ్యం కిలో 70కి చేరువలో ఉన్నాయి. ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఎక్కడా కఠిన చర్యలు కానరావడం లేదు. భారత్ బియ్యం కిలో 29కే అందిస్తామని ప్రకటించినా ధరల్లో మార్పు కానరావడం లేదు. ఇబ్బడిముబ్బడిగా వరిధాన్యం పడుతున్నా..బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయో ఆలోచన చేయడం లేదు. ఒక్క బియ్యం ధరలే కాదు..ఉప్పులూ..పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరిగి పోతున్నాయి. ధరల నియంత్రణ తమ పనికాదన్న రీతిలో ప్రభుత్వాలు ఉన్నాయి. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఇదేనా వికసిత భారత్ అని ఆలోచించాలి. అందమైన ప్రకటనలతో ఎంతోకాలం ప్రజలను మోసపుచ్చలేం. వ్యవసాయ, అనుబంధ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, ఆహారధాన్యాల దిగుమతులను పూర్తిగా తగ్గించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. అందుకే ఎంతగా శ్రమించినా రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ప్రజలకు తక్కువ ధరలకు బియ్యం లభ్యం కావడం లేదు. కార్పోరేట్ దిగ్గజాలకు ఇస్తున్న ప్రాధాన్యం మన దేశంలో రైతులకు ఇవ్వకపోవడం కారణంగా వ్యవసాయం అనుకున్న రీతిలో ముందుకు సాగడం లేదు. ఆదానీ, అంబానీలకు మద్దతు ఉన్నంత మాత్రాన దేశం అభివృద్ది చెందదు. సామాన్య రైతులను ఆధారం చేసుకుని మన విధానాలు మార్చుకోవాలి. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలు ఎప్పుడూ మోసోపోతూనే ఉన్నారు. ఈ పరిస్థితి మారాల్సి ఉంది. సాగు చట్టాలను రద్దు చేసినా...రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలను పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయలేదు. నిజానికి ఈ రెండు రంగాలను బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగలదు. అలాగే దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరగాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. గోదాముల్లో పేరుకు పోతున్న ధాన్యం ప్రజలకు అందడం లేదు. దేశంలో నేటికీ పేదప్రజలు ఆకలితో అలమటిస్తున్న దుర్భర పరిస్థితులు దాపురించాయి. వాళ్ళ దగ్గర కొనుగోలుశక్తి లేకపోవడమే దీనికి కారణం. వీరంతా తమ ఆరోగ్య సంరక్షణకి, గృహ వసతికి, బిడ్డల చదువులకు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. అంటే ఈ రంగాలను కూడా పేదలకు చేరువ చేయాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వ్యవస్థలో వినిమయాన్ని పెంపొందించడం జరగాలంటే ప్రజా సంక్షేమ రంగాల్లో కేటాయింపులను పెంచాలి. దేశంలో ఎఫ్‌సిఐ వద్ద ఆహార ధాన్యాల నిల్వలు అలాగే పడివున్నాయి. కానీ ప్రజల కొనుగోలుశక్తి లేకపోవడంతో అధిక ధరలు దాడి చేస్తున్నాయి. నిజానికి సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కాని బడ్జెట్‌లో సంక్షేమ రంగాలకు గతంలో ఉన్న కేటాయింపులకు సైతం కోతలు పెట్టింది. తలసరి వాస్తవ వినిమయంలో పెరుగుదల 5శాతం కన్నా తక్కువగానే ఉంది. ఇది జిడిపి వృద్ధి రేటు కన్నా తక్కువ. ఉపాధి హామీ పథకానికి కేటాయింపుల సంగతి అలావుంచితే దానిని ప్రాధాన్య రంగాలకు వినియోగించివుంటే బాగుండేది. వ్యవసాయరంగానికి అనుసంధానం చేయాలన్న డిమాండ్లను పట్టించుకోవడం లేదు. దేశంలో 81 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ఆహారధాన్యాలను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రభుత్వం చాలా గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. అంటే ఇంకా ప్రజల కొనుగోలు శక్తి పెరగలేదని ఈ పథకం వల్ల అర్థం చేసుకోవచ్చు. విద్య, వైద్యం రంగాలకు కేటాయింపుల్లో నామమాత్రపు పెరుగుదల చూపించారు. కాని పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఫలితంగా ఈ రంగాలు వాస్తవంగా గతం కన్నా తక్కువ కేటాయింపులనే పొందనున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించు కోవడం కాని, మౌలిక వసతులను సంపూర్ణంగా ఉపయోగించుకో గలగడం కాని జరగడం లేదు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం లేదు. పైగా దేశ ఆర్థిక వ్యవస్థ మనుగడ కూడా ప్రమాదంలో పడిపోతుంది. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడనంత కాలం ఆర్థిక వ్యవస్త చితికిపోతూనే ఉంటుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరగనంత కాలం ఈ పరిస్థితి తప్పదు. అప్పుడు ఈ ఆర్థికవృద్ధి లక్ష్యానికే అర్థం లేకుండా పోతుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపుల్లో కోత పడిందో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజాసంక్షేమం విషయంలో వెనకాడతాయి. ఆర్థిక వసరులను ఈ విధంగా కావాలనే కేంద్రం చేతుల్లో మరింత ఎక్కువగా ఉంచుకోవడం ద్వారా ఫెడరల్ వ్యవస్థను కేంద్రం మరింత బలహీనపరుస్తోంది. ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయడం వలన నేరుగా శ్రామిక ప్రజలు లబ్ది పొందుతారు. ప్రజా సంక్షేమానికి చేసే ఖర్చు ఆర్థిక వ్యవస్థ మీద చేసిన ఖర్చుకి మించి కొన్ని రెట్టు ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. అదే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు చేస్తే ఆ విధమైన ప్రభావం ఉండదు. అంటే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు పెంచడం కన్నా సంక్షేమం మీద ఖర్చు పెంచితే ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఎక్కువ ఉపాధి కల్పన జరుగుతుంది. పెట్టుబడి వ్యయాన్ని పెంచినంత మాత్రాన దేశంలో ఉపాధి కల్పన జరిగిపోతుందని అనుకోరాదు. దేశీయంగా ఆ పెట్టుబడి వ్యయాన్ని వినియోగించగలిగిన పరిస్థితి ఉంటే మనదేశంలో ఉపాధి కల్పన పెరుగుతుంది. అంతేకాని విదేశీ దిగుమతులకోసం పెట్టుబడి వ్యయాన్ని ఎక్కువ కేటాయిస్తే ఉపాధి అదనంగా పెరిగేది చాలా స్వల్పమే. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా కార్యాచరణ జరగాలి. గ్రామాల్లో ఆర్థిక కార్యకాలపాలకు ప్రాధాన్యం పెరగాలి. అలా జరగాలంటే వ్యవసాయం, అనుబంధ రంగాలను ఆదుకోవాలి. అందుకు ప్రోత్సాహకాలు పెరగాలి. దేశీయంగా పండించే పంటలను ప్రోత్సహించి, అందుకు అనుగుణంగా దిగుమతులపై ఆంక్షలు విధించుకోవాల్సిందే.

# పాకిస్తాన్‌లో సంకీర్ణ ప్రభుత్వమే!!

మొదటిపేజీ తరువాయి..

ఏ పార్టీ కూడా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 133 మ్యాజిక్ ఫిగర్ మార్క్‌ని చేరుకోలేదు. ఈ ఎన్నికల ముందు అనేక అవినీతి కేసుల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టయ్యాడు. ఎన్నికల్లో పాల్గొనకుండా పాక్ ఎన్నికల సంఘం ఇమ్రాన్‌పై నిషేధం విధించింది. చివరకు ఆయన పీటీఐ పార్టీ ఎన్నికల గుర్తు "బ్యాట్"ని ఎన్నికల పెషావర్



కోర్టు బ్యాన్ చేసింది. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ మద్దతుదారులు ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగారు. ఏకంగా 101 స్థానాల్లో వీరు గెలుపొందారు. ప్రభుత్వ ఏర్పాటుకు కేవలం 32 సీట్ల దూరంలో ఆగిపోయారు. ఇదిలా ఉంటే, ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ఇమ్రాన్ ఖాన్ పార్టీ ఆరోపణలు చేసింది. ఈ రోజు దేశవ్యాప్తంగా ఆందోళనలకి పిలుపునిచ్చింది. మరోవైపు, నవాజ్ షరీఫ్ పార్టీకి 73 స్థానాలు, బిలావల్ భుట్టో పార్టీకి 54 స్థానాల్లో గెలుపొందింది. వీరిద్దరు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని చర్చలు జరుపుగుతున్నాయి. శనివారం నవాజ్ సోదరుడు మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్, బిలావల్ భుట్టోతో భేటీ అయ్యాడు. ప్రభుత్వ ఏర్పాటుకు ఇరు పార్టీలు అంగీకారానికి వచ్చాయి అయితే, ఏయే పదవులు పంచుకోవాలనే దానిపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. మెజారిటీకి ఈ రెండు పార్టీలు మరో 6 స్థానాల దూరంలో ఉన్నాయి. చిన్నాచితక పార్టీలు కలిసి 27 స్థానాలు గెలిపొందిన క్రమంలో వీరి నుంచి సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు వచ్చే అవకాశం ఉంది. పాక్ ఆర్మీ మద్దతు కూడా నవాజ్ షరీఫ్‌కి ఉండటంతో నవాజ్-బిలావల్ భుట్టోనే అధికారం చేపట్టే అవకాశం ఉంది. పాకిస్తాన్‌లో బయటకు మాత్రమే ప్రజాస్వామ్యం కనిపిస్తు్తు, మొత్తం నడిపేది, నడిపించేది ఆ దేశ ఆర్మీనే. ఆర్మీకి ఎదురుతిరగడంతోనే ఇమ్రాన్ ఖాన్‌పై పలు కేసులు పెట్టి జైల్‌లో వేశారని పాక్ ఆర్మీపై అభియోగాలు ఉన్నాయి. ఎన్నికల ముందు ఉన్నపలంగా లండన్‌లో ఉన్న నవాజ్ షరీఫ్‌ని పాక్ ఆర్మీ తెరపైకి తీసుకువచ్చింది. పాక్ ఆర్మీ వల్లే నవాజ్ స్వదేశానికి వచ్చాడని సాక్ష్యాత్తు అతని కుమార్తె చెప్పింది. ఇన్ని ప్లాన్స్ చేసినా కూడా ఇమ్రాన్ ఖాన్‌కి మెజారిటీ సీట్లు రావడం పాకిస్తాన్ సైన్యానికి మింగుడుపడటం లేదు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

అందుకున్న సుమన్%ిూా% వాటిపై సంతకం చేశారు. పోలీసుల నోటీసులపై బాల్క సుమన్ స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై మంచిర్యాల పోలీస్ స్టేషన్ లో అక్రమంగా కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఇందులో భాగంగానే మంచిర్యాల ఎస్సై కేసులకు సంబంధించి నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. ఉద్యమంలో ఎన్నో కేసులు ఎదుర్కొని పోరాడిన పార్టీ తమదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాడతానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘాటైన పదజాలంతో దూషిస్తూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు తెలిపాయి. మంచిర్యాల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడిన సుమన్%ిూా% కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు రేవంత్ రెడ్డిపైనా ఘాటుగా మాట్లాడారు. రేవంత్ రెడ్డిని విమర్శించిన కేసీఆర్.. చెప్పు చూపి కొడతారని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు స్టేషన్లలో ఫిర్యాదులు కూడా చేశారు. ఇందులో భాగంగా%ిూా% మంచర్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. సుమన్ వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు సమర్థిస్తున్నారు. తమ నేతను అసభ్య పదజాలంతో దూషించిన సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ముందుగా రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని అంటున్నారు. ప్రతి చర్యకు ఒక చర్య ఉన్నట్లుగా కౌంటర్ ఇచ్చారు.

## ఆటోమెటిక్‌గా టోల్ వసూలు చేసే

# ఫాస్టాగ్ తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

తీసుకొస్తోంది. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్‌ను వాహనదారులు రీఛార్జ్ చేయాలి. లేదంటే, తగినంత ఫాస్టాగ్ యాప్‌లో క్యాష్ బ్యాలెన్స్ ఉండాలి. ప్రతిసారీ ఇలాంటి తలనొప్పులు లేకుండా, ఫాస్టాగ్‌ల నుంచి %ఉూా% ఆధారిత టోల్ సిస్టమ్‌కి మారాలని భారత ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో వాహనదారులకు హైవే ప్రయాణం మరింత వేగంగా, సాఫీగా సాగుతుందని కేంద్ర భావిస్తోంది.కేంద్రం తీసుకువచ్చిన ఫాస్టాగ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ ట్యాగ్స్.. వీటితో టోల్ ప్లాజాల వద్ద ఆగకుండా వాహనదారులు టోల్ ఛార్జీలు చెల్లించేందుకు వీలవుతుంది. ట్రాఫిక్ రద్దీ, టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి 2016 లో వీటిని ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. అయితే, ఇప్పటికీ లో-బ్యాలెన్స్ అలర్ట్స్, సాంకేతిక లోపాలు వంటి కొన్ని సమస్యలను వాహనదారులు ఎదుర్కొంటున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని వాహనదారుల ఇబ్బందుల పరిష్కారానికి %ఉూా% ఆధారిత టోల్ సిస్టమ్ తీసుకు రావాలని ఇండియన్ గవర్నమెంట్ ప్లాన్ చేస్తోంది. %ఉూా% ఆధారిత టోల్ సిస్టమ్ అనేది ఒక కొత్త టెక్నాలజీ.. ప్రస్తుతం దీనిని దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంలోని అటల్ సేతు వంటి కొన్ని రహదారులపై విజయవంతంగా పరీక్షించారు. ప్రత్యేక సీసీ కెమెరాలతో కదిలే వాహనాల నంబర్ ప్లేట్లను స్కాన్ చేయడం ద్వారా ఇది సులువుగా పని చేస్తోంది. ఆ కెమెరాలు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (%ూూచీ=%) టెక్నాలజీతో వర్క్ చేస్తోంది. ఈ సిస్టమ్‌లో వెహికిల్ రిజిస్ట్రేషన్‌కు లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ నుంచి టోల్ అమౌంట్‌ను తీసివేసుకుంటుంది. %ఉూా%-ఆధారిత టోల్ సిస్టమ్ ఫాస్టాగ్‌ల కంటే అనేక ప్రయోజనాలు ఆఫర్ చేస్తోంది.జీపీఎస్ టోల్ కలెక్షన్ సిస్టమ్ అందుబాటు లోకి వస్తే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించాల్సిన, ఆపాల్సిన అవసరం రాదు. దీనివల్ల ప్రయాణ సమయాన్ని ఆదా చేసుకోవచ్చు. ఫాస్టాగ్స్‌ను రీఛార్జ్ చేయడం లేదా తగినంత బ్యాలెన్స్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం కూడా ఉండదు. దీనివల్ల యూజర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగు పడుతుంది. ఎలాంటి అంతరాయం లేకుండా వాహనాలు కంటిన్యూగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లి పోవచ్చు. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురు కావంటున్నారు నిపుణులు. ఉూా% ఆధారిత టోల్ సిస్టమ్ ఫాస్టాగ్స్‌ను పూర్తిగా భర్తీ చేసే అవకాశం లేదు.

ప్రధాన రహదారులతో ప్రారంభించి క్రమంగా అన్ని చోట్లా దీనిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అయితే, ఇది వచ్చినంత మాత్రాన ఫాస్టాగ్‌లు నిరుపయోగంగా మారవు. వీటిని చిన్న రహదారులపై లేదా బ్యాకప్ ఆప్షన్ గా భవిష్యత్తులో కూడా ఉపయోగించవచ్చు. 2024, ఏప్రిల్ ప్రారంభంలో %ఉూా% ఆధారిత టోల్ సిస్టమ్‌ను దేశ వ్యాప్తంగా ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పైలట్ ప్రాజెక్ట్‌ల విజయం, డేటా ప్రైవసీ వంటి ఏవైనా సమస్యలను పరిష్కరించాక ఈ సిస్టమ్‌ను వెంటనే అమల్లోకి తీసుకు రావచ్చు. మొత్తం మీద %ఉూా% ఆధారిత టోల్ సిస్టమ్ భారత దేశంలో హైవే ప్రయాణ అనుభవాన్ని పూర్తిగా మార్చగలదు. టోల్ బూత్ లను తొలగించడం, మరింత సమర్థవంతమైన వ్యవస్థను అందిస్తూ, ఇది దేశ వ్యాప్తంగా కోట్ల మంది ప్రయాణికులు, సరకు రవాణాదారులకు ప్రయాణ సమయాన్ని, సౌకర్యాన్ని మెరుగు పరుస్తుంది.

## మరోసారి భారీ నిరసనకు అన్నదాతలు సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు తరలి వస్తున్నారు. దాదాపు 20000కు పైగా రైతులు ఢిల్లీ సరిహద్దులను దిగ్బంధనం చేసేందకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మహాధర్నాకు సంయుక్త్ కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా.. రైతు సంఘాలు నాయకత్వం వహిస్తున్నాయి.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీకి రైతులను తలుచుకుంటే చెమటలు పట్టే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే రాజకీయంగా మిగతా అన్ని పార్టీలను నిర్వీర్యం చేసి.. సమస్యలపై మాట్లాడకుండా, ప్రజలలో మత పరంగా విభజన చేయగలిగే మోదీ ప్రభుత్వం.. ఒక్క రైతులను మాత్రం ఎదుర్కొలేకపోతోంది. అందుకే మూడేళ్ల క్రితం రైతులు పెద్ద ఎత్తున నిరసన చేసినప్పుడు వారిని ఖలిస్తానీ ఉగ్రవాదులని వ్యాఖ్యలు చేసినా.. ఫలితం లేకపోయింది. పైగా రైతుల డిమాండ్లు న్యాయ సమ్మతంగా ఉన్నాయి. అయినా వాటిని బిజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.మూడు రోజుల క్రితం రైతు నాయకులతో ముగ్గురు కేంద్ర మంత్రులు, అధికారులు, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ చర్చలు జరిపారు.

ఈ చర్చలలో రైతులు తమ డిమాండ్లను తెలిపారు. కానీ కేంద్ర మంత్రులు ముఖ్యమైన కనీస మద్దతు ధర, రైతులకు రుణ మాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు వంటి అంశాలపై అంగీకరించలేదు. దీంతో రైతు నాయకులు మహాధర్నా జరిపితీరుతామని హెచ్చరించారు.గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నరేంద్ర మోదీ.. రైతులకు కనీస మద్దతు ధర చట్టం తప్పనిసరిగా తీసుకురావాలని చెప్పారు. మరి దేశ ప్రధాన మంత్రి పది సంవత్సరాలున్నా.. ఆయన ఈ చట్టం ఎందుకు తీసుకురావడం లేదని రైతులు నిలదీస్తున్నారు.రైతు ధర్నాను అడ్డుకునేందుకు సిద్ధమైన బిజేపీ ప్రభుత్వాలుమహాధర్నా చేసేందుకు రైతులు పంజాబ్ నుంచి హర్యాణా మీదుగా బయలుదేరి ఢిల్లీ చేరుకుంటారు. ఈ ధర్నా ఒక్కసారి ప్రారంభమైతే ఎన్నిరోజులుంటుందో చెప్పలేని పరిస్థితి. 2020లో ఇలాగే రైతులు మహాధర్నా చేపట్టినప్పుడు.. ఆ నిరసన ఒక సంవత్సర కాలం నడిచింది. అందుకే రైతులు ట్రాక్టర్లలో వంట సామాగ్రితో బయలుదేరుతామని తెలిపారు. అయితే రైతులు పంజాబ్ నుంచి హర్యాణా రాష్ట్రంలోకి ప్రవేశించకుండా.. హర్యాణాలోని బిజేపీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.హర్యాణా సరిహద్దులను మూసివేస్తూ.. అక్కడ పోలీసులతో గట్టి బందోబస్తు పెట్టింది. పంజాబ్, హర్యాణా రాష్ట్రాల సరిహద్దు జిల్లాలైన అంబాలా, జింద్, ఫతేహాబాద్‌లలో అన్ని దారులు మూసివేసింది. అలాగే అంబాలా, ఫతేహాబాద్, కురుక్షేత్ర, కేథాల్, హిసార్, జింద్, సిర్సా జిల్లాలో ఫిబ్రవరి 11 నుంచి ఫిబ్రవరి 13 రాత్రి వరకు మొబైల్, ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేసింది.ఒకవేళ రైతులు ఢిల్లీ సరిహద్దుల వద్దకు చేరుకున్నా.. వారిని అడ్డుకునేందుకు పోలీసులతో



పాటు భద్రతా బలగాలు సిద్ధంగా ఉన్నాయి. సిమెంటు బారికేడ్లు, ఇనుప తీగల కంచెలు, రోడ్ల మీద రైతుల ట్రాక్టర్లను ఆపేందుకు ఇనుప మేకులు సిద్ధం చేశారు. హర్యాణా పోలీసులు 50 కంపెనీల పారామిలిటరీ బలగాలను పంజాబ్ సరిహద్దుల వద్ద మోహరించామని తెలిపారు.ధర్నా సమయంలో ఢిల్లీ, చండీగడ్ మధ్య రాకపోకలకు ఇబ్బంది కలగకుండా.. ప్రజలు ప్రత్యామ్నాయ దారుల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు. వ్యవసాయ ప్రధానమైన భారతదేశంలో రైతుల పట్ల ఇంత కఠినంగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం.. బిజేపీదేనని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి.

## బీజేపీకి ఒంటరిగానే 370 పైగా ఎంపీ సీట్లను గెలుస్తుంది

మొదటిపేజీ తరువాయి..

తాను లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం ఝబువాకు రాలేదని, ప్రజల సేవక్‌గా వచ్చానని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. బీజేపీ దృష్టితో గిరిజనులు ఓటు బ్యాంకు కాదని, వారు దేశానికి గర్వకారణమని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ చాలా ఏళ్లు దేశాన్ని పాలించినా కేవలం 100 ఏకలవ్య పాఠశాలన్ని మాత్రమే ప్రారంభించిందని, బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లలో దీనికి నాలుగు రెట్లు ఎక్కువగా ఏకలవ్య పాఠశాలను ప్రారంభించిందని చెప్పారు. దేశంలో ఒక్క ఆదివాసీ బిడ్డ చదువులేక వెనకబడటం తమకు ఆమోదయోగ్యం కాదని అన్నారు. గిరిజనులు వేల ఏళ్లుగా అటవీ సంపదతో జీవనోపాధి పొందుతోందని, తమ ప్రభుత్వం ఫారెస్ట్ ప్రాపర్టీ చట్టంతో మార్పులు చేస్తూ.. అటవీ భూమికి సంబంధించి గిరిజనులకు హక్కుల్ని కల్పించిందని పీఎం మోదీ చెప్పారు. గిరిజనులను 'సికెల్ సెల్ ఎనీమియా' బాధపడుతున్నా.. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### శివబాలకృష్ణ కేసు దర్యాప్తుపై ప్రభుత్వానికి ఏసీబీ నివేదిక

హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్టు తెలుస్తోంది. ఏసీబీ విచారణలో పలువురు ఐఏఎస్ అధికారుల పేర్లు బయటకు వచ్చాయని సమాచారం. ఇందులో హెచ్ఎండీఏ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బాలకృష్ణ తన కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్‌లోనూ అరవింద్ పేరు ప్రస్తావించడంతో ఆయను విచారించాలని ఏసీబీ డిసైడ్‌ాలకృష్ణ కేసు దర్యాప్తుపై ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించింది ఏసీబీ. కస్టడీలో బాలకృష్ణ చెప్పిన విషయాలు.. ఐఏఎస్ అరవింద్ కుమార్ పాత్రకు



సంబంధించిన వివరాలను రిపోర్ట్‌లో పొందుపరిచారు. అలాగే అరవింద్‌ను విచారించేందుకు ప్రభుత్వం అనుమతి కోరింది ఏసీబీ. అయితే ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. శివబాలకృష్ణ 8ఏళ్లలో పది సెల్‌ఫోన్లు, 9 ల్యాప్‌టాప్‌లు వాడినట్లు ఏసీబీ గుర్తించింది. అక్రమాస్తులకు సంబంధించిన వివరాలన్నీ ల్యాప్‌టాప్, హార్డ్ డిస్క్‌లో సేవ్ చేసినట్టు నిర్ధారించారు. మరోవైపు బాలకృష్ణకు చెందిన 31మంది కుటుంబసభ్యుల ఎలక్ట్రానిక్ డివైస్, సెల్‌ఫోన్స్ కూడా సీజ్ చేశారు. అందులో డేటాను సేకరించే పనిలో పడ్డారు. ఇందుకు ఫోరెన్సిక్ నిపుణుల సాయం తీసుకుంటున్నారు. ఆ సమాచారం బయటికొస్తే చాలా విషయాలు తెలిసే ఛాన్స్ ఉందంటున్నారు ఏసీబీ అధికారులు. శివబాలకృష్ణ ఆస్తులు ఇప్పటికే ఐదు వందల కోట్ల రూపాయలు దాటాయి. విచ్చలవిడిగా అవినీతికి పాల్పడటంతో ఆయన అక్రమాస్తులను బాగానే వెనకేశాడన్న అంచనాలు ఉన్నాయి. బాలకృష్ణ ఇళ్లల్లో సోదాల సమయంలో కస్టడీలో ఐఏఎస్‌ల పేర్లు బయటకు వచ్చాయంటున్నారు అధికారులు. మొత్తం మీద శివబాలకృష్ణ వ్యవహారం అటు తిరిగి ఇటు తిరిగి ఐఏఎస్‌ల మెడకు చుట్టుకుంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

## పార్టీ గుర్తు కాదు.. సిద్ధాంతాలు ముఖ్యం

మొదటిపేజీ తరువాయి..

సోదరుడి కుమారుడు అజిత్ పవార్ వర్గానికి కేటాయించింది. దీనిపై శరద్ పవార్ ఆశర్చర్యం వ్యక్తం చేస్తూ.. సుప్రీం కోర్టుని ఆశ్రయిస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ చేసిందని ముమ్మాటికి తప్పు అని పవర్ చెబుతూ.. పార్టీ సిద్ధాంతాలు ముఖ్యమని.. ఎన్నికల గుర్తు కొంత వరకు మాత్రమే ఉపయోగపడుతుందని అన్నారు. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వాన్ని కూల్చి.. ఏక్ నాథ్ షిండే వర్గమైన శివసేన పార్టీ.. బిజేపీ సహాయంతో అధికారంలోకి వచ్చింది. అయితే షిండే ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని భావించిన అజిత్ పవార్‌కు శరద్ పవార్ వ్యతిరేకించారు. ఆ తరువాత అజిత్ పవార్ వెంట పార్టీలోని మెజారిటీ ఎమ్మెల్యేలు ఉండడంతో ఆయన %చీజూ%కి తానే అధ్యక్షుడిగా ప్రకటించుకున్నారు. దీంతో బాబాయ్, అబ్బాయ్ ల మధ్య పార్టీ ఆధిపత్య పోరు మొదలైంది. మెజారిటీ సభ్యులు అజిత్ పవార్‌కు మద్దతు తెలపడంతో ఎన్నికల కమిషన్ ఆయన పక్షంలో నిర్ణయం తీసుకుంది.

## కృష్ణా జలాలపై నేడు అసెంబ్లీలో క్లారిటీ ఇస్తాం


మొదటిపేజీ తరువాయి..

కొల్లగొట్టడంలో కేసీఆర్ దిట్ట అని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ఓట్ల కోసం పోలింగ్ రోజు డ్రామాలు చేశారని బీర్ల ఐలయ్య అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నిధులు దోచుకొని ఎన్నికలకు వాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జగన్ తో కుమ్మకై తెలంగాణ నీటిని ఏపీకి దారాదత్తం చేశారని, నీళ్ళ విషయంలో తెలంగాణకి ఏపిలో జరిగిన అన్యాయం కంటే కేసీఆర్ చేసిన అన్యాయమే ఎక్కువ అని ఆయన అన్నారు. కృష్ణా జలాలపై జరుగుతున్న ప్రచారాన్ని రేపు తిప్పి కొడతామని, నీళ్ళ విషయంలో బీఆర్ఎస్ నాయకులు అన్ని అబద్ధాలు చెపుతున్నారన్నారు. ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్లు కేసీఆర్ లూటీ చేశారని ఆయన అన్నారు. తర్వాత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణకి ఉమ్మడి పాలకులు చేసిన అన్యాయం కంటే కేసీఆర్ చేసిన అన్యాయమే ఎక్కువ అని, జగన్ కేసీఆర్ మాట్లాడుకున్న తర్వాత నాగార్జున సాగర్ పైకి పోలీసులు వచ్చారన్నారు. జగన్ కేసీఆర్ కలిసి నాటకాలు ఆడారని, కేసీఆర్ చేసిన పనుల వల్ల దక్షిణ తెలంగాణా భవిష్యత్తులో ఎడారిగా మారే అవకాశం ఉందన్నారు. ఎన్నికల్లో లబ్ధి కొరకే కేసీఆర్ కృష్ణా జలాలపై పోరాటం అంటూ డ్రామా మొదలు పెట్టారని ఆయన అన్నారు.

## నాటో దేశాలపై దాడి చేయమని రష్యాను ప్రోత్సహిస్తా

మొదటిపేజీ తరువాయి..

ఫిబ్రవరి 24న ప్రెసిడెన్షియల్ ప్రైమరీ ఎన్నికల ప్రచారంలో ఉన్న సౌత్ కరోలినాలోని కాన్వేలో శనివారం జరిగిన ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2022 ఫిబ్రవరి నుంచి రష్యాతో యుద్ధంతో చేస్తున్న ఉక్రెయిన్‌ని సహాయం చేస్తున్న నాటో కూటమి దేశాలపై ట్రంప్ ఇలాంటి విమర్శలు చేయడం వివాదాస్పదంగా మారింది. "నేను ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఒక నాటో సభ్య దేశ ప్రెసిడెంట్ నాతో ఒకసారి మాట్లాడుతూ.. మేము మీకు బకాయిలు చెల్లించకపోతే.. రష్యా మా దేశంపై దాడి చేసినప్పుడు మీ సహాయం చేస్తారా?.. అని అడిగారు. దానికి నేను మీరు బకాయిలు



చెల్లించలేదంటే మీరు నిర్లక్ష్యంగా ఉన్నారు. అలాంటి సమయంలో అమెరికా మీకు సహాయం చేయదు. పైగా శత్రువులు మీపై దాడి చేస్తే.. నేనే వారిని ప్రోత్సహిస్తాను. అందుకే మీరు బకాయిలు తప్పనిసరిగా చెల్లించాల్సిందే.. అని సమాధానం చెప్పాను." అని ట్రంప్ ఎన్నికల ర్యాలీలో ప్రసంగం చేస్తూ చెప్పారు.ట్రంప్ వ్యాఖ్యాలను వైట్ హౌస్ ప్రతినిధి ఆండ్రూ బేట్స్ ఖండించారు. ట్రంప్ వ్యాఖ్యలలో పరిపక్వత లేదని.. చాలా షాకింగ్‌గా ఉన్నయని బేట్స్ అన్నారు. ట్రంప్ అలా మాట్లాడడం.. ఆయన మానసిక స్థితిని తెలియజేస్తోందని.. హంతకులను(రష్యా) మన మిత్ర దేశాలపైకి దాడి చేయమని ప్రోత్సహించడం.. అమెరికా జాతీయ భద్రత, ఆర్థిక పరిస్థితులపై దుష్ప్రభావం చూపుతుందని వ్యాఖ్యానించారు.

## రెండేళ్ల తర్వాత యాదాద్రి కొండపైకి ఆటోలకు అనుమతి

మొదటిపేజీ తరువాయి..

నడిపారు. గత పాలకులు రెండేళ్లుగా ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేశారని బీర్ల మండిపడ్డారు. ఇప్పుడేమో వారి గురించి దొంగ ఏడుపు ఏడుస్తున్నారని విమర్శించారు. యాదాద్రి అభివృద్ధిలో భారీ అవినీతి జరిగిందని, ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపించాలని కోరుతామన్నారు. రెండేళ్ల తర్వాత కొండపైకి ఆటోలను అనుమతించడంతో ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు.



# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ పట్టణ కమిటీ ఎన్నిక





నిర్మల్ ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి )

ఈరోజు మధ్యాహ్నం టీఎన్జీవో భవనంలో తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్మల్ పట్టణ కమిటీ ఎన్నికను నిర్వహించడం జరిగింది , ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కే .వెంకటస్వామి హాజరవ్వడం జరిగింది, ఈ సందర్భంగా నిర్మల్ అంబేద్కర్ యువజన సం ఘం పట్టణ అధ్యక్షుడిగా బుధవార్ పేట్ కి చెందిన కత్తి నవీన్ , ప్రధాన కార్యదర్శిగా మంజులాపూర్ కి చెందిన జైల లింగయ్య, కోశాధికారిగా కురున్నపేట్ కి చెందిన నల్లూరి చందు, ఉపాధ్యక్షుడిగా గొల్లపేట కి చె ందిన సింగారి అభిలాష్, సంయుక్త కార్యదర్శిగా వైయస్సార్ కాలనీకి చెం దిన సుంకే ప్రశాంత్ , లీగల్ అడ్వైజర్ గా ఆర్ రత్నం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోళ్ళ వెంకటస్వామి మాట్లాడుతు నూతన పట్టణ కమిటీకి శుభాకాంక్షలు తెలి పారు పట్టణంలోని వాడులలో వార్డు కమిటీలు కూడా పూర్తి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లాఎలక్షన్ అధికారులు ఏ .రాజేశ్వర్, పి .రాజేశ్వర్, వెలమల ప్రభాకర్, అంబకంటి ముత్తన్న, వ్యవహరించారు,

# ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆస్పత్రిగా మార్చేందుకు పాటుపడతా

## ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి )



భైంసా ఏరియా హాస్పిటల్ ని జిల్లా ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తానని, ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ని కూడా కలవడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి లో మూడు ఆపరేషన్ థియేటర్ లు ఏర్పాటు చేయడంతో పా టు, లాప్రోస్కోపిక్ అందుబాటు లోఉంచుతామన్నారు. మానవత్వంతో, వైద్యులు బాధ్యతా యుతంగా పనిచేయాలని, కొ త్తగా నియామకమైన ఏడుగురు డాక్టర్లకు సూచించారు. గత విషయాలు పక్కనబెట్టి, పేదల కు వైద్య సేవలు అందించడం లక్ష్యంగా హాస్పిటల్లో 8 అవుట్ పేషెంట్ గదులు, ప్రైవేట్ హాస్పి టల్ కు దీటుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నిధు లు ఇవ్వకుంటే అవసరమైతే తన ఫండ్, దాతల సహకారం తో ఆసుపత్రిని అభివృద్ధి పరు స్తామన్నారు. 43 లక్షల రూపాయలతో ఏరియా హాస్పి టల్ లో ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. వైద్యులు ఆసు పత్రికి వచ్చిన రోగులను ప్రేమతో పలకరించాలని మానవ త్వంతో వైద్య సేవలు చేయాలని వారికి సూచించారు. ఈ సం దర్భంగా కొత్తగా నియా మకమై న వైద్యులు శృతి, రజనీకాంత్, దయానంద రెడ్డి, నరేష్,శ్రీకాంత్ లను సన్మానించారు. ఈ సమా వేశంలో పాలకవర్గ సభ్యులు దీపసోలంకే, భీమ్ రావుపటే ల్, వైస్ చైర్మన్ సాగరిబాయి రాజన్న, ఎంపీపీ అబ్దుల్ రజా క్, ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ కాశీనాథ్, వైద్యులు అనిల్ పటేల్, కైలాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అర విండ్ కుమార్ తదితరులు పా ల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి





ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)

ముధోల్ నియోజకవర్గంలో ఉన్న ఆలయాలు అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ఆదివారం ముధోల్ మండలం తరోడ గ్రామంలో మహాలక్ష్మి పోచమ్మ ఆలయ పున ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ముఖ్య అతిథి గా స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ నియోజ కవర్గంలో ఆలయాల అభివృద్ధి కి పాటుపడతానన్నారు. భక్తి భావంతోనే గ్రామాల్లో ఐక్యత భావం పెంపొందుతుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయా లు పాటిస్తూ హిందూ ధర్మ పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరు పా టు పడాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ నర్సగౌ డ్, మాజీ సర్పంచ్ రవి, బాసర జడ్పిటిసి సభ్యురాలు వసంత రమేష్, మాజీ సర్పంచ్ రామ చందర్, నాయకులు సాయి లు, శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ముధోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 11,(ప్రజాజ్యోతి)





నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు ముధోల్ మండలంలోని ఏడ్బిడ్ హైస్కూల్ లో జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముధోల్ నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సరయు, వికాస్ లు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయిలో ఎంపిక కావాలని కోరారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పి.డి.మచ్చగిరి శ్రీనివాస్, పాఠశాల చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, తది తరులు అభినం దించారు. ఈ నెల16 నుండి సూరా ్యపేటలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

# మార్చి 3,4,5 న మూడు రోజులు ఖమ్మం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ యూనిటీ మహాసభ

గోడ పత్రులు ఆవిష్కరణ



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి)

పిసిసి (సిపిఐ ఎంఎల్) (సిపిఐ ఎంఎల్) ఆర్ఐ (సిపిఐ ఎంఎల్) ప్రజా పంథా మార్చి 3, 4,5, తేదీలలో ఖమ్మం జిల్లాలో భారీ బహిరంగ సభలు నిర్వ హిం చనున్నట్లు ఆ పార్టీ నా యకులు తెలిపారు. ఈ మేరకు మహాసభను జయప్రదం చేయా లని కోరుతూ ఉట్నూర్ మండ లంలోనీ రాంజీ గోండ్ భవన్ లో మహాసభ వాల్ పోస్టర్స్ లను ఆదివారం ఆవిష్క రించారు. ఈ ఆవిష్కరణలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ అదిలాబాద్ జిల్లా నాయకులు జగన్ సింగ్ మాట్లాడుతూ భార తదేశ కమ్యూనిస్టు చరిత్రలో కమ్యూనిస్టులు చీలిపోవడమే చూసామన్నారు. కానీ నేడు దానికి భిన్నంగా ఈ దేశంలో గురుతర బాధ్యత కలిగిన సిపి ఐ ఎం ఎల్ ప్రజాపంథా ఆధ్వ ర్యంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపం థా తో పాటు పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ఆర్ఐ, విప్లవ పార్టీలు సంవత్సరం కాలం పాటు చర్చించుకుని కార్యక్రమం, పంద, నిబంధనావళి చర్చించుకుని ఒకే అభి ప్రాయం కలిగిన ఈ మూడు పార్టీలు భారతదేశంలో విప్లవ పంథా విజయ వంతానికి ఐక్యంగా యూనిటీ మహాసభను నిర్వహించు కొనేందుకు నిశ్చయించి మార్చి 3 4 5 తేదీ లలో మూడు రోజులు సభలు జరుపుతున్నామని తెలిపారు. ఈ సభ ను జిల్లాలోని విప్లవ అభిమానులు, ప్రజలు, సాను భూతిపరులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కు సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా)నాయకులు జోగద్ రావు, సురేష్, రాము, టేకం చిన్ను, రాహుల్, గజానన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహమా..? అత్యుత్సాహమా..?

- ఎన్నికల షెడ్యూల్ విడుదల కాలేదు
- ఏ పార్టీ అభ్యర్థి ని ప్రకటించ లేదు
- అభ్యర్థి ని తానేనంటూ ప్రచారం
- అప్పుడే ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి
- బిజెపి నాయకుడు జాదవ్ విజయ్ కుమార్
- కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాల పంపిణీ

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి)




ఆలూ లేదు, చూలు లేదు అల్లు డి పేరు సోమ లింగం అన్న చం దంగా ఉంది బిజెపి నాయకుల వ్యవహారం తీరు. మరికొన్ని నె లల్లో పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నాయి. ఇంకా ఎన్నికల షెడ్యూల్ వెలువడలేదు. ఏపా ర్టీ కూడా ఇంత వరకు అభ్యర్థులను ప్రకటించలేదు. కనీసం పలానా నాయకులని కి ఈ టికెట్టు ఇస్తున్నాం అని కూడా చెప్పలే దు. గతంలో ఓ మారు ఢిల్లీ పెద్ద లు సిట్టింగ్ లకే మళ్ళీ టిక్కెట్లు ఇస్తామని చెప్పారు. అయినా పార్టీ నాయకులు టికెట్టు కోసం పోటీ పడుతున్నారు. తమదైన రీతిలో పైరవీలు జరుపుతున్నా రు. బిజెపి , కాంగ్రెస్ పార్టీ టికెట్ ల కోసం ఇప్పటి నుంచే పైరవీ లు చేస్తున్నారు. ఓ బిజెపి నా యకుడు అభ్యర్థి తానే నంటూ తనకు ఓటు వేసి గెలిపిం చాల ని ఓ బిజెపి నాయకుడు ఇప్ప టి నుంచే ఎన్నికల ప్రచారం చే పడుతున్నాడు. అంతే కాదు ఎన్నికల ప్రచార రథా లను సైతం గ్రామాలలోకి పంపీ మరీ ప్రచా రం నిర్వహిస్తున్నాడు. ప్రజలను కింది స్థాయి నాయకులు, కార్యకర్తలను ఉక్కిరిబిక్కిరి చేస్తు న్నాడు. ఇది ఉత్సాహమా... అత్యుత్సా హమా... అని జనాలు చర్చించు కుంటున్నారు. ఆదిలా బా ద్ జిల్లాలోని ఖానాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఉన్న ఇంద్రవెల్లి మం డల కేంద్రంలో ఆదివారం తీస్రి బార్ మోడీ సర్కార్ అనే నినా దంతో గడప గడపకు ప్రచారం చేశారు.అయితే వచ్చే పార్లమెం ట్ ఎన్ని కల్లో మరోసారి బిజెపి గెలిచి అధికారంలోకి రావాలంటే ఆ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గా కేంద్ర ప్రభుత్వం, బిజెపి అధిష్టానం బలపరుస్తున్న నిర్మల్ జిల్లా బైంసాకు చెందిన జాదవ్ రాజేష్ బాబు ను గెలిపించాల్సిన బాధ్యత మనంద రిపై ఉందని గుర్తు చేశారు"దేశం కోసం ధర్మం కోసం " రానున్న పార్ల మెంట్ ఎన్నికల్లో మీ అ మూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి నరేంద్ర మోదీ ని మూడవ సారి ప్రధాన మంత్రిని చేయాలనీ కోరారు.

# రాష్ట్ర స్థాయి చెకు ముఖి సైన్స్ సంబురాలు లో ఆదిలాబాద్ కు మూడో స్థానం



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 11,( ప్రజాజ్యోతి)

జనగామ జిల్లాలో గత 3 రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరా ల్లో అదిలాబాద్ జిల్లా కు మూడో స్థానం లభించింది. ఆదిలాబాద్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ బంగా రుగూడ విద్యార్థులు హర్షిత, హర్షవర్ధన్, శివ శంకర్ లు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ఇంగ్లీ ష్ మీడియం విభాగంలో 3వ స్థానంలో నిలిచారు. విధ్యార్థు ల కు సైన్స్ కిట్ తో పాటు మైక్రో స్కోప్, టెలీస్కోప్ పరికరాల ను ముఖ్య అతిథి తాత నర్సిం గరావు డైరెక్టర్ ఐఏఆర్ సిఐ శారద సైంటిస్ట్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోయ వెంకటే శ్వర్, శ్రీనాథ్ ల చేతుల మీదు గా అందించడం జరిగిందని రా ష్ట్రకార్యదర్శి నూతుల రవీంద ర్ తెల్పారు. రాష్ట్రస్థాయి పోటీ లో జిల్లా ప్రతిష్టను నిలబెట్టిన విద్యార్థులను, గైడ్ టీచర్ జి. సత్య నారాయణలను డిఈఓ ప్రణీత, డిఎస్ ఓ రఘు, రమణ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు.

# ఆన్ లైన్ పద్ధతి ద్వారా రెవెన్యూ మేళా

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి):

కమీషనర్ సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ, హైదరబాద్ వారి ఎండార్స్మెంట్ ఆర్.ఓ.సి.నెం. 1415/2017/ఎం1, 06.ఫిబ్రవరి 2024 అనుసరించి ఆర్థిక సంవత్సరం 2023-224 నకు సంబందించిన ఆస్తి పన్నులు,ఇంటి పన్నులు 100 శాతం వసూళ్ల కొరకు బకాయి ఉన్నటువంటి వారు ఆస్తిపన్నులల్లో ఏవైనా సందేహాలు ఉన్నచో వాటి పరిష్కారనికై రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటిలలో ప్రతి సోమ,బుధ వారలలో ఆన్ లైన్ పద్ధతి ద్వారా రెవెన్యూ మేళా నిర్వహించవలసినదిగా ఆదేశాలు జారీ చేసినారు. ఇట్టి రెవెన్యూ మేళా మేళా మర్చి 31 వరకు నిర్వహించ బడును.ఆస్తిపన్ను చెల్లింపు విషయములో ఏవైనా సందేహాలు ఉన్నచో ఆన్ లైన్ ఈమున్సిపాల్టితెలంగాణ.జిఓవి.ఇన్ ద్వారా మర్చి 31 లోపు ప్రతి సోమ బుధ వారాలల్లో ధరఖాస్తు చేసుకోవాలని, 2023-2024 ఆర్థిక సంవత్సరం నకు సంబందించిన ఆస్తి పన్నులు,ఇంటి పన్నులు మర్చి 2024 లోపు ముందస్తుగా చెల్లింపు చేయలని లేనిచో ప్రతి నెలా తెలంగాణ పురపాలక చట్టం 2019, సెక్షన్ 100(2) ప్రకారం రెండు శాతం వడ్డీ పై వడ్డీ పడును.చెల్లింపు చేయనిచో తెలంగాణ పురపాలక చట్టం 2019, సెక్షన్ 87 ప్రకారం అట్టి వారి ఆస్తులు జప్తు చేయటం జరుగునని క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య

మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి బ్యూరో):-



ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య కోరారు. మంచిర్యాల పట్టణంలో ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం రైతు సంఘం జిల్లా కార్యదర్శి సంకె రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతంగా సమస్యలను గాలికి వదిలేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్, కార్పొరేట్, పెట్టుబడుదరులకు ధరదత్తాం చేస్తూ వారికి అనుగునంగా కార్మిక చట్టాలను తెస్తుందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా బిజెపి ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మారి నిరుద్యోగులను మోసం చేసిందని తెలిపారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, ఉపాధి హామీ పనులు ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పిస్తూ, రోజుకి ఆరు వందలు కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె , గ్రామీణ భారత్ బంద్ అన్ని గ్రామాల్లో, వార్డుల్లో, పట్టణాల్లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దాసరి రాజేశ్వరి, సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ఎస్కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దూరం శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోమాస అశోక్, డివైఎఫ్.వై జిల్లా ఉపాధ్యక్షులు దేవదాసు, చేతి వృత్తి దారుల సంఘం జిల్లా కన్వినర్ బోడేంకి చందు, సభ్యులు రాజేశం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలకు ఎత్తు బంగారం సమర్పణ



మందమర్రి , ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి) :

మందమర్రి పట్టణ కేంద్రం నుండి అనేకమంది భక్తులు నిలువెత్తు (బెల్లం) బంగారం తూకం చూసుకొని సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకునేందుకు మేడారం బయలుదేరి వెళ్లారు. ఆదివారం పట్టణంలోని విజయ్ సూపర్ మార్కెట్ వద్ద వనదేవతలకు మొక్కులు తీర్చేందుకు కొత్త బట్టలు ధరించి ఎత్తు బంగారంతో భక్తులు సందడి చేశారు.

# నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ప్రజాసేవ సొసైటీ



మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి బ్యూరో):-

నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉండి, సహాయం అందించడంలో ముందుంటుందని సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నస్పూర్ సీతారాంపల్లి కి చెందిన కట్కెల పర్వతాలు పోచమ్మ కుటుంబానికి సీతారాంపల్లి వారి నివాసంలో 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి, చేయూతనందించారు. ఈ సందర్భంగా అజీమోద్దీన్ మాట్లాడుతూ, పర్వతాలు పోచమ్మ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా సొసైటీ అండగా ఉంటుందన్నారు. గతంలో కరోనా సమయంలో ఎంతోమందికి సొసైటీ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించడం జరిగిందని, కరోనాతో మృతి చెందిన వారికి సైతం అంతక్రియలు నిర్వహించామని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఆపద సమయంలో సొసైటీ ఏదో రూపంలో సహాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవిరాజ్, సభ్యులు ఎండి జావిద్ పాషా, ఎన్ రాజు, గోల్కొండ జైచందర్ లు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన యువకులు





నేరడిగొండ ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి ):

మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44 పై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ఆగి ఉన్న లారీని ఢీ కొని తీవ్ర గాయాల పాలయ్యారు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మామడ మండలంలోని రచ్చ కోట గ్రామానికి చెందిన యువకులు, జైతూ, దేవదాస్, ఇద్దరు ద్విచక్ర వాహనంపై నాగోబా జాతరకు వెళుతుం డగా, మార్గమధ్యలో నేరడి గొండ మండల కేంద్రంలో ఆగి ఉన్న లారీని ఢీకొని తలకు భారీ గాయా లయ్యా యని, స్థానికులు 108 కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది హుటా హుటిన నిర్మల్ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స నిర్వహిస్తున్నారని తెలిపారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అట్ట హాసంగా బడి బయటి బాలికల క్రీడా పోటీలు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11:** బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా మహిళాభివృద్ధి - శిశు సంక్షేమ శాఖ ,జిల్లా యువజన క్రీడా శాఖ సహకారంతో నారాయణపేట ప్రాజెక్టు పరిధిలో బడి బయటి బాలికలకు ఆదివారం నారాయణపే ట పట్టణంలోని మినీ స్టేడియంలో క్రీడా పోటీలు నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సీడీపీఓ శ్రీలత హాజరై మాట్లా డుతూ..ఈ సమాజంలో బాలికలు ఉన్న తంగా జీవించాలని, బాల్య వివాహాలు నిరోధించాలని, అవకాశాలు కల్పించుకొని తమ లక్ష్యాలను చేరుకో వాలని సూచించారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివా హాల నిర్మూలన చట్టాల గురించి ఆమె క్లుప్తంగా వివ రించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) సెక్రటరీ నర్సిములు మాటా ్లడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ప్రత్యేక ప్రోత్సా హంతో బడి మానిన బాలికలకు ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ కల్పించడమే కాకుండా వినూత్న ఆలోచనతో ఇలా ఆట పోటీలు నిర్వహించడం జరుగు తోంద న్నారు. బాలికలు జీవితంలో ఏదైనా సాధించాలని పట్టుదలతో ముందుకు వెళ్లాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిం చడానికి అవకాశాలు కల్పిం చాలనే ఉద్దేశ్యంతో ఈ ఆట పోటీలను నిర్వహి ంచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సరోజ, వ్యాయమ ఉపా ధ్యాయులు సాయినాథ్, మౌలా నా, వెంకటప్ప,అక్తర్ పాషా, రమ ణ,పర్వీన్ బేగం, రాజశేఖర్,రామకృష్ణ రెడ్డి,స్వప్న, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సిములు, జెండర్ స్పెషలిస్ట్ అనిత, నరసిం హ,నరేష్ మెంటర్స్ స్వప్న, రేణుక, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.



# అధికారులతో కుమ్మక్కైన దళారులు

## రోడ్డు ఎక్కిన వేరుశనగ రైతులు

**గిట్టుబాటు ధర కల్పించాలని రోడ్డుపై ధర్నాకు దిగిన రైతులు**

**పోలీసులు కలగజేసుకున్న పట్టువిడని రైతులు**

**కల్వకుర్తి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్లో దళారులు కుమ్మక్కై వేరుశెనగ రైతుల పొట్ట కొడుతున్నారు ఆదివారం కల్వకుర్తి మార్కెట్ యార్డ్ లో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్ యార్డుకు తీసుకురాగా అధికారులు దళారీలతో కలిసి గిట్టుబాటు ధర కల్పించకుండా వారి ఇష్టానుసారంగా ధరలను వారే నిర్ణయించుకొని మద్దతు ధర పెట్టకపోవడంతో అగ్రహించిన రైతులు మార్కెట్ యార్డ్ ముందు నిరసనకు





దిగారు అధికారులు స్పందించకుంటే హైదరాబాద్ ఎక్స్ రోడ్ దగ్గరికి వచ్చి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు పోలీసులు కలగజేసుకున్న పట్టు రైతన్నలు ఆందోళనకు దిగారు అనంతరం రైతులు మాట్లాడుతూ గతంలో వేరుశనగకు 8 వేల పైచిలుకు గా ఉన్న వేరుశనగ ధరలను అప్పుడు కూలీలకు ధరలు తక్కువగా ఉన్నాయి పల్లిని పట్టే మిషన్ల ధరలు కూడా తక్కువగా ఉన్నాయి కానీ ఇప్పుడు కూలీలు రాక మిషిన్లు దొరకక నానా ఇబ్బందులు పడుతూ కాయకష్టం చేసిన రైతులు మార్కెట్ కు వేరుశెనగను తీసుకువస్తే కనీసం గిట్టుబాటు ధర కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు రోజురోజుకు వేరుశెనగ ధరలు తగ్గుతు న్నందున రైతులు నిరాశకు గురవుతున్నారు ఇప్పటికైనా మంత్రులు ఎమ్మెల్యేలు పట్టించుకోని వేరుశనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. కల్వకుర్తి మార్కెట్ కు 3685.20 క్వింటాల వేరుశనగ పంట కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కు ఆదివారం 309 మంది రైతులు12284 బస్తాలు 3685.20 క్వింటాల వేరుశెనగ పంట ను అమ్మడానికి తెచ్చారు 309 మంది రైతులలో ఒక్క రైతుకు మాత్రమే 7041 మద్దతు ధర లభించింది మిగతా రైతులకు 6100 నుంచి4806 తక్కువ ధర లభించింది వ్యవసాయ మార్కెట్లోకి వేరుశెనగ కొనుగోలు వ్యాపారులు కొద్ది మంది మాత్రమే వస్తారు దీంతో రైతులు తీసుకువచ్చిన వేరుశనగ పంటకు రహస్య టెండర్ వేసే క్రమంలో వ్యాపారస్తులు ఒకటై తక్కువ ధరకు టెండర్ వేయడంతో రైతులు నష్టపోతున్నారు చాలామంది వ్యాపారస్తులు మిల్లుల వద్ద దీంతో వ్యాపారస్తులు చెప్పింది అంతిమ ధర కావడంతో రైతులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా రైతుల వద్ద ఒక బస్తాకు 1 కేజీ వే బ్రిడ్జి కటింగ్ క్యాష్ కటింగ్ లతో మరో రకంగా కూడా రైతులు మోసపోతున్నారు వ్యవసాయ మార్కెట్ కు రావలసిన ఆదాయం కూడా రాకుండా పోతుందని దీనిపై నిఘా సారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అటు ప్రభుత్వం ఇటు రైతులు నష్టపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించి వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# విద్యారంగాన్ని నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

**ప్రతిపాదనలు సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి : పిడీఎస్ యు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11:** విద్యారంగాన్ని నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్, ప్రతిపాదనలు సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి.పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్,జిల్లా కార్యదర్శి అజయ్ అన్నారు.నూతన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగం బలోపేతం కొరకు ఆశించినంతగా నిధులు కేటాయించకుండా కేవలం (21389 కోట్లు) 7.75 శాతం నిధులు కేటాయించి నిరాశపరిచింది.విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దొఖా నే తప్పులను సవరించి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు ఉన్నది.విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరుపున ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సినటువంటి పరిస్థితి నుండి వైదొలగారు.యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేటాయించినటువంటి 500 కోట్ల రూపాయలు కనీస సౌకర్యాలకు కూడా సరిపోవు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నా ,బడ్జెట్లో వాటి ప్రస్తావన చేయలేదు.ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు గత ప్రభుత్వం నోటిమాటకే సరి పెట్టగా,తాజా ఈ బడ్జెట్ లో కూడా వారిలాగా మాటలకె సరిపెట్టలా సంకేతాలు పంపిస్తున్నారు.ఈ బడ్జెట్లో విద్యారంగా బలోపేతం కోసం విద్యార్థులు మేధావులు ప్రజాస్వామిక వాదులు విద్యారంగా అభివృద్ధి కోసం ఆశించినంత మేరకు కేటాయింపులు జరగలేదని తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి.లేనియెడల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులు నిరసనలకు గురి కావల్సి ఉంటుంది.అనీ వారు అన్నారు.

# అగ్రకులాలకు దీటుగా గౌడ కులస్తులు ఎదగాలి

**గౌడ సంఘం తాలూకా అధ్యక్షులు చుక్క అల్లాజి గౌడ్**

**రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాల్లో గౌడ కులస్తులు రాణించాలి**

**గౌడ సంఘం తాలూకా మాజీ అధ్యక్షులు మైసిగండి శ్రీనివాస్ గౌడ్**

**గౌడ కులస్తులు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాటం చేయాలి**

**వెల్దండ మండల గౌడ సంఘం అధ్యక్షులు మట్ట వెంకటయ్యగౌడ్**



**కల్వకుర్తి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి**

అగ్రకులకు దీటుగా గౌడ కులస్తులంత ఎదగాలని గౌడ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, అల్లాజిగౌడ్ బాల స్వామిగౌడ్ ,మట్ట వెంకటయ్యగౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఏవిఆర్ గార్డెన్లో కల్వకుర్తి నియోజకవర్గం గౌడ సంక్షేమ సంఘం సమావేశం జరిగింది..కల్వకుర్తి తాలూకా, మండల నూతన క్యాలెండర్ను గౌడ సంక్షేమ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు చుక్క అల్లాజిగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గౌడ కులస్తులు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాటం చేయాలన్నారు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలో ఎదగాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు పార్టీలను పక్కకు పెట్టి రాజకీయాల కతీతంగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. గౌడ కులస్తుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ఏకతాటిపైకి రావాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, తా లూకా జేఏసీ కన్వీనర్ సదానందం గౌడ్, యాచారం వెంకటే శ్వర్లు గౌడ్, గౌడ తాలూకా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, యువజన తాలూకా అధ్యక్షుడు రుకుల్ గౌడ్, కల్వకుర్తి గౌడ సంఘం మండల అధ్యక్షుడు దామోదర్ గౌడ్, యువ జన మండలాధ్యక్షుడు నరేష్ గౌడ్, నిరంజన్ గౌడ్, సింగం విజ య్ గౌడ్, పర్వతాలు గౌడ్, పెద్దయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రం పల్లి శేఖర్గౌడ్ ,మట్టవిష్ణు గౌడ్, సెయి బాబు, రఘు,భరత్ గౌడ్, నాగార్జున మదన్ గౌడ్, శ్రీకాంత్గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఎస్సై



**గద్వాల / మల్దకల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 11 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలాక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మల్దకల్ మండల ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న సురేష్ గౌడ్ ఆదివారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయాల అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి చరిత్ర వినిపించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ ఆచార్యులు,ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**కల్వకుర్తి ఫిబ్రవరి11( ప్రజాజ్యోతి) :** వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ను ఆదివారం కల్వకుర్తి వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహి ంచారు వేకువ జామున సుప్రభాతంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి



అమ్మవారికి అభిషేకం కుమార్చనలు నిర్వహించారు అనంతరం హోమం జరిగింది అమ్మవారిని అగ్నిగుండ ప్రవేశం చేయించారు వేదమంత్రాలతో కార్యక్రమం నిర్వహించారు వాసవి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిం చారు ఈ వేడుకలలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామ కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ కోశాధికారి శివ జగదీశ్వర్ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ల పల్లి శ్రీధర్ ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య వాస శేఖర్ ఉప్పు ఆంజనేయులు సురేష్ తలకొండపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ రవికుమార్ వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ కోశాధికారి అశోక్ తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

# నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న ఆల



**దేవరకద్ర, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట, అడ్డాకుల మండలాలలోని బిఆర్ఎస్ నాయకుల నూతన గృహప్రవేశ వేడుకలలో ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, గుడిబండ, తిమ్మాయిపల్లి మాజీ సర్పంచులు భాస్కర్ నాయుడు, ఆంజనేయులు, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరీ, నాయకులు ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 11.** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఆదివారం ఉండవెల్లి మండల పరిధిలోని కలుగొట్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుమారుడు శివశంకర్ వెడ్స్ పద్మావతి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన ధాన్యం అప్పగింత వేగవంతం చేసిన రైస్ మిల్లర్లు

**-అవకతవకలపై కేసు బుక్ అయిన అయిదు రైస్ మిల్లులను రెండు రోజులుగా తనిఖీ చేస్తున్న రాష్ట్ర విజిలెన్స్ అధికారుల ప్రత్యేక బృందం**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం నుండి వరి తీసుకొని ధాన్యం చేసి ఇవ్వాల్సిన వనపర్తి జిల్లాలోని కొన్ని రైస్ మిల్లులు అలసత్వమో లేక దుర్వినియోగమో కానీ 2021 నుండి ఇవ్వాల్సిన బియ్యాన్ని సైతం ఇవ్వలేకపోయారు.గత నెలలో జిల్లా కలెక్టర్. తేజస్ నంద లాల్ పవార్ సి.యం.ఆర్ ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి సారించడంతో అనేక లొసుగులు బయట పడ్డాయి.ఫలితంగా జిల్లా పౌర సరఫరాల అధికారి బదిలీ అయ్యారు.అదే సమయంలో రైస్ మిల్ అసోసియేషన్, రైస్ మిల్లర్లతో పలుమార్లు సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ గడువులోగా ఎఫ్.సి. ఐ కి ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు.ఫలితంగా రైస్ మిల్లర్ల నుండి గత నెలలో ఒక్కసారిగా బియ్యం



అప్పగించే ప్రక్రియ ఊపందుకుంది.డిసెంబర్ 31, 2023 నాటికి ఎఫ్.సి. ఐ కు ఇవ్వాల్సిన బియ్యం 3570 ఎసికె లు ఉండగా జనవరి మాసము 940 ఎసికె లు అందించడం జరిగింది. ఇంకాస్త ప్రయత్నం చేస్తే ఫిబ్రవరి, 29 నాటికి ఎఫ్.సి. ఐ ఇవ్వాల్సిన మొత్తం బియ్యాన్ని ఇచ్చేయవచ్చు.

**అయిదు రైస్ మిల్లులలో చీఫ్ విజిలెన్స్ అధికారి కల్నల్ ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం తనిఖీలు**

కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామ పరిధిలోని ఇషాన్ ట్రేడర్, పాన్ గల్ మండలం మహమ్మదాపూర్ లో మీనాక్షి ఫుడ్ ప్రొడక్షన్, వనపర్తి పట్టణంలో కేదరనాథ్ రైస్ మిల్, పాన్గల్ మండల పరిధిలోని ఇషాన్ ఆగ్రో,పరమేశ్వర రైస్ మిల్లులపై గత నెలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు కేసులు బుక్ చేశారు. కేంద్ర ఆహార సంస్థకు బియ్యం చేసి ఇవ్వడానికి ఇచ్చిన వరి బస్తాలు సకాలంలో ఇవ్వకపోవడమే కాకుండా అధికారులు పరిశీలించగా ఇచ్చిన వరి బస్తాలకు నిల్వ ఉన్న బస్తాల మధ్య తేడా ఉన్నట్లు గుర్తించారు.సుమారు 2,25,179 వరి ధాన్యం బస్తాల లోటు ఉన్నట్లు గుర్తించి కేసులు బుక్ చేశారు. ఇందుకు ఒప్పుకోనీ రైస్ మిల్ యజమాని పరమేశ్వర రెడ్డి అడ్వకేట్ కౌన్సిల్ ను ఆశ్రయించి ఆర్డర్ తెచ్చుకున్నట్లూ తెలిసింది.విషయం తెలుసుకున్న రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ ప్రధాన విజిలెన్స్ అధికారి. ప్రకాశ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని పంపించి ఫిబ్రవరి 10 నుండి రైస్ మిల్లుల తనిఖీ లు ప్రారంభించారు.ధాన్యం బస్తాల నిల్వలు లెక్కిస్తున్నారు.తనిఖీల అనంతరం తుది నివేదిక రావాల్సి ఉందని సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనాథ్ తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు హర్షనీయం

* ఏళ్లు గడచినా పట్టించుకోని గత పాలకులు
* కాంగ్రెస్ లంబాడ నాయకుడు విజయ్



**మరిపెడ, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** ఎన్నో ఏళ్లుగా తమ ఆరాధ్య దైవం, బంజారుల జాగృతానికి, వారిహక్కుల సాధనకు పోరాటం చేసిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరినా గత పాలకులు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రునాయక్ చొరవ, రాష్ట్ర వ్యాప్త కాంగ్రెస్ బంజార నాయకుల విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 15వ తేదీన సేవాలల్ జయంతిని అధికారికంగా గుర్తించటం హర్షనీయమని డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల నాయకుడు విజయ్ నాయక్ అన్నారు. సేవాలాల్ జయంతి నిర్వహణపై ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్బీ అతిథి గృహం ఎదుట మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రునాయక్ ల చిత్ర పటాలకు బంజార నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ బంజార నాయకుడు విజయ్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న నాయకుల చుట్టు బంజారులం ఎన్నో ఏళ్ల తరబడి వినతి పత్రాలు పట్టుకుని తిరిగినా తమ జాతి దైవమైన సేవలాల్ మహరాజ్ ను గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 15వ తేదీన ఐచ్చిక సెలవు దినంగా ప్రకటించి సేవాలల్ మహరాజ్ జయంతి నిర్వహించటం హర్షనీయమన్నారు. సంత్ సేవాలాల్ లంబాడీల హక్కుల సాధనకు పోరాడిన యోధుడని, నిజాం కాలంలో అణచివేతకు, వెనుకబాటుతనానికి గురైన తమ జాతిని వెలుగులోకి తెచ్చి వారికి స్వాతంత్రం ఇప్పించిన గొప్ప దార్శనికుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. తమ జాతి బాగు కోసం అహర్నిషలు పాటు పడిని సేవాలాల్ తమ దైవం జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు చొరవ చూపిన మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జయంతి రోజున బంజార భవన్లో సేవాలాల్ విగ్రహ ఏర్పాటు, ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామనటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరిపెడ మండల లంబాడ నాయకులు దస్రు నాయక్, అజ్మీర శ్రీను నాయక్, నెహ్రు నాయక్, శీను నాయక్, విజయ్ నాయక్, నరేష్ నాయక్, మహేష్ నాయక్, సురేష్ నాయక్, పాపులాల్ నాయక్, రవీందర్ నాయక్, వీరన్న నాయక్, ప్రసాద్ నాయక్, వెంకన్న నాయక్, రమేష్ నాయక్, గణేష్ నాయక్, జితేందర్, జిల్లా మైనార్టీ నాయకుడు అప్సర్, బోర గంగయ్య, కాంగ్రెస్ వీరారం నాయకుడు బుర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



**దేవరుప్పుల ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి):** హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి ఆదేశాల మేరకు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఆడపడుచులకు చీరలను అందజేస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం మండలంలోని నీర్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డితో కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడారం సమ్మక-సారలమ్మ పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహిళా మణులందరికి చీరల కానుకలను ఇస్తున్నారని మండలంలోని 32 గ్రామాలకు చీరలను అందజేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార, దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, నీర్మాల గ్రామ యూత్ అధ్యక్షుడు నల్ల రాజు, దయాకర్ రెడ్డి, ప్రశాంత్, కడబోయిన పరుశరాములు, కట్ట పరశురాములు, ఉప్పుల ప్రకాష్, చింత నిఖిల్, కోంగరి ఉమేష్, చింత శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ఈనెల 13వ తారీఖున మేడిగడ్డ పర్యటనకు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదివారం రోజు జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల బృందం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తుంరని, వీరి పర్యటన సజావుగా జరిగేలా సంబంధించిన అధికారులు పూర్తి ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్ &టీ గెస్ట్ హస్ లో ఇంటెలిజెన్స్ డి.జి శ్రీనివాస్ తో చర్చించిన కలెక్టర్ సీఎం పర్యటన నేపథ్యంలో తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లు గురించి తెలుసుకున్నారు. అనంతరం సభా ప్రాంగణంలో పిపిటి ప్రజెంటేషన్ ,మీడియా గ్యాలరీ, మేడి గడ్డ కాపర్ డ్యాం ను పరిశీలించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు,ఇరిగేషన్ అధికారులు మండల ప్రత్యేక అధికారులు ఎల్ అండ్ టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ పి రంజిత్ రావు




**శాయంపేట ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :** మండల కేంద్రానికి నూతన సీఐ గా పి రంజిత్ రావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ మల్లేష్ హైదరాబాదుకు బదిలీ అయ్యారు.

# వాసవిమాత ఆత్మర్పణ దినోత్సవం



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ):** ఆర్య వైశ్యల ఆరాధ్యదైవం వాసవికాన్య క పరమేశ్వరి అమ్మవారి ఆ త్మార్పణ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఆదివారం మహాదేవ పులో ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారి కి పూజారి అర్చన అభిషేకాలు చేశా రు. ఆర్యవైశ్య భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో భజన,లలిత సహస్ర నామవాలి పఠించారు. ఆర్య వైశ్య యువజన సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ గుడాల అరుణ,యువజన సంగ అధ్యక్షుడు చిటికెసి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి మనోజ్,సహాయ కార్యదర్శి మహేష్తో పాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధ శరణాలయంలో ఏల సోమ సుందర్ జన్మదినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రముఖ రియల్ఎస్టేట్ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడు ఏల సోమ సుందర్ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాంపురం గ్రామంలోని ప్రేమసదన్ అనాధ వృద్ధ శరణాలయంలో అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించి ఘనంగా జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేశారు. సుందర్ మాట్లాడుతూ.. అనాధ వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం వారి ఆశీర్వాదం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అనాధకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని, ఆశ్రమంలోని బీపి వ్యాధి ఉన్న వృద్ధులకు తమ స్వంత మెడికల్ షాప్ నుండి ఉచితంగా ప్రతీ నెల తన స్వంత ఖర్చులతో మందులు పంపిణీ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వారి సతీమణి ఏల మంజులత, నీరటి కుమార్, పాత్రికేయులు భాషిపాక ఎల్లేష్, యువజన నాయకులు ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాలుగా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు

* మన ప్రభుత్వంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం
* ఐదువేల మెజార్టీ ఇచ్చిన మండల ఓటరు దేవుళ్ళకు కృతజ్ఞతలు : ఝాన్సీ రెడ్డి



**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** దశాబ్దాలుగా పాలకుర్తి నియోజకవ ర్గం అభివృద్ధికి నోచుకోలేదని మన ప్రభుత్వంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసు కుందామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నా యకులతో సమావేశం నిర్వహించిన ఝాన్సీ రెడ్డి పార్టీ కార్యక్రమాలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కాపాడుకుంటానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కొడకండ్ల మండలంలో 5వేల పైచిలుకు మెజారిటీ అందించిన ఓటరు దేవుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, రాజేష్ నాయక్, మోహన్, సోమనరసయ్య, మసురం రవీందర్, అంజయ్య, అబ్దుల్లా, బిక్షపతి, రమేష్, కలీం, వనం మోహన్, యకేష్ యాదవ్, శ్రీవర్ణ, నజీర్, హేమని, రవిందర్, యాకు, వీర్య, మనోహర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాను రద్దుచేసి.. న్యాయం చేయండి

* అధికారులను వేడుకుంటున్న భాదితులు



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 11 ( ప్రజాజ్యోతి):** గత అనేక సంవత్సరాలుగా తమ ఆదినంలో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా పక్క రైతులు అక్రమంగా ప ట్టా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని భాధితులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని గోవర్ధనరిగి గోపాల స్వామి గుట్ట సమీపంలోని 227 సర్వే నెంబర్ లో ముసిపట్ల ఎల్లయ్య 2ఎకరాలు, చిలువేరు రేణుక 30గుంటలు వీరి ఇద్దరికి సంభందించిన భూమిని అదే గ్రామానికి చెందిన వల్లెపు గట్టయ్య, వల్లెపు మల్లయ్య, వల్లెపు ఆగయ్య, వల్లెపు కిష్టయ్యలు తమ ఆదీనంలో ఉన్న భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఇదేమని అడిగితే దిక్కున్నచోట చెప్పుకోండి అంటూ భాధితులని బెదిరిస్తున్నారని బాధితులు వాపోయారు. అదేవిధంగా చిలువేరు రేణుక సాగుచేసుకుంటున్న 30గుంటల భూమిలో వరి పంటను ధ్వంసం చేశారని బోరున విలపించారు. ఇదే విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలనీ భాధితులు వేడుకుంటున్నారు.

# మండల కేంద్రంలో పలు కార్యక్రమాలలో ఝాన్సీ రెడ్డి

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని పలు కార్యక్రమాలలో ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలో వినాయక మొబైల్స్ నూతన మొబైల్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సీతారామ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పనస వీరయ్య ప్రథమ పుత్రుడు రాంబాబు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్గం వంశీ తాత తుమ్మ నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, బొబ్బల రమణారెడ్డి, రాజేష్ నాయక్, సోమ నరసయ్య, మధురం రవీందర్, అంజయ్య, అబ్దుల్లా, బిక్షపతి, రమేష్, కలీం, వనం మోహన్, యాకేష్ యాదవ్, శ్రీవర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అకాల మరణం బాధాకరం



**తొర్రూరు, ఫిబ్రవరి 11 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో (సంచార జాతులు) బుడిగా జంగాల కులానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఆదివారం సెలవు కావడంతో సరదా కోసం మత్తడి అలుగు కాలువలో ఈత కోసం వెళ్లి వాగులో పడి మృతి చెందారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచన మేరకు తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ లు ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థుల పార్థివదేవాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థుల అకాల మరణం బాధాకరమని, చిన్న వయసులో విద్యార్థుల మృతి తమను కలచివేసిందని కన్నీటి పర్యంతమయ్యారు. కటిక పేదరికంలో ఉన్న ఆ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.పది లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మాపురం గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, సీనియర్ నాయకులు కిన్నెర తులసీరామ్, తూర్పాటి నాగరాజు, గూడేల్లి ఎల్లయ్య, కిన్నెర యాకయ్య, కల్యాణి సైదులు, శ్రీను, కిన్నెర రమేష్, గ్రామస్తులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దోస్త్ మేరా దోస్త్ తుహే మేరీ జాన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11,(ప్రజాజ్యోతి):** జనవరి 26వ తారీకున మిత్రుడు సింగారం గ్రామ నివాసి చేరుకు సురేష్ ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయారు.అట్టి విషయాన్ని తెలుసుకున్న తోటి విద్యార్థులు వారి కుటుంబ ఆర్థిక ఇబ్బంది పరిస్థితిలు చూసి చలించిన మిత్రులు తల ఒక చేయి వేసి ఆదివారం నాడు 70,000 రూ/- ఆర్థిక సహాయాన్ని అందించారు.ఆ కుటుంబానికి మేము అండగా నిలుస్తామని మనోధైర్యని ఇచ్చారు. తరగతి మిత్రులు మాట్లాడుతూ ఇంతకు ముందు కూడా సరిత అనే మిత్రులురాలుకి 40,000/- అర్థిక సహాయం చేశామని,మరొక మిత్రుడు మురళి కృష్ణ ఫ్యామిలీ కి 15,116/- అలాగే తాము చదువుకున్న స్కూల్ కి 15,000 రూపాయలతో తరగతి గదులకి ఫ్యాన్లు బహుకరణ చేశామని అన్నారు. మును ముందు కూడా ఇలాంటి కరక్యక్రమాలు కొనసాగిస్తామని స్నేహితులకు ఏ ఆపదలో ఉన్న మేము ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలోమునిగలవీడు హై స్కూల్ 2009-2010 విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగిన 5వ తరగతి ప్రవేశ పరీక్ష



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నడుస్తున్న గురుకుల పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశానికి ప్రవేశ పరీక్ష ఆదివారం రోజున ప్రశాంతంగా నిర్వహించినట్లు మహాత్మా జ్యోతిబా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చీఫ్ సూపరిండెంట్ అలుబోజు వెంకటేశ్వర్లు తెలిపారు. మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబా గురుకులంలోని పరీక్ష కేంద్రంలో 5వ తరగతికి ప్రవేశ పరీక్ష నిర్వహించగా 240మంది విద్యార్థులకు గాను 221మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష హాలును స్థానిక ఎస్ ఐ మాధవ్ గౌడ్ పర్యవేక్షించారు. స్పెషల్ స్క్వాడ్, డిపార్ట్మెంట్ అధికారులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం



**గూడూరు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ చెందిన కాంగ్రెస్ ఐ పార్టీ యువ నాయకుడు తమ్ముడు జన్ను రాజు 10. వ రోజు సందర్భంగా. గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకుల. ఆధ్వర్యంలో. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి. 50 కేజీల. ల. బియ్యం. ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో. గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు వల్లెపు శ్రీనివాస్ గూడూరు టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య సీనియర్ నాయకులు నాగేల్లి శ్రీనివాస్ బోడ సూరయ్య జేరిపోతుల సాంబయ్య పసునూరి రత్నం జన్ను సారయ్య హెచ్ మనోజ్ జన్ను నర్సయ్య. చదువాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథములపై అవగాహన సదస్సు

**దేవరుప్పుల ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి):** మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథములపై ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ.. ఆధ్యాత్మికతను అవగాహన కల్పించి దేవాలయములలోని రహస్యములను హిందుత్వములోని సాంప్రదాయములను మన పండుగల ఆచరణలోని జ్ఞానార్థములను తెలియచేశారు. అలాగే హిందూ దేశంలో భగవద్గీత చదవని, వినని మనిషి గాని భగవద్గీత లేని ఇల్లు కాని ఉండకూడదని దృఢ సంకల్పంతో ఇందూ జ్ఞాన ధర్మ ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. భగవద్గీత జ్ఞానం తెలుసుకోవడం వల్ల జ్ఞానాచరణ సాధ్యమవుతుందని దాని ద్వారా యోగమాచరించి కర్మలను కాల్చుకొని మనిషి మోక్షం పొందే మార్గం ఉందని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు తెలియ జేసినా గ్రంధాలలో ఉందని త్రైత జ్ఞానులు తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి, జనగాం, చేర్యాల, తొర్రర్, కమిటీ సభ్యులు దేవేందర్, శ్రీనాథ్, భాస్కర్, రాము, శంకర్, లక్ష్మీనారాయణ, సాయిరాజ్, అశోక్, ఉపేందర్, లింగ స్వామి, కోటి, ప్రసాద్, శ్రీనాథ్, పారదీవతేజ్, లత, రాజేశ్వరి, జయమ్మ, రమాదేవి, శ్రీజ, లావణ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుని పరామర్శించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**దేవరుప్పుల ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి):** మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన అనంతోజు రాజయ్య అనే వ్యక్తి ఇటీవల బైక్ పై నుండి పడగా గాయాలు అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు ఉప్పుల అనిల్ కుమార్, చౌడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతోజు రమణాచారి, ఇనుముల బిక్షపతి, శీను, పరశురాములు, సోమయ్య, ఉప్పుల ప్రకాష్, చింత నిఖిల్, కొంగరీ ఉమేష్, చింత శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం



**జనగామ, ఫిబ్రవరి 11 ( ప్రజాజ్యోతి):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీ నగరేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఉదయం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకము ప్రత్యేక పూజా కార్యక్రమం దేవస్థానం ప్రధాన కార్యదర్శి బుద్ద రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళీ హరిశ్చంద్ర గుప్తా, అరుగుల శ్రీనివాస్, బచ్చు రమేష్, యమసాని శ్రీనివాస్, తడకమల్ల నరసింహారావు, బుస్సా లింగం, పూజారులు ప్రసాద్ శర్మ, నరసింహ ప్రసాద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు చివరి అవకాశం

**తాండూర్,ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** వాహనదారులు పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు చివరి అవకాశం గా ఫిబ్రవరి 15 వరకు గడువు ప్రభుత్వం పెంచిందని తాండూరు పట్టణ సీఐ సం తోష్ కుమార్ వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఐపీస్ ఉత్తర్వుల ప్రకారం వివిధ రకాల వాహనదారులకు గతంలో ఉన్న పెండింగ్ చాలాన్లు క్లియర్ చేసుకునెందుకు అవకాశం కల్పించడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాహన దారులు వివిధ రూపాలలో వచ్చిన ట్రాఫిక్ చాలాన్లు క్లియర్ చేసేందుకు వాహనదారులకు ప్రభుత్వం భారీ రాయితీలు ప్రకటించిందని చెప్పారు. ఈ నెల ఫిబ్రవరి 15 వరకు చాలాన్లు చెల్లించేందుకు ప్రభుత్వం గడువు ఉండటంతో అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గడుపు అనంతరం రాయితీలు లేకుండా పూర్తిస్థాయిలో చలన్లు చెల్లించవలసి వస్తుందని చెప్పారు.

# మహిళా అదృశ్యం



**తాండూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** మహిళ అదృశ్యమైన ఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కరణ్ కోట్ ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామ సమీపంలోని నాగేశ్వరరావు పాలీస్ యూనిట్లో కోడంగల్ మండలం రుద్రారం గ్రామానికి చెంది న లక్ష్మి అనే మహిళ తన భర్త ఆశప్పతో కలిసి ఆరు సంవ త్స రాలుగా అక్కడ కార్మికురాలుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇది లా ఉండగా ఈనెల తొమ్మిదిన ఆరోగ్యం బాగాలేదని ఆసు పత్రికి వెళ్లి వస్తానని భర్త ఆశప్పతో చెప్పి తిరిగి ఇంటికి రాలే దంటూ కరణ్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ విఠ ల్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆదివారం రోజు ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## హరివిల్లు గాన కళా పురస్కారం అందుకున్న కవి కర్ల శ్రీనివాస్

మఠంపల్లి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి
మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ జానపద గాయకులు రచయిత నటులు కర్ల శ్రీనివాస్ శనివారం సాయంత్రం రవీంద్రభారతిలో హరివిల్లు గాన కళా సేవా పురస్కారం మాజీ





పార్లమెంటు సభ్యులు సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా అందుకున్నారు.ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ మరియు తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "హరివిల్లు" కవితా సంపుటి ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు,సినీ గాన లహరి మరియు అవార్డుల ప్రధానోత్సవం,ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ నిర్వహణలో హానరరీ డాక్టరేట్ అవార్డ్స్ ప్రధానోత్సవం రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగింది.సాహితీ కళా సామాజిక సేవా రంగాలలో విశేష కృషి చేసిన ప్రముఖులకు పూర్వ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాల చారి,అవార్డులు అందజేశారు.నటులు నగేష్ కర్ర, ఆలూరి కల్చరల్ మరియు సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలూరి విల్సన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అవార్డు వచ్చినందుకు మఠంపల్లి గ్రామం ప్రజలు బంధు మిత్రులు కర్ల శ్రీనివాస్ ను అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం

మఠంపల్లి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి
మఠంపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల కులదేవత అయిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా లలితా సహస్రనామ పారాయణం గోపూజ అమ్మవారి భజన కార్యక్రమం



నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ ప్రాణం కన్నా మానమే గొప్పదని 102 ఆర్యవైశ్య పుణ్య దంపతులకు మోక్ష ప్రాప్తి కలిగించి పరమేశ్వరుడు ఆజ్ఞానుసారము ఆ వాసవి మాత పరమేశ్వరి అగ్నిపు నితయై ఆత్మార్పణ చేసిన రోజే మాఘశుద్ధ విదియా కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆర్యవైశ్య యూత్ సంఘ సభ్యులు మహిళా వాసవి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత భీమా

ఆలేరు, ఫిబ్రవరి, 11 (ప్రజాజ్యోతి): భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష్మీనరసింహస్వామి ప్రమాద బీమా పథకంలో భాగంగా ఆదివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లకు, గీతా కార్మికులకు గ్రామానికి చెందిన భీమ గాని సంతోష్ గౌడ్ తన సొంత ఖర్చులతో వారికి బీమా



పథకం ప్రీమియం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు వారికి లక్ష్మీనరసింహస్వామి ఆధ్వర్యంలో ఉచితంగా పాలసీలను అందజేసినట్లు, ఈ పథకంలో భాగంగా ప్రజలకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు. కార్మికులకు, డ్రైవర్లకు ఉచిత బీమా అందించడం పట్ల స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేరాల నరసింహులు, మిట్టపల్లి సతీష్, తేరాల శంకర్, గడ్డం సందీప్ తదితరులున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే చేయూత

**బాధిత కుటుంబ సభ్యులకి ఎల్ఓసి అందజేస్తున్న బీర్ల ఐలయ్య.**

ఆలేరు ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణం ఒకటో వార్డుకు చెందిన తాడెం యాదగిరి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల (ఎల్ఓసిని) నీ అందజేశారు. ఆదివారం యాదగిరిగుట్ట లోని ఎమ్మెల్యే నివాసంలో యాదగిరి కుమారునికి ఎల్



వో సి అందజేశారు. పేదల పట్ల ఎంతో ప్రేమ ఉండి దేవుడు లాగా ఆదుకొని తన తండ్రికి ఎంతో సహాయం చేసిన ప్రభుత్వ విప్ కు తమ కుటుంబ సభ్యుల పక్షాన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏం ఏ ఏజాజ్, ఒకటో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చింతల పని సునీత శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ద్వారపు శంకర్, దోనకొండ కృష్ణ, మల్యాల మహేష్, ఎండి బాబా, దోనకొండ శివ సాయి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష

ప్రవేశ గురుకుల పరీక్షకు 790 మంది హాజరు...
పరీక్ష కేంద్రాల వద్ద మంచినీరు, టెంట్ సౌకర్యాలు కల్పించిన తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు పోలేపాక రామచంద్రు

తుంగతుర్తి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)
రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ. మైనారిటీ. జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి ఆదివారం తుంగతుర్తి లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 790మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రవేశ పరీక్ష నిర్వహించిన గురుకుల పాఠశాలల



ప్రిన్సిపాల్ శ్యామలత. నీలా రాణి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు గిరిజన గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో 384 మంది విద్యార్థులకు గాను 347 మంది విద్యార్థులు హాజరయ్యారని అదేవిధంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో 480 మంది విద్యార్థులకు 443 విద్యార్థులు హాజరయ్యారని మొత్తంగా 74 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు



చేశామని పరీక్ష రాయడానికి వచ్చిన పిల్లలకు అన్ని వసతులు కల్పించడంతో పాటు తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు పోలేపాక రామచంద్రు ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులకు టెంటు వేసి మంచినీటి సౌకర్యం కల్పించినట్టు తెలిపారు.

## పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు

వైన్స్ యాజమాన్యం ఆధీనంలో జాడలేని తనిఖీలు
నిద్రఅవస్థలో ఎక్సైజ్ శాఖ.. మద్యం మత్తులో యువత
జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య

తిరుమలగిరి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :
తిరుమలగిరి మండల కేంద్రంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని జిఎంపిఎస్ కడెం లింగయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల అనేకమంది మద్యానికి బానిసై సమయ సందర్భం లేకుండా మద్యం సేవించి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని. 20 ఏళ్ల వయసు నుండి 35 ఏళ్ల వయసు వరకు అనేకమంది యువకులు చనిపోతున్నారని వైన్స్ షాపులో ఎమ్మార్పీ రేటు ఒక కోటరుకు 150 రూపాయలు ఉ ండగా బెల్ట్ షాపులో 200 రూపాయలకు విక్రయిస్తున్నారు ఒక కోటరుకు 50 రూపాయల ఆదాయంతో బెల్ట్ షాపు యజమానులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టు షాపులను మూసివేయాలని అధికారులకు సూచించినప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మామూళ్ల మత్తులో ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ వారు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని బెల్ట్ షాపుల వారు రాత్రి 12 గంటలకు పోయిన ఒంటిగంటకు పోయినా సమయం సందర్భం లేకుండా మద్యము వికరించడం వల్ల ప్రజల ప్రాణాలకు హాని కలుగుతున్నది అని తిరుమలగిరి మండల కేంద్రంలో అనేకమంది యువకులు మద్యం సేవించి చనిపోయిన విషయం మనం అందరం చూస్తూనే ఉన్నాము కానీ వైన్ షాప్ యజమాన్యం వారు లాభం కోసమే చూస్తున్నారు తప్ప ఇతరుల ప్రయోజనాల కోసం చూడడం లేదు అందుకని వైన్ షాప్ యజమాన్యం పై సంబంధిత అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేస్తున్నారు తక్షణమే తిరుమలగిరి మండల కేంద్రంలో బెల్ట్ షాపులను బందు చేయకపోతే వైన్ షాపుల ముందు ధర్నా





నిర్వహిస్తాము ఒకపక్క వైన్ షాపులో ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా రోడ్డు వెంట పెట్టడం తప్పు కానీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వైన్ షాపు యజమానులు విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారని మద్యం సేవించి చనిపోయిన కుటుంబాలకు వైన్ షాప్ యజమానులు నష్టపరిహారం చెల్లించక తప్పదు ఆ కుటుంబీకులను మేము సేకరించి వైన్ షాపుల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు వైన్ షాప్ యజమానులపై చర్య తీసుకొని తక్షణమే బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించాలని జి.ఎం.పి.ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నీరుమార యాకయ్య వనం సోమయ్య లక్ష్మి నిర్మల శోభ తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**కుటుంబాలకు చేదోడు వాదోడుగా మహిళలు నిలవాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధ వ్యర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తులశిక్షణ ప్రదర్శన**

**నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు 30 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన పనులకు శ్రీకారం**

నల్లగొండ పిబ్రవరి 11(ప్రజాజ్యోతి):
మహిళలు కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఉ పాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, మహిళల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధ వ్యర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తులశిక్షణ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఉ చిత బస్సు ప్రయాణంలో ఇప్పటివరకు 17 కోట్ల మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలులోకి రానుందని, మరో 10,15 రోజుల్లో 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల పథకం తీసుకురానున్నమని తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ ,ఎస్టీ విద్యార్థినిలకు కొత్త కోర్సులను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి







ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పురుషుల సంపాదన ఒక్కటే కుటుంబానికి సరిపోదని, అందువల్ల మహిళలు ఆదాయం ఇచ్చే ఉపాధి కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదలకు చేదోడుగా నిలిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఉ మ్మడి నల్గొండ జిల్లాలో వివిధ వ్యర్థాలతో ఉత్పత్తుల తయారీలో వారి నైపుణ్యలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలను ఇచ్చి వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు 30 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన పనులకు ఇటీవలే శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. అలాగే నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని మహిళలందరికీ ప్రత్యేకించి స్వయం సహాయక మహిళలకు వివిధ వస్తువుల తయారీలో నైపుణ్య అభివృద్ధికై తనతో పాటు, ప్రభుత్వపరంగా,అలాగే దాతల సహకారంతో ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ వ్యర్థాలతో టీ కప్పులు తయారుచేసే మిషన్ కు అవసరమైన 15 లక్షల రూపాయలను తన సొంత నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టిటిడిసిలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో వివిధ వ్యర్థాలతో మహిళలు తయారుచేసిన సుమారు 20 రకాల వస్తువులు ప్రదర్శనలో ఉంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర హరిచందన మాట్లాడుతూ మహిళలందరూ స్వయంగా ఆర్థిక కార్యక్రమాలు చేసుకున్నప్పుడే స్వయం సమృద్ధి సాధిస్తారని అన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాల కార్యక్రమాలను చురుకుగా, నిర్వహిస్తున్నామని అయితే ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ,ఇందుకుగాను ఒక్కొక్కరు గా కాకుండా గ్రూపుగా ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. మహిళలు చేపట్టే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతో పాటు, బై బ్యాక్ విధానంలో అమ్మకం చేసేందుకు అనేక కార్యక్రమాలు ఉన్నాయని, గ్రూపుగా మహిళలు కార్యక్రమాలను చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలో నిమ్మ, మిల్లెట్స్ లాంటి వాటిపై ఎక్కువ ఉత్పత్తులు చేపడితే వాటికి మంచి మార్కెట్ ఉందని తెలిపారు. డిఆర్డిఓ పిడి కాలిందిని మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలను వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డిఓ రవి, మెప్మా పీడీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా బెంగళూరు ఆధారిత హెడ్ హెల్డ్ హై అనే సంస్థ మహిళల జీవనోపాదులను పెంపొందింపజేసేందుకు వ్యర్థాలతో చేతి ఉత్పత్తులను తయారు చేసే శిక్షణను ఇవ్వడమే కాకుండా, బై బ్యాక్ పద్ధతిలో కొనుగోలు చేసే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చి ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సుమారు 20 రకాల వ్యర్థాలతో తయారుచేసిన చేతి వృత్తులను ప్రదర్శనలో ఉంచారు.

## తిరుమలగిరి మున్సిపాలిటీ క్రాస్ రోడ్లో ప్రయాణికులకు కలగా మారిన మూత్రశాలలు

**దశాబ్దాలు గడిచిన అమలుకు నోచుకోని వైనం. :**
**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి**

తిరుమలగిరి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :
తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఒకవైపు హైదరాబాద్,ఖమ్మం, జనగాం సూర్యాపేట కు మధ్యన కేంద్రంగా ఉంటూ నిత్యం





ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రదేశంలో కనీసం ప్రయాణికులకు మూత్రశాలలు లేక నానా అవస్థలు పడుతున్నారనీ సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు ఎల్ల0ల యాదగిరి తెలిపారు ఆదివారం ఆయన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు వాణిజ్యపరంగా తిరుమలగిరి ఎంతో అభివృద్ధి చెందింది. కావున నిత్యం వేలాదిమంది ప్రజలు రావడం, పోవడం జరుగుతోంది. కానీ అంతాఅభివృద్ధి చెందిన తిరుమలగిరి క్రాస్ రోడ్ లో కనీసం ప్రయాణికులకు మూత్రశాలు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారను అన్నారు. ఇక ఆడవారి పరిస్థితి చెప్పలేని తరం. పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్న మాదిరి ఉంది. తిరుమలగిరిలో హేమహేమి నాయకులు ఉన్నప్పటికీ కొత్త నాయకులు వచ్చినప్పటికీ కనీసం ప్రజలకు ఈ అవసరాలను చేకూర్చలేకపోవడం నిజంగా సిగ్గుచేటు. ఇప్పటికైనా ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన ప్రజల సౌకర్యార్థం తక్షణమే మున్సిపాలిటీ చౌరస్తాలో మూత్రశాలలు నిర్మించాలేని కోరారు . ఈ విలేకరుల సమావేశంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, కనుక అశోక్, ఎల్లంల కొమురెల్లి,ఎండి ఇక్బాల్,సుంచు సత్తయ్య నాగుల గాని మల్లయ్య, ముత్యాల యాకస్వామి తదితరులు పాల్గొన్నారు .

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్కకు వినతి

ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు యడమ సమ్మతమ్మ

నాంపల్లి,ఫిబ్రవరి,11(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క ని శనివారం ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మిని టీచర్స్ ను మెయిన్ టీచర్స్ గా మార్చాడికి మొట్ట మొదటిగా అంగన్వాడీ ల గురించి



అలోచించి గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు మంత్రి కి ధన్యవాదములు తెలిపారు.అలాగే అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు సీతక్క కు వివరించారు అంగన్వాడీ కేంద్రానికి ఒక్క పూట బడి గురించి అలాగే వేసవి సెలవులు మంజూరి చేయాలనీ, డ్యూటీలు రద్దు చేయాలనీ సమ్మె కాలములో జీతాలు వెంటనే వేయాలని ప్రతి నెల జీతాలు 14వ తారీకు లోపల వేయాలని సూపర్ వైశర్ ఉద్యోగాలు రాత పరీక్షలు లేకుండా సీనియారిటి ప్రకారం ఇవ్వాలని సినియారిటి ప్రకారం పెంచాలని వెంటనే అంగన్వాడీ బిల్డింగ్స్ లేని దగ్గర వెంటనే భవనాలు మంజూరి చేయాలనీ కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి రాగానే అంగన్వాడీ టీచర్స్ కు 18000 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు వెంటనే అమలు చేయాలనీ మంత్రి గారిని కోరారు మంత్రి గారు సానుకూలంగా స్పందించి తొందర్లో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు ఇంత సానుకూలంగా స్పందించిన సీతక్కకు ఏఐటీయూసీ రాష్ట్ర పక్షాన మరియు జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఉపాధ్యాయులు గొప్ప మానవతా వాదులు

మోతె ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి ):
ఉపాధ్యాయులు గొప్ప మానవతా వాదులు అని రిటైర్ ఉపాధ్యాయులు కుక్కడపు రంగయ్య దశరథ రామిరెడ్డి లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు లోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 19 83 - 84 పదవ



తరగతి బ్యాచ్కు చెందిన విద్యార్థుల విద్యార్థులు 40 సంవత్సరాల క్రితం చదువుకున్న వారందరూ కలిసి చదువు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు.అనంతరం కార్యక్రమాలు ఉ ద్దేశించి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో రిటైర్ ఉపాధ్యాయులు కుక్కడపు రంగయ్య దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉ న్నతమైనదని ఉపాధ్యాయులు తమను తాము కరిగిపోతూ వెలుగును పంచి ఉన్నతమైన లక్ష్యాలను చేరుకునే దిశగా విద్యార్థులను తరగతి గదిలోలలోని భవిష్యత్తుకు పునాదులు వేసిన మహోన్నతుడు ఉ పాధ్యాయుడిని తెలిపారు పిల్లల ను విద్యా బుద్ధులు నేర్పి లక్ష్యాలకు చేరుకునే విధంగా తీర్చిదిద్దే గొప్ప మానవతావాదులని కొనియాడారు గురువులు చెప్పిన విద్యను సక్రమంగా వినియోగించుకున్న వారు ఉ న్నతమైన లక్ష్యాలను చేరుకొని ఉద్యోగులుగా వ్యాపారవేత్తలుగా వ్యవసాయదారులుగా తమ తమ లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వారిని చూస్తుంటే మా జీవితం ధన్యమైందని సంతోష పడ్డారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు అధ్యక్షతన వహించిన సరసాని భీష్మ రెడ్డి కట్ల వెంకటరెడ్డి ఉమేష్ రెడ్డి నాయకత్వం వహించగా రిటైర్ యం ఈ ఓ పాటి ప్రభాకర్ రెడ్డి బి ఎల్ ఎన్ చారి నర్సిరెడ్డి అనంతలక్ష్మి శ్రీదేవి అనిత వెంకమ్మ చంద్రకళ దామోదర్ రెడ్డి శీనయ్య కనకయ్య ఎస్ వెంకన్న శ్రీనివాస్ రావు రామయ్య సత్తిరెడ్డి మల్లయ్య మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాచారెడ్డిలో సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి మాచారెడ్డి ఫిబ్రవరి 11. ఆదివారం మాచారెడ్డి గ్రామం లో మాజీ మంత్రివర్యులు ప్రభుత్వ సలహాధారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడ్డం జరిగింది. గ్రామంలో సుమారు 25 లక్షల రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది. అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పోతుగంటి శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మాచారెడ్డి గ్రామం అభివృద్ధి లో వెనుక బడింది అని నేటితో మా మాచారెడ్డి గ్రామం యొక్క దశ తిరిగింది అని మా గ్రామం మీద ప్రేమతో అభివృద్ధి లో భాగంగా సిసి రోడ్లు మంజూరు చేసినందుకు, మహమ్మద్ షబ్బీర్ అలీ కి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గోరింటాల భాస్కర్ గౌడ్, మరియు పిట్ల శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి పోదర్ల రామ చెంద్రం, వెంకటి ఈరం లింగం, ఈరం బాలరాజు, రమేష్, సతీష్ ఆశ్రఫ్, అక్బర్, రఫీక్, రమేష్ బాలనరస గౌడ్, దేవయ్య వెంకటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం..

– మహమ్మద్ షబ్బీర్ అలీ 68 వ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 11. జిల్లా కేంద్రంలో ఈ నెల 15 వ తేదీ గురువారం రోజున తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి 68 వ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్‌లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం గత సంవత్సరం కూడా షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా 187 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మెగా రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని,రక్తదానం చేసిన రక్తదాతలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ చే ప్రశంస పత్రాన్ని,అభినందన జ్ఞాపికను అందజేయడం జరుగుతుందన్నారు. రక్తదానం చేయాలను కున్నవారు వారి యొక్క వివరాలను 9492874006, 9553181399, 9866201500 తెలియజేయలన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,కిరణ్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,రమణ,శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొనడం జరిగింది.

# ఇస్లాం క్విజ్ పోటీలో గెలిచిన విద్యార్థికి సైకిల్ బహుమానం

– విద్యార్థినికి డిన్నర్ సెట్ బహుమానం



బిచ్కుంద ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలకేంద్రంలో గల మస్జిదే ఆబేదీన్ లో ఆదివారం నాడు ముస్లిం మైనార్టీ విద్యార్థిని విద్యార్థులకు మజ్లిసే తహఫ్ఫుజ్ ఖత్మే నబువత్ అధ్వర్యంలో ఇస్లామిక్ క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీ పరీక్షలలో వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలో షేఖాపూర్ గ్రామానికి చెందిన అయ్యూబ్ కుమారుడు మొహమ్మద్ ముదస్సిర్ కు మొదటి స్థానం గెలవగా అతనికి సైకిల్ బహుమానంగా ఇచ్చారు. అదేవిధంగా మొదటిస్థానంలో గెలుపొందిన విద్యార్థినికి డిన్నర్ సెట్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. సమాజంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజ్వాన్, మహబూబ్, అయ్యూబ్, జలాల్, ఇసాఖ్ మరియు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### తాండూర్ త్రిలింగ రామేశ్వరాలయంలో

# నూతన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

– వితరణ చేసిన 6 టీవీ చైర్మన్ సురేష్ రేడ్డి



నాగిరెడ్డి పేట ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి) మండలంలోని తాండూర్ గ్రామంలో వెలిసిన మహిమాన్విత శైవక్షేత్రమైన శ్రీ త్రిలింగ రామేశ్వర దేవాలయ ఆవరణలో నూతన షెడ్డు నిర్మాణానికి 6టీవీ చైర్మన్ ఏలేటి సురేష్ రెడ్డి వితరణ చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు తెలిపారు. సుమారు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగి మహిమాన్విత శివలింగం గల తాండూర్ త్రిలింగ రామేశ్వర దేవాలయం ఆవరణలో భక్తులకు సరైన వసతి సౌకర్యం లేకపోవడంతో మండలంలోని వెంకంపల్లి గ్రామానికి చెందిన 6టీవీ చైర్మన్ ఏలేటి సురేష్ రెడ్డి ముందుకు వచ్చి భక్తుల సౌకర్యార్థం నూతన షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారని ఈ సందర్భంగా ఆదివారం సురేష్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ ఆవరణలో నూతన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. వచ్చే శివరాత్రి పండుగ లోపు ఈ షెడ్డు నిర్మాణం పూర్తి చేసి జాతరకు వచ్చే భక్తులకు వసతి కల్పించనున్నట్లు సురేష్ రెడ్డి సోదరుడు సత్యంరెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు ఏలేటి సురేష్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పూజారి మల్లికార్జునప్ప ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మునిగెపల్లి సంగయ్య,సురేందర్ రెడ్డి,దర్జి రమేష్,మంగలి సాయిలు, సుహాస్ రెడ్డి,రాములు రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చటం కోసమే ఫిర్యాదుల పెట్టే

– నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు

– ఏ సమస్య ఉన్న కాగితం పై రాసి పెట్టెలో వేస్తే వారంలోగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

– తాను అందుబాటులో ఉన్నా లేకున్నా ప్రజలకు ఇబ్బందులు పడవద్దు అనే పిర్యాదుల పెట్టే ఏర్పాటు

– కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి




కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 11. కామారెడ్డి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తున్న పిర్యాదు పెట్టెలని నేడు అన్ని మండలాలలో ఒక్కో చోట కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చటం కోసమే ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేశామని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఏ సమస్య ఉన్న కాగితం పై రాసి పెట్టెలో వేస్తే వారంలోగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, తాను అందుబాటులో ఉన్నా లేకున్నా ప్రజలకు ఇబ్బందులు పడవద్దు అనే పిర్యాదుల పెట్టే ఏర్పాటు అని అన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

– షేర్ చాట్ స్టేటస్ పై దళిత కులస్తుల గరం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 11. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో షేర్ చాట్ లో వచ్చిన పోస్టును తన స్టేటస్ లో పెట్టుకున్నందుకుగాను గొండ్ల నర్సింలు అనే ఒక దళిత కుల వ్యక్తిని ఉద్దేశించి,దళిత జాతిని ఉద్దేశించి కులం పేరు తో దుషిస్తూ దుర్భషాలాడి, నీచంగా మాట్లాడిన చికోటి మహేందర్ రెడ్డి అనే వ్యక్తి ఒక దొర అహంకారాన్ని దించడానికి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ ముత్యంపేట దళిత కులస్తులందరూ దోమకొండ పోలీస్ స్టేషన్ కు వచ్చి అతనిపై పిర్యాదు చేయటం జరిగింది. వీరికి సపోర్ట్ గా బి.ఎస్.పి రాష్ట్ర ఈసీ మెంబర్ బట్టెంకి బాల్ రాజు, బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్, ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వర్,కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి తమ్మడి స్వామి, దోమకొండ మండల అధ్యక్షులు నత్తి జీవన్, నక్క నరేష్, గజ్జెల రవీందర్ మరియు ముత్యం పేట్ ఎస్సీ కులస్తులు పాల్గొన్నారు.

### పలు అంశాలపై అవగాహనా

# కలిపించిన ప్రధానోపాధ్యాయులు



జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 11 కామారెడ్డి జిల్లాహొప్రాథమిక పాఠశాల సుల్తాన్ పేట్ తెలుగు మీడియం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులుహొశ్రీనివాస్ సార్ గారి సహకారం తో పీపుల్స్ వారియర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులుహొనరేందర్‌హొవిద్యార్థులకు క్రమశిక్షణ, వ్యక్తిగత శుభ్రత, విద్య పలు అంశాలపై అవగాహనా కల్పించి అలాగే పాఠశాలకు అవసరం అయినా 20 మీటర్ల వాటర్ పైప్ మరియు విద్యార్థులకు ప్లేట్స్, పెన్స్, బౌల్ లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు నరేందర్ సార్ గారిని సన్మానించి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది..

# ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







రాజంపేట్ ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):- రాజంపేట్ మండలం తలమడ్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1998-1999 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 25 ఏళ్ల తర్వాత ఒకరికొకరు కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులకు పూర్వవిద్యార్థులంతా కలిసి జ్ఞాపికలను అందజేసి, సన్మానం చేశారు. ఈ సందర్భంగా గురువులు బాలిరెడ్డి, వెంకట్, కాళిదాసు, గోపాల్ రెడ్డి, భూమయ్య,వెంకట్రాములు ప్రసంగించారు. ఆనాడు (1998-1999) పుస్తకాల్లో పాఠాలను నేర్పిన గురువులు, నేడు తమ ప్రసంగంలో బతుకు తాలుకు పాఠాలు, తమ అనుభవాలను రంగరించి, అందరికి అర్థమయ్యేలా బోధించారు. వాటిల్లో ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవించాలని, వృద్ధాశ్రమంలో వారిని చేర్పించకూడదని, చివరాంకంలో తల్లిదండ్రులను ప్రేమ చూడాలని వారు సూచించారు. పూర్వ విద్యార్థులు తమ పిల్లలకు మంచి నడవడిక నేర్పించాలని, ఈ పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడేలా వారిని తీర్చిదిద్దాలని వివరించారు. అంతేకాకుండా ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు బోధించారు. రోజూ వ్యామయం, యోగా లాంటివి, చేసి, రోగాలను దూరంగా ఉండాలని వారు వివరించారు. ఒక్కో గురువు బడిలో చెప్పని బతుకు పాఠాలను తమ ప్రసంగంలో రంగరించి, పూర్వ విద్యార్థులందరికి అర్థమయ్యేలా వివరించారు. అంతేకాకుండా గురువులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో తాము ఈ పాఠశాలలో ఎదుర్కొన్న కొన్ని సంఘటనలు, వాటి ద్వారా జరిగిన పరిణామాలను గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్ల తర్వాత తమందరిని గుర్తు పెట్టుకుని, ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించడం, చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందుకు 1998-1999 బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా ఒక్కొక్కరు గడిచిన 25 ఏళ్లుగా ఏమి పని చేశారు. ఎంత వరకు చదువుకున్నారు. విద్య, ఉద్యోగం, కుటుంబం, పిల్లలు, బరువులు, బాధ్యతలు వంటి అంశాలపై మాట్లాడారు. 25ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థుల ముఖాల్లో ఆనందం, సంతోషమనే వెలుగులు కనిపించాయి. గతంలో ఇదే పాఠశాలలో కొన్నిబ్యాచ్‌లు కూడా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించాయని, ఆ కార్యక్రమానికి కూడా తాము హాజరయ్యామని చెప్పిన గురువులు, ఈ రోజు 1998-1999 బ్యాచ్ వాళ్లు చేసినంత ఘనంగా మిగిలిన వాళ్లు చేయలేకపోయారని కొనియాడారు. తాము విద్యాబుద్దులు నేర్పిన పిల్లలు ప్రయోజకులు అయ్యారని గురువులు ఒకింత ఆనందాన్ని వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలనే పెద్ద టాస్క్‌ని చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని అని, అందరి అడ్రసులు, పోన్ నంబర్లు సేకరించి, అది సుదీర్ఘ కాలం (25ఏళ్లు) తర్వాత అందరిని కలుపుకుని గెట్ టు గెదర్ ని విజయవంతం చేయడం మామూలు విషయం కాదని గురువులు కితాబిచ్చారు. కొంత మంది పూర్వ విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని భుజానికి వేసుకుని ఇంత ఖర్చు పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేయడం, ఎక్కడెక్కడో వున్న మా టీచర్లందరిని ఒకే వేదికపైకి తీసుకురావడం సంతోషంగా ఉందని వారు చెప్పుకొచ్చారు. అయితే, వాస్తవానికి ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 2019లోనే జరగాల్సిందని, కొందరి అడ్రసులు, ఫోన్ నెంబర్లు దొరక్కపోవడం వల్ల ఆ ఏడాది ఆత్మీయ సమ్మేళనం జరపలేకపోయామని నిర్వాహకులు తెలిపారు. ఆ మరుసటి ఏడాది 2020 కరోనా కాటేసిన సంవత్సరం కావడంతో, ఈ కష్ట సమయంలో రిస్క్ తీసుకోవద్దనే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లుగా వారు చెప్పారు. సమయం మించిపోతోంది మిత్రమా, ఇప్పటికైనా త్వరపడాలి, ఆత్మీయ సమ్మేళనానికి పూనుకోవాలని కొందరు మిత్రులు పదే పదే గుర్తు చేస్తూనే ఉన్నారు. కక్కొచ్చినా%ూ% కళ్యాణ గడియ వచ్చిన ఆగదానిది నానుడి. ఈ విషయంలోనూ అదే జరిగింది. ఈ ఏడాది అనగా (2024)లో కొందరు ఇదే స్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు జరుపుకోవడం, కొన్ని సంవత్సరాలుగా తాము తలపెట్టిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముందుకు కదలకపోవడం బాధ కలిగించిందని నిర్వాహకులు వాపోయారు. ఇప్పటికైనా ఆలస్యం అమృతం విషం అనే నానుడిని గుర్తు చేసుకుని అనుకున్నదే తడవుగా మొబైల్ ఫోన్‌ని అందుకుని చక చకా కొందరికి ఫోన్లు చేసి, ఒక ఐదుగురు పూర్వ విద్యార్థులు నిర్వాహకులుగా ఏర్పడి, జూన్ 11న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని డిసైడ్ చేశామని వారు వివరించారు. అంతే అనుకున్నదే తడవుగా కార్యాచరణకు పూనుకున్నామని వారు చెప్పుకొచ్చారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయడానికి ఆ ఐదుగురు పూర్వ విద్యార్థులు ఐదు రకాల బాధ్యతలను భుజానికి వేసుకున్నారని వారు వివరించారు. ఇందులో ముఖ్యంగా అందరికి సమాచారమిచ్చే బాధ్యతను అలాగే భోజన వసతి, ఏర్పాట్లకు సంబంధించి బాధ్యతను కట్కం రంగ భాస్కర్,మొకద్దం అశోక్, వడ్ల కుమారస్వామి,స్టేజీ, డిజేల ఏర్పాటుకు సంబంధించిన బాధ్యతను ఎర్రం నవీన్ కుమార్, టెంట్, కుర్చీలకు సంబంధించిన బాధ్యతలను లింగం,ప్రభు, గంగాధర్,పోటోలు, వీడియోలకు సంబంధించిన బాధ్యతలను బురుజుకింది చిన్న క్రిష్ణ రావు,బాల రామ్ నాయక్,కార్యక్రమం రూపకల్పన, నిర్వహణ బాధ్యతలకు సంబంధించి రంగ భాస్కర్,మొకద్దం అశోక్ మహిళలకు సమాచారం, వారిని తీసుకొచ్చే బాధ్యతను గంగుబాయి చూసుకోవాలని ఏర్పాట్లలోగాని, భోజన వసతి కార్యక్రమాల్లో గాని, ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని ముందే నిర్ణయించినట్లుగా నిర్వాహకులు వివరించారు. ఎక్కడ రాజీపడకుండా, ఎవరికి అప్పగించిన టాస్క్‌ని వాళ్లు పరిపూర్ణంగా నిర్వర్తించి, గురువులతో శభాష్ అనిపించుకున్నారని ఆత్మీయ సమ్మేళ నిర్వాహకులు చెప్పుకొచ్చారు. అయితే, తమతో పదేళ్లు కలిసి చదివిన అమ్మాయిలు, స్నేహితులే కాదు%ూ% తమ తోబుట్టువులతో సమానమని, 25 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత కలుసుకోవడం సంతోషంగా ఉందని, ఈ శుభ సమయంలో మా తోబుట్టువులకు (పూర్వ విద్యార్థినులు) గిఫ్ట్ లు పంపించాలని నిర్ణయించుకున్న పూర్వ విద్యార్థి ఎర్రం నవీన్ ఖర్చును సైతం లెక్క చేయకుండా, తన తోబుట్టువుల ముఖాల్లో ఆనందాన్ని చూడాలని అనుకున్నారు. చూశారు. ఆ తోబుట్టువుల ఆత్మీయతను కూడా అందుకున్నారు. ఈ అనుభూతి వెలకట్టలేనిదని, ఈ రోజు తన జీవితంలో మరిచిపోలేని రోజుగా గుర్తు పెట్టుకుంటానని సదరు పూర్వ విద్యార్థి నవీన్ బావోద్వేగానికి లోనయినట్లుగా నిర్వాహకులు వివరించారు. మరోవైపు సుదీర్ఘ కాలం తర్వాత కలుసుకున్న మిత్రులంతా డీజేలు పెట్టుకుని, పాత, కొత్త సాంగులకు స్టెప్పులు వేశారు. ఒకవైపు అబ్బాయిల తీన్మార్ స్టెప్పులు, మరోవైపు అమ్మాయిల బతుకమ్మ ఆటలు, నిజంగా కోలాహలంగా కనిపించింది ఆ సాయంత్రం. ఎన్నాళ్లకో దొరికిన ఆ చక్కని సాయంత్రాన్ని స్నేహితులంతా ఆసాంతం తనవితీరా ఆస్వాదించారని నిర్వాహకులు నిజాయితీగా ఒప్పుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని తనదైన శైలిలో రూపకల్పన చేసి, ఔరా అనిపించేలా ఎగ్జిక్యూట్ చేసిన రంగ భాస్కర్, మొకద్దం అశోక్, వడ్ల కుమారస్వామి కి తన స్నేహితులు, స్నేహితురాళ్లతోపాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం అందరి మనసుల్లో చెరగని ముద్ర వేసిందని, ప్రతి ఒక్కరు తమ ముఖంలో కొండంత నింపుకుని, తిరిగి తమ తమ ఇళ్లకు వెళ్లారని చెప్పడానికి గర్వపడుతున్నామని నిర్వాహకులు చెప్పుకొచ్చారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎర్రం నవీన్ పెట్టేనా, టాస్క్ లు, అంతక్షరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాము మల్లి ఇదే విధంగా ఫ్యామిలీ తో జరుపుకోవాలని దానికి ప్రతి ఒక్కరు ఫ్యామిలీతో హాజరై, విజయవంతం చేయాల్సిందిగా నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంగారాం, రాజలింగం, శ్యామ్ ప్రసాద్, రాజేందర్, స్వామి, వెంకట్ రాజా గౌడ్, ఎల్లయ్య, రాజశేఖర్, రాజశేఖర్ గౌడ్, మురళి, నాగభూషణం, మహేందర్, రాజు సుధాకర్, స్వామి, శ్రీలత అమల నర్మదా, లక్ష్మి, వనజ తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి వద్ద బోరు తవ్వకం ప్రారంభం

సదాశివనగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి వద్ద ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో బోరు తవ్వకం పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకుడు,మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఈర్షదుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన లో ఇచ్చిన మాట ప్రకారం గుడి వద్ద భక్తుల సౌకర్యం కోసం బోర్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోవైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ నోముల రూపేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎర్రవటి లింగారెడ్డి,నాయకులు బత్తుల రాములు, సంతోష్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కౌడిపల్లి ఎస్సైగా రంజిత్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 11 కౌడిపల్లి ఎస్సైగా పనిచేసిన శివప్ర సాద్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో సిద్దిపేట ఎస్సై రంజిత్ రెడ్డి ఆదివారం రోజున కౌడిప ల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

## మహా పడిపూజ సక్సెస్ చేయండి



**కంగ్టి,ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి)** కంగ్టి మండల పరిధిలోని చాప్టా(కే) గ్రామంలో ఫిబ్రవరి 19 న శివ దీక్ష స్వాముల మహాపడి పూజను నిర్వహిస్తున్నట్లు గ్రామ సన్నిధానం స్వాములు చెప్పారు.జానవాడే ఉమా కాంత్ స్వామి ఇంట్లో మధ్యాహ్నం 12గంటలకు పూజ కార్యక్రమం ఉంటుందని గురు స్వామి కొండ సాయిలు తెలిపారు.అదే విదంగా ఈ నెల 26వ తేదీన శివ దీక్ష స్వాములందరు కలిసి స్థానిక హనుమాన్ మందిరంలో మహాపడి పూజ ప్రోగ్రాం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామ ని, కావున మండల పరిధిలోని శివ స్వాములతో పాటు వివిధ మం డలాలు,నియోజకవర్గం, జిల్లాలో ఉన్న స్వాములందరు అధిక సంఖ్య లో పాల్గొని మహాపడి పూజను విజయవంతం చేయగలరని చాప్టా(కే) శివ దీక్ష స్వాములు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ లీడర్స్‌కి మహిళలు అంటే ఎంత గౌరవమో..

✻ బీజేపీ నాయకురాలు జ్యోతి పండాల్



**జహీరాబాద్, ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి న్యూస్)** బీఆర్ఎస్ లీడర్స్ ఎప్పుడు చూసినా మహిళల మీదే ఏడుస్తూ ఉంటారు. వాల ప్రభుత్వ హయాంలో లో మహిళలకి చేసింది ఏమీ లేదు వేరే వాళ్ళు చేస్తుంటే కూడా వాళకి కళ్ళు ఒరవవు. మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం చాలా మేలు చేస్తుంది ఎందుకంటే ఈ మధ్య కాలంలో నేను హైదరాబాద్ లో గల ఒక కాలేజ్ నీ సందర్శించినప్పుడు చాలా మంది విద్యార్థినిలు కరోనా వల్ల తల్లినో తండ్రి నో కోల్పోయి ఉన్నారు. వాలు కాలేజ్ ఫీజ్ కూడా కట్టుకోలెని పరిస్థితి ఉంటే ప్రొఫెసర్స్ ఏ వాల కర్చులని భరి స్తున్నారు అని ఆ కాలేజ్ ప్రిన్సిపల్ చెప్పడం జరిగింది. అంటే ఇలా వాల చదువుకి కూడా కర్చు పెట్టు కోలేని అమ్మాయిలకి ఉచిత బస్సు సౌకర్యం చాలా మేలుచేస్తుంది అన్న విషయం గమనించాలి. ఇలా అ న్ని వార్గల మహిళలకి మేలు చేస్తున్న ఈ చిన్న పాటి ఆధారం కూడా లేకుండా చేయాలని చూస్తున్న వారి వంకర బుద్దిని చూస్తే మహిళా ల పట్ల వారికి ఉన్న గౌరవం ఎంటో అని అర్థ మవుతుంది అని జ్యోతి పం డాల్ వ్యాఖ్యానించారు. మన సౌమ్యుడైన ఎమ్మెల్యే ఇక్కడ ఉన్న సమ స్యలని తీర్చ కుండ రాష్ట్ర సమస్యల మీద పోరాడుతుంటే చాలా హా స్యాస్పదంగా ఉంది అని జ్యోతి పండాల్ ఏద్దేవా చేశారు. ముందు సొం తింటి పంచాయితీ తీర్చి పక్కింటి పంచాయితీకి వెళ్తే బాగుటుంది అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు.

## సీనియర్ జర్నలిస్టు వార్త రిపోర్టర్‌కు పితృవి యోగం

✻ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 11 సీనియర్ జర్నలిస్టు వార్త రిపోర్టర్ పొన్నం మనోహర్ గౌడ్ తండ్రి బాలా గౌడ్ ఆదివారం తెల్లవారుజాముున అనారోగ్య రీత్యా మృతి చెందాడు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి బాల గౌడ్ కుటుంబ సభ్యులను పరా మర్శించారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మదన్ రెడ్డి వెంట మండల ప్రముఖులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐని సన్మానించిన విజయ్ కుమార్



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఇప్పటివరకు శాంతి భద్రతల విషయంలో పుష్పరాజ్ ప్రలో బాలకు లొంగకుండా నిజాయితీగా పనిచేశారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వి భాగం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. బదిలీపై వెళ్తున్న ఆయనను శాలువాతో సన్మానించి అంబేద్కర్ చిత్ర పటం అందజేశారు. సామాన్యులు సైతం ధైర్యంగా వచ్చి తమ బాధల ను, సమస్యలను చెప్పుకునే పరిస్థితి పుష్పరాజ్ కల్పించారని, ఆయన హాయంలో ప్రతి పేదవాడికి న్యాయం చేయడానికి కృషి చేశారని విజ య్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లకొండ రవీందర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ /దుబ్బాక ఫిబ్రవరి11;** బాధితుల కుటుంబాల కు అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని గుడికందులలో స ర్పంచ్ గంగనిగల్ల మల్లయ్య సతీమణి రాజవ్వ ఇటీవల మరణించగా, ఆదివారం వారి కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. రాజవ్వ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. మల్లయ్య కుటుంబానికి అం డగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే గ్రామానికి చెందిన బంగారుగళ్ల రాజయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. అంతకు ముందు కాన్గల్లో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్రెడ్డి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లి మల్లన్న దేవాలయం వద్ద జరిగిన ఆత్మీ యుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భోంపల్లి మనోహరరావు, రొట్టె రాజమౌళి పంతులు, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, ఎంపీటీసీ కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, నాయకులు తొయేటి ఎల్లం, బక్క కనకయ్య, పులిరాజు, గురువారెడ్డి, బాల్రెడ్డి, నంట పరమేశ్వర్రెడ్డి, రాజశేఖర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునుని దర్శనానికి తరలి వెళ్లిన మహిళలు



**కొల్చారం ప్రజాజ్యోతి :** శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా లోని ప్రసిద్ధ శైవ క్షేత్రము. హరహర మహదేవ శం భో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతూ న ల్లమల అడవులలో కొండగుట్టల మధ్య గల శ్రీ మల్లికా ర్జునుని పవిత్ర క్షేత్రము. మెలికలు తిరుగుతూ, లోయలు దాటుతూ దట్టమైన అరణ్యాల మధ్య భక్తజనులను బ్రో చేందుకు వెలసిన పరమేశ్వరుని దివ్యధామం అయిన శ్రీశై లం ద్వాదశ జ్యోతిర్లింగాల లో ఒకటి. స్వామి దర్శనార్థమై ఆదివారం మండల కేంద్రమైన కొల్చారం నుండి మహిళా మణులు జూలకంటి సంగమేశ్వర్ కండక్టర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు.నల్లమల లోతట్టు ప్రాంత మైన భౌరాపూర్ చెరువు వద్ద వెలసిన భ్రమరాంబ అమ్మ వారికి రెడ్డిరాజులు, విష్ణుకుండినులు, చాళుక్యుల కాలంలో గుడి నిర్మించినట్టు చరిత్ర చెప్తున్నది. ఆదివాసీల సోదరి భ మరాంబికను శివుడు వివాహం చేసుకున్నందున చెంచు గిరిజనులు శివుడిని బావగా పిలుచుకొంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. మహాశివరాత్రి రోజున పూర్వం నుంచి చెంచులే ప్రత్యేకంగా శివపార్వతులకు కల్యాణంచేసే పద్ధతి నేటికీ కొనసాగుతున్నది. ఆ కాలంలోనే ఈ ఆలయా నికి కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చేవారు. శ్రీశైలంలో వెలిసిన మల్లికార్జున ఆలయం ప్రాచుర్యంలోకి రావడంతో భక్తులు శివరాత్రి సందర్భంగా అక్కడికి వెళ్తున్నారు. ఈ ఆలయంలో పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు దర్శించుకుని పూజలు చేసారని చరిత్ర చెబుతుంది. శ్రీశైల దేవస్థానాన్ని రక్షించడా నికి కొందరు రాజులు ఆలయం చుట్టూ కోట లాంటి పటిష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాల యాలు నిర్మించారు. శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెం డవది, అష్టాదశ శక్తి పీఠములలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది. ఇంతటి మహత్తర శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు మహిళలు వెళ్లడంతో భక్తులు ప్రజలు హర్షిస్తున్నారు. ఇప్పటికే పురాతన ఆల యాలే కాకుండా నూతనంగా రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మా ణం తో పాటు పెద్దమ్మ, తిరుమలేషు ని ఆలయాలు నూత నంగా నిర్మాణం అవుతున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కొల్చారం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లుతుంది.కొల్చారం నుండి ఉమా రాజగౌడ్, పుష్ప, వనిత, సంధ్య, రాధిక, మంజుల మున్నగు వారి ఆధ్వర్యంలో శ్రీశైలం మల్లిఖార్జున దర్శనానికి తరలి వెళ్లారు.

## ఎల్కల్ గ్రామంలో అనంత పద్మనాభ దేవాలయ ఉత్సవాలు

✻ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ

✻ ధ్వజ స్తంభన ప్రారంభానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి రాక

✻ దేవాలయ అధ్యక్షులు అట్ల రామకృష్ణారెడ్డి



**రాయపోల్ ఫిబ్రవరి11 ( ప్రజా జ్యోతి):** రాయపోల్ మండ లంలోని ఎల్కల్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ అ నంత పద్మనాభ స్వామి ధ్వజస్తంభన ప్రతిష్ఠోత్సవాలు శని వారం ఘనంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి భక్తుల జ య జయ ధ్వనుల మధ్య ఘనంగా ఉత్సవాల్లో భాగంగా ఆ దివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో కార్యక్రమాలు సాయంత్రం 6 గంటలకు విశ్వక్సేన ఆరాధన వాసుదేవ పుణ్యా వాచనం రక్ష సూత్రం అంకురార్పణ ధ్వ జస్తంభానికి క్షీరాదివాసం జరిగిందని పేర్కొన్నారు.11న ఉ దయం ఏడు గంటలకు విశ్వకేసన ఆరాధన. వాసుదేవ పు ణ్యావచనం. అగ్ని ప్రతిష్ట. మూల మంత్ర హోమం. జలధి వాసం. పూర్ణాహుతి. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సుదర్శన హోమం. పంచసూక్త హోమం. ధన్యాదివాసం. పు ష్పాదివాసం. కన్యాదివాసం. శాయాదివాసం. మంగళ శాస నం. తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఉంటా యన్నారు. సోమవారం ద్యజ స్తంభానికి అభిషేకం. హో మం. మహా పూర్ణాహుతి. శాంతి కళ్యాణ మహోత్సవం. ఆశీ ర్వచనం. ధ్వజస్తంభ ప్రతిష్ట. తీర్థప్రసాద జరుగుతుందన్నా రు. ప్రతిష్ట ఉత్సవాలకు త్రిదండి చిన్న జీయర్ స్వామి సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో స్వ యంభుగా వెలసిన అనంతపద్మనాభ స్వామి ధ్వజస్తంభన ప్రతిష్ట ఉత్సవాలకు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించడం జరుగుతుందని ఆ లయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు అట్ల రామకృష్ణారెడ్డి పే ర్కొన్నారు. అలాగే వర్గల్ విద్యా సరస్వతి దేవాలయ వ్యవ స్థాపకులు యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి ఈ ఉ త్సవాలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కాగా మూడు రో జుల పాటు జరిగే అనంత పద్మనాభ స్వామి ధ్వజస్తంభ ఉ త్సవాలకు ఎల్కల్ గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంది. కాగా ఈ ఉత్సవాలకు చిన్న జీయర్ స్వామి రావ డంతో భక్తులు అధిక సంఖ్యలో వస్తుండడంతో ఆలయం వద్ద కమిటీ వివాహకులు చలువ పందిళ్లు. విద్యుత్ దీపా లు. ఆలయాన్ని రంగురంగులతో అందంగా ముస్తాబు చే శారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సౌక ర్యంతో పాటు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ ని ర్వాహకులు అట్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ ఉత్సవాల లో రామకృష్ణారెడ్డి దంపతులు ఎంపీటీసీ వెంకటయ్య దం పతులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో పండుగ వాతావరణం గా జాతర ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.

## మూడోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి



✻ రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా భారత్ అవతరించబోతుంది

✻ గావ్ ఛలో - బస్తీ ఛలో కార్యక్రమం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** గావ్ ఛలో - బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మరోసారి మద్దతు ఇవ్వాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అన్నారు. ఆదివారం చేపట్టిన గావ్ ఛలో - బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అరెపల్లెలో ప్రవాసీ కార్యకర్తగా వెళ్లి, బీజేపీ బూత్ కమిటీ సభ్యుల తోకలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వాని కి మరోసారి మద్దతు ఇవ్వాలని, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కో రారు.మూడోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ప్రపంచంలోనే భారత్ ను నంబర్ వన్ స్థానానికి చే రుకునేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని అనేక రకాలుగా దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ 10 సంవత్సరాలలో దాదాపు 20 కోట్ల మందిని పేదరికం నుంచి, ఉన్నత ప్రమాణాలతో వారు జీవించే విధంగా కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు వేల్పుల నాగార్జున్, బీజేపీ నాయకు లు రాకేష్, రమేష్, రాజు, నాయకులు పాల్గొన్నారు.

## యు.ఏ.ఈ.లో నరేంద్రమోడికి తెలుగోడి సాహసోపేతమైన స్వాగతం

**నంగునూరు,ప్రజాజ్యోతి :** అయోధ్యలో భవ్య రామమంది ర ప్రారంభం అట్టహాసంగా ఇటీవల జరిగింది. ఇప్పుడు మరో వేడుకకు హిందూ సమాజం సిద్ధమవుతోంది. మధ్య ప్రాచ్యంలోనే అతిపెద్ద హిందూ దేవాలయంగా గుర్తింపు పొందుతున్న బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారా యన్ ఆలయం ప్రారంభానికి సిద్ధమైంది.యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) అబుదాబి నగరంలో నిర్మితమవుతు న్న ఈ ఆలయం ఫిబ్రవరి 14, 2024న ప్రధాని నరేం ద్రమోడీ చేతుల మీదుగా ప్రారంభం కాబోతోంది. అబు దాబి ఆలయం అరబ్ దేశాల్లో అతిపెద్ద మందిరంగా, మిడి ల్ ఈస్ట్‌లోనే అతిపెద్ద ఆలయంగా గుర్తింపు తెచ్చుకుంది. ఆలయ ప్రారంభానికి ఒక రోజు ముందు, యునైటెడ్ అర బ్ ఎమిరేట్స్‌లోని భారతీయులు ఉద్దేశిస్తూ ఫిబ్రవరి 13న 'అహ్లన్ మోడీ' సమావేశంలో ప్రసంగిస్తారు. అబుదాబిలోని జాయెద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో ఈ భారీ సమావేశం జరగబోతోంది.ఇలాంటి మహోత్తర కార్యక్రమానికి విచ్చేస్తు న్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి కి ఘనంగా స్వాగతం పలుకుతూ తెలంగాణ కుర్రాడు హిందూవాహిని




కార్యకర్త సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన నాగిళ్ల శ్రీకాంత్ గౌడ్ త్రివర్ణ పతాకం చూపిస్తూ జైహింద్ , జై శ్రీరామ్ నినాదాలతో దుబాయ్ లో స్కైడైవ్ తో సాహసోపేతమైన స్వాగతం పలికారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

✻ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**తొగుట, ఫిబ్రవరి11 (ప్రజాజ్యోతి):** బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి భరో సా ఇచ్చారు. మండలంలోని గుడికందులలో సర్పంచ్ గంగని గల్ల మల్లయ్య సతీమణి రాజవ్వ ఇటీవల మరణించగా, ఆది వారం కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించి, ఆర్థిక సహా యం చేశారు. రాజవ్వ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చా రు. అలాగే గ్రామానికి చెందిన బంగారుగళ్ల రాజయ్య కుటుం బాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. అంతకు ముం దు కాన్గల్లో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్రెడ్డి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే పాల్గొని కి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లి మల్లన్న దేవాలయం వద్ద జరిగిన ఆత్మీ యుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భోంపల్లి మనోహరరావు, రొట్టె రాజమౌళి పంతులు, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, ఎంపీటీసీ కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లా రెడ్డి, నాయకులు తొయేటి ఎల్లం, బక్క కనకయ్య, పులిరాజు, గురువారెడ్డి బాల్రెడ్డి, నంట పరమేశ్వర్రెడ్డి రాజశేఖర్, నర్సిం హులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ మందిర ప్రారంభోత్సవంలో అరుణ్ రాజ్ శేరికర్



**సిర్గాపూర్ ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి) :** సంగారెడ్డి జిల్లా సిర్గా పూర్ మండల పరిధిలోని చిన్నాముబారక్ పూర్ గ్రామంలో ని ర్మించిన శ్రీరామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొ న్న భారత జాగృతి సంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు అరు ణ్ రాజ్ శేరికర్ పాల్గొన్నారు. అయన శ్రీ రామ మందిరానికి టైల్స్ విరాళం ఇచ్చారు. గ్రామస్థులు అరుణ్‌రాజ్ శేరికర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజా ప్రతిని ధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఉపయోగంపై అవగాహన




**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల పట్టణంలో ఆదివారం ఉన్న షా పుల యజమానులకు సీసీ కెమెరాల వల్ల కలుగు ఉపయోగాల గురించి చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ దామోదర్ అవగాహన క ల్పించారు.ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ చేర్యాల పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు, ప్రజలు ప్రజాప్రతినిధులు వా రి షాపులలో, ఇండ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కమ్యూనిటీ పోలీస్ సింగ్ లో భాగంగా నేను సైతం ద్వారా ఒక సీసీ కెమెరా మెయిన్ రోడ్డు కనపడే విధంగా ఏర్పాటు చేసు కోవాలని సూచించారు.ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసు లతో సమానమని అన్నారు., సీసీ కెమెరా సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తుందన్నారు, సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్తులు సమి ష్టిగా కృషి చేయాలని తెలిపారు, 24X7, 365 రోజులు నిఘా ఉంటుందన్నారు. సీసీ కెమెరాలు పెట్టుకున్న షాపులలో ఇండ్ల లో గ్రామాలలో దొంగతనాలు తక్కువగా జరుగుతాయని ఎవరై నా ఏదైనా నేరం చేయాలంటే సీసీ కెమెరాను చూసి భయ పడతారని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న వ్యా పారస్తులు ప్రతిరోజు వాటిని ఎలా పనిచేస్తున్నాయో మానిటర్ చేయాలని సూచించారు. సీసీ కెమెరా షాపులలో ఏర్పాటు చేసు కుంటే ఆ లింక్ ఫోన్ ద్వారా ఎక్కడైనా మన షాపులో ఏం జరు గుతుందో కూడా చూసుకోవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ద్వా రా ఎన్నో ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందన్నారు. సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా కేసుల్లో నిందితులకు శిక్షలు పడే అవ కాశం ఎక్కువగా ఉంటుందన్నారు.

## చిత్తారి పద్మకు ఉత్తమ కౌన్సిలర్‌గా జాతీయ అవార్డు

**హుస్నాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** బహుజన సాహిత్య అకాడమీ 7వ జాతీయ సౌత్ ఇండియా తిరుపతి లో నిర్వ హించిన కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ చిత్తారీ పద్మ రవీం దర్ కు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డును ఆదివారం అందజేశారు. 2001నుండి 2023 వరకు హుస్నా బాద్ ప్రజలకు ముఖ్యంగా 7వ వార్డ్ ప్రజలకు చేసిన సేవ కార్య క్రమాలకు గానూ ఉత్తమ కౌన్సిలర్ గుర్తింపు లభించింది. రాజ కీయ కార్యక్రమాల ద్వారా ప్రజలలో మంచి గుర్తింపు పొంది తనవంతు బాధ్యతను అతి చురుకుగా నెరవేరుస్తూన్నందున ఉ త్తమ కౌన్సిలర్ గా జాతీయ అవార్డ్ ప్రముఖ సినీ గేయ రచయి త నంది అవార్డ్ గ్రహీత మిట్టపెల్లి సురేందర్ చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర కమిటీ మెంబర్ ముక్కెర సంపత్, అస్సాం, మేఘాలయ, మధ్యప్రదేశ్, పాండిచ్చేరి, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## బషీరాబాద్ మండలం నీళ్ళపల్లి, గొట్టిగా, కంసాన్పల్లి, గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన

-మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
-ఘనంగా వేడుకలు,పెద్దఎత్తున గ్రామస్థుల ఊరేగింపు

బషీరాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):
బషీరాబాద్ మండలంలో ఆదివారం రోజు నీళ్లపల్లి, గోట్టిగఖుర్ధ, కంసాన్పల్లి( ఎం), గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆయా గ్రామాలలో శివాజీ యూత్ వాళు ఘనంగా డీజే, బ్యాండ్, డబ్బులతో, శివాజీ జెండాలతో, డాన్సులు





చేసుకుంటూ స్వాగతం పలికారు,ఈ సందర్భంలో పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ భావి తరాలకు మహనీయుల చరిత్రతెలియజేయాలన్న సమన్నత లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలకు నిస్వార్ధ సేవలను అందించిన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పరిపాలన, విధానాలు వ్యక్తిత్వం నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి పేర్కొన్నారు, మరియు విగ్రహావిష్కరణ సందర్భంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు పటేల్, నీళ్లపల్లి మాజీ సర్పంచ్ సువర్ణ ముకుంద్, మహేందర్, గ్రామ పెద్దలు శివాజీ యూత్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, గ్రామాల నుంచి వచ్చిన యువత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

-బిఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ కు రూ, 25000 వేలు బహుమతిగా అందించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)
బషీరాబాద్ మండలంలో బాబు నాయక్ తాండలో బి ఎం ఆర్, క్రికెట్






ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ చివరిరోజు కావడంతో విన్నర్, రన్నర్ గా నిలిచిన టీంలకు బహుమతులు అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మరియు బిఎంఆర్ టోర్నమెంట్ కు 25వేల రూపాయలు అందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యతు ఉంటుందన్నారు. టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన తాండ వాసులకు మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ సూర్య నాయక్, ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు,యువకులు గ్రామస్తులు వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత అంటే ఇదేనా..??

కాలనీ లో ఎక్కడ చెత్త అక్కడే
పట్టించుకోని అధికారులు

నందిగామ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):
నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఇక్కడి చెత్త అక్కడి దర్శిస్తుంది. పరిశుభ్రత అంటే ఇదేనా..? ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ శానిటైజర్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నారు. కానీ రంగాపూర్ గ్రామాన్ని కార్యదర్శి, అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ లో చెత్త తొలగించాలని వారు కోరుతున్నారు.



## కొత్తగడి హాస్టల్ విద్యార్థినిలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

- ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- చాలామంది విద్యార్థులు కోలుకుని వారిండ్ల వెళ్లారు
- జిల్లా ఆదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):
స్థానిక కొత్తగడి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో 300 మంది విద్యార్థులు జాండీస్ సోకి అస్వస్థతకు గురైనట్టు తెలిసిన వెంటనే



గత మూడు రోజులుగా వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున కొత్తగాడి గురుకుల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ, విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి అవసరమైన టెస్టులు, వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాండీస్ కారణంగా కొంతమంది విద్యార్థులు అస్వస్థకు గురైనట్లు తెలుపుతూ, చాలా మంది విద్యార్థులు ఆరోగ్యం మెరుగుపడిందని అందులో 61 మంది చికిత్సల అనంతరం వారు తమ ఇండ్లకు వెళ్లినట్లు తెలిపారు. మరో 12 మంది విద్యార్థులు కడుపు సమస్యలు ఉన్న వారికి వైద్య శాఖ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. మిగతా విద్యార్థులు అందరూ కోలుకున్నట్లు తెలియజేశారు. పాఠశాలలో స్వచ్ఛమైన త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత పట్ల మున్సిపల్ వైద్యశాఖల ఆధ్వర్యంలో తక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అందరూ విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యువనేత వెంకటేష్ బాబు జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ శెరిలింగంపల్లి యువనేత రఘునాథ్ యాదవ్

చేవెళ్ల ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):
చేవెళ్ల కాంగ్రెస్ యువ నేత కెవీబి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కావలి వెంకటేష్ బాబు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వెంకటేష్ బాబు జన్మదిన ఫౌండేషన్ ద్వారా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ పాఠశాల అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం.






సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ శేరి లింగంపల్లి యువ నాయకులు రఘునాథ్ యాదవ్ డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి,గోనె ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తరుణ్ పాల్గొని వెంకటేష్ బాబును శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్న వయసులో కెవీబి వెంకటేష్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో పార్టీలో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన తను ఉన్నానని ధైర్యం ఇచ్చి ప్రజలకు అండగా నిలబడే వెంకటేష్ బాబు భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు కెవీబి యూత్ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

## మత రాజకీయాలు దేశానికి ప్రమాదం

దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం
సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు

చేవెళ్ల ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)
భారతదేశం లౌకిక రాజ్యంగా ప్రపంచ వ్యాపితంగా ప్రాచుర్యం పొందింది ఇలాంటి భారత దేశంలో బిజెపి మత రాజకీయాలను చేస్తూ దేశ ప్రజల మధ్యలో విద్వేషాలను రెచ్చగొడుతున్నదని భారతదేశ సంపదను దేశంలోని స్వదేశీ కార్పొరేట్లకు విదేశీ కార్పొరేట్ల కు దోచిపెడుతున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య విమర్శించారు.చేవెళ్ల మండల పరిధిలోని రామన్న గూడ గ్రామంలో మండల సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని సిపిఐ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ...నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మతతత్వం పెరిగిపోయిందని దళితుల మీద ముస్లింల మీద మహిళల మీద దాడులు హత్యలు పెరిగాయని ఆయన అన్నారు.భారత స్వాతంత్ర అనంతరం ఏనాడు ఇలాంటి మతతత్వం లేదని ఆయన గుర్తు చేశారు.దేశానికి కావాల్సింది మతం కాదని మనుషులంతా సమానంగా జీవించే హక్కులు కావాలని దానిని ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉంది కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ బాధ్యతను మరిచి మత రాజకీయాలను పెంచి పోషిస్తున్నాడని ఆయన విమర్శించారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను మానవ హక్కులను కాలరాస్తూ సంపన్న వర్గాలకు అనుకూలంగా చట్టాలను సవరించడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు.దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని పేదరికం పెరిగిపోయిందని ధరలను నియంత్రించలేకపోయారని ఆయన విమర్శించారు.రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించడం కోసం కష్టజీవులు కార్మికులు ఏకం కావాలని ఫిబ్రవరి 16 న జరిగే గ్రామీణ బందుకు భారత కమ్యూనిస్టు పార్టీ కూడా సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఆయన



తెలిపారు.అదేవిధంగా గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ కార్యదర్శిగా బంటి కృష్ణయ్య సహాయ కార్యదర్శిగా అంజయ్య సభ్యులుగా ఇమామ బాలయ్య రఫీ నాగేష్ జంగయ్య మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి కె రామస్వామి, ఏ ఐ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రభు లింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తి రెడ్డి, మండల అధ్యక్షుడు శివ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

ప్రభుత్వాసుపత్రులు ఆరోగ్యశ్రీ బలోపేతం
ప్రసాద్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి):
పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని,అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రులు,ఆరోగ్యశ్రీ




బలోపేతం చేస్తున్నామని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ తెలిపారు.కూకట్పల్లిలోని ప్రగతినగర్లో 'ప్రసాద్ హాస్పిటల్స్'ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ,హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే సుమ ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ 1974లో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో శ్రీదేవి నర్సింగ్ హోమ్ను ప్రారంభించారన్నారు.ఐదు దశాబ్దాలకు పైగా పేదలకు సేవలందించారని పేర్కొన్నారు. ఆయన కోడలు డాక్టర్ కే సుమ ప్రసాద్ ఆ వారసత్వాన్ని కొనసాగించడం విశేషమన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదివే రోజుల నుంచి శ్రీదేవి నర్సింగ్హోమ్ తెలుసన్నారు. ఈ ఆసుపత్రితో నలభై ఏళ్ల అనుబంధం ఉందన్నారు. ప్రసాద్ అనేది ఆరోగ్య సంరక్షణలో ప్రసిద్ధ బ్రాండ్ అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కే సుమ ప్రసాద్ మాట్లాడుతూ పదిహేనేళ్ళుగా కుకట్పల్లిలో వంధ్యత్వానికి ప్రాక్టీస్ చేస్తున్నానని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ కోసం సంపూర్ణ వాతావరణాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. మూడు దశాబ్దాలలో లక్ష మందికి పైగా రోగులకు చికిత్స చేశామన్నారు. పది వేల మంది ఆరోగ్యవంతమైన శిశువులకు పురుడు పోశామని తెలిపారు.శ్రీదేవి నర్సింగ్ హెూమ్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ అందించాలన్న డాక్టర్ ప్రసాద్ దృక్పథాన్ని ముందుకు తీసుకు వెళ్లడం ఎనలేని ఆనందాన్ని ఇస్తుందన్నారు.నాచారంలో 120 పడకలతో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించామన్నారు.ఇప్పుడు ప్రగతినగర్లో 150 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పార్టనర్ మల్కా కొమరయ్య మాట్లాడుతూ ప్రసాద్ హాస్పిటల్స్ అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ హాస్పిటల్ స్టాండర్డ్ కేర్ అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్యులు ఉన్నారన్నారు.వీరిలో చాలా మందికి విదేశాల్లో పనిచేసిన అనుభవం కలదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీలు కే నవీన్ కుమార్,శంబీర్పూర్ రాజు, ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ,మాధవరం కృష్ణా రావు, కేపీ వివేకానంద,బీ లక్ష్మా రెడ్డి,విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)
కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ జాతీయ రహదారి 44 పై నూతనంగా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ శ్రీ తిరుమల ఫ్యూయల్ మార్ట్ (హిందుస్థాన్ పెట్రోలియం) ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం



ప్రభాకర్, షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, పెట్రోల్ బంక్ యజమాని నోముల అశోక్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జండగూడెం వేణుగోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో "చలివేంద్రం" ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వారు కార్పొరేటర్ ని శాలువా



కప్పి పూలబొకే ఇచ్చి సన్మానం చేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ...రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మార్కెట్ కి వచ్చే ప్రజలకు, మార్కెట్ చిరు వ్యాపారులకు మరియు దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని ప్రారంభించుకున్నట్లు తెలిపారు. సాధ్యమైనంత వరకు అన్ని ఏరియాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.అనంతరం వెజిటబుల్ మార్కెట్ అభివృద్ధి చేసేందుకు సాయిశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అలాగే మార్కెట్లోని చిరు వ్యాపారులను "ప్లాస్టిక్ ఫ్రీ" నీ పాటించి కాలుష్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ డి వీరేశం గౌడ్,వైస్ ప్రెసిడెంట్ షేక్ కాజా బాషా, అడ్వైజర్ హబీబ్ భాయి,అడ్వైజర్ రాఘవరావు, షేక్ అస్లాం,శ్రీను,రషీద్, శంకర్,మహమ్మద్ అజీమ్, మహమ్మద్ మొయిస్ లాల, రాజు,రాంచందర్,షైక్ దాదు, సల్మాన్,వెంకన్న, మహేందర్,షరీఫ్, శ్రీపాల్, శ్రీరాములు,రవికుమార్, మల్లేష్ యాదవ్ఎ,స్ ఆర్ పి భరత్,శానిటేషన్ డిపార్ట్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చందనగర్ డివిజన్ భవానిపురం బస్తి నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో చేరిన బస్తి అధ్యక్షులు బస్తీ సభ్యులు,కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బస్తి/కాలనీల



అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మంచి వ్యక్తి సేవ గుణంగల నేత జగదీశ్వర్ గౌడ్ అన్నకు తోడుగా అడుగుల్లో అడుగై ముందుకు నడుస్తామని కార్యకర్తలు తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందని,ప్రజా పాలనకు నిదర్శనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు,మహాలక్ష్మి పథకం రైతు భరోసా,గృహలక్ష్మి,యువ వికాసం,వృద్ధులకు,వికలాంగులకు చేయూత,6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే పార్టీగా మీ అందరికీ తెలుసా అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి, శేరిలింగంపల్లి నాయకులు ప్రభాకర్ రెడ్డి, గఫుర్,చందర్ రావు,పొచ్చన్న,సైఫుల్లాహ్ ఖాన్, వేణు, రాము, ఆయాజ్ ఖాన్, శ్రీకాంత్, అనిల్ కుమార్,పాపయ్య, పోచయ్య, మల్లేష్, రమేష్, నర్సింహ,శ్యామ్, ఆఫ్రోజ్, రాజ్ కుమార్, మహిళ నాయకురాలు లలిత, రాణి, సరితా, బుజమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి పూస్తేమెట్టెలు, చీర..!

బహుకరించిన మాజీ సర్పంచ్ రజనీతా, వీరేందర్ గౌడ్

నందిగామ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):
నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ రజనీత వీరేందర్ గౌడ్ ఆదివారం అదే గ్రామానికి చెందిన ఆడపరచు వివాహానికి తన వంతు సహాయంగా వస్తే మెట్టెలు చీర అందచేశారు.



# రాజకీయంగా పట్టు పెంచుకుంటున్న ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

## – వ్యూహాత్మకంగా సమస్యలపై అడుగులు – తెలంగాణ ప్రభుత్వంలో తనదైన ముద్ర






**మంథని, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** మంథని ఎమ్మెల్యే తెలంగాణ ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాజకీయంగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. రాష్ట్ర రాజకీయాలలో పట్టును పెంచుకుంటున్నారు. ప్రభుత్వంలో తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విపక్ష పార్టీలకు శాసనసభలో సవాలు విసురుతున్నారు. డిసెంబర్ 7న పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. బడ్జెట్ సమావేశాలు సమయంలో ప్రతిపక్షాన్ని కట్టడి చేయడంలో సఫలీకృతులయ్యారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తప్పిదాలను కీలకంగా ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్లుగా చేసిన ద్రోహాన్ని అసెంబ్లీ వేదికగా ప్రజల ముందు ఉంచుతున్నారు. వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఘంటాపతంగా చెబుతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలపై స్పందించాలని నిలదీస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన టిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని ముక్కు సూటిగా నిర్మొహమాటంగా ప్రశ్నిస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని రంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శిస్తున్నారు. నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అంటున్నారు. రాష్ట్ర భవిష్యత్తు తర్వాతే మాకు ఏదైనా అని పేర్కొంటున్నారు. రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతామని నొక్కి వక్కానిస్తున్నారు.

**మంథని కేంద్రంగా జిల్లా ఏర్పాటు అవుతుందా?**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన జిల్లాల పునర్విభజన ప్రస్తావన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ తెరపైకి తెచ్చింది. దీంతో మంథని కేంద్రంగా జిల్లా ఏర్పాటుపై నియోజక వర్గం ప్రజల్లో మళ్ళీ ఆశలు చిగురిస్తున్నాయి. గతంలో డివిజన్ కేంద్రంగా ఉన్న మంథని జిల్లాల ఏర్పాటుతో ఐదు మండలాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో, ఐదు మండలాలు పెద్దపల్లి జిల్లాలో విలీనమయ్యాయి. ఈ చర్య వల్ల మంథని సబ్ డివిజన్ గా మారిపోయింది. ఒక్క రెవెన్యూ డివిజన్ కార్యాలయం తప్ప మిగతావన్నీ జిల్లా కేంద్రమైన పెద్దపల్లికి తరలి వెళ్లాయి. మారుమూల వెనుకబడ్డ ప్రాంతమైన మంథని నియోజక వర్గం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు.

**పీజీ కళాశాల ఏర్పాటుకు డిమాండ్**

మంథనిలో పీజీ కళాశాల, నర్సింగ్ కళాశాల,వ్యవసాయ కళాశాల ,200 పడకల ఆసుపత్రి మంజూరు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, పోతారం, వల్లెం కుంట, దామెర కుంట, అన్నారం ఎత్తిపోతల పథకాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. మంథని ప్రాంతం అన్ని హంగులు, అన్ని వనరులు కలిగి ఉన్నా జిల్లా కేంద్రంగా రూపు దాల్చకపోవడంతో రెండు జిల్లాలకు పరిమితమై చెల్లాచెదురు అయిపోయారు. నిరాశకు లోనయ్యారు.

**అరిగోసపడుతున్న ముంపు రైతులు**

ఖానాపూర్ నుండి ఆరెంద వరకు అన్నారం బ్యాక్ వాటర్ వల్ల ఐదు గ్రామాల ప్రజలు 420 ఎకరాల సాగుభూమి ముంపుకు గురవడంతో పంట నష్టపరిహారం అందక తీవ్రంగా నష్టపోతున్నారు. పంట నష్టపరిహారం కొరకు ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఏటా పంట నష్టపరిహారమైన చెల్లించండి లేదా తమ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని 2013 భూ గరిష్ట చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

**పరిశ్రమల ఏర్పాటు తక్షణ కర్తవ్యం**

మంథని నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపన లేకపోవడంతో ఉపాధి కరువై నిరుద్యోగులు వలస బాట పడుతున్నారు. స్థానికంగా సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లక తప్పని దుస్థితి నెలకొంది. మంథని నియోజక వర్గ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉపాధి కల్పనతో పాటు నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు పై ఈ ప్రాంత యువకులు నిరుద్యోగులు ఆశలు పెట్టుకుని ఉన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరాలంటే మంథని నియోజక వర్గ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే, ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేస్తారనే ఆశాభావంతో ఇక్కడి ప్రజలు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి)** పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల శ్రీ వాసవి మాత దేవాలయంలో ఆదివారం శ్రీ వాసవి మాత అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా. కన్నుల పండుగగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి మాత.. కన్యకా పరమేశ్వరి దేవతకు పసుపు, కుంకుమ నీళ్లతో. పాలతో అభిషేకం వేడుకలు ఘనంగా నిర్వహించారు, అలాగే సాయంత్రం అమ్మవారి పల్లకి సేవలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భగవద్గీత పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజారి పారువెల్ల సంతోష్ ప్రత్యేక పూజలు చేశారు. కొల్లూరి జనార్ధన్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చకిలం మారుతి, ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి, కొమురవెల్లి భాస్కర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు దైత రాజేశం, నగునూరి ప్రసాద్ , అల్లంకి లింగమూర్తి, అక్కినపల్లి సత్యనారాయణ, అయితు రమేష్, పల్లకిషన్, అల్లంకి అశోక్, కాసం రామన్న , సిరిపురం రమేష్,, కాసం సత్యనారాయణ, పల్ల అపర్ణ ,బాదం వాణి , శివనాత్రి ప్రసాద్, , యంసాని రమాదేవి, జేశెట్టి సుమ. కొమురవెల్లి సత్యం , రామిడి రవీందర్ తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు , పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కోరుట్ల అయ్యప్ప ఆలయ అధ్యక్షుడుగా అంబటి శ్రీనివాస్



**కోరుట్ల ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** కోరుట్ల పట్టణంలో అయ్యప్ప ఆలయ అధ్యక్షునిగా అంబటి శ్రీనివాస్ గెలుపొందారు. ఆదివారం అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో జరిగిన ఎన్నికల్లో 386 ఓట్ల మెజార్టీతో అంబటి శ్రీనివాస్ గెలుపొందారు. ఎన్నికల అధికారి ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 1289 మంది సభ్యులు కాగా 886 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. అధ్యక్ష పదవి కోసం అంబటి శ్రీనివాస్, దగ్గుల నర్సయ్య లు పోటీ పడగా 606 ఓట్లు అంబటి శ్రీనివాస్ కు 220 దగ్గుల నరసయ్య కు వచ్చాయని అంబటి శ్రీనివాస్ 386 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ప్రకటించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన గెలుపుకు సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## రేచపల్లిలో పోగుల రాజేశం కిడ్నాప్ చత్తిస్ ఘడ్ పోలీసుల పనే అనే అనుమానం

**బీరుపూర్ (సారంగాపూర్), ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** సారంగాపూర్ మండల్ రేచపల్లి గ్రామంలో పౌర హక్కుల నేత



పోగుల రాజేశంను చత్తిస్ ఘడ్ పోలీసులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. కిడ్నాప్ చేసిన వ్యక్తులు రెండు కార్లలో వచ్చి అరెస్ట్ చేసినట్టు తేలువడంతో సారంగాపూర్ ఎస్సై తిరుపతి ని వివరణ కోరగా చత్తిస్ ఘడ్ లో కేసు ఉండడంతో అక్కడి పోలీసులు వచ్చి అరెస్ట్ చేసినట్టు ఎస్సై తెలిపారు. రేచపల్లి గ్రామంలో రాజేశంను ఆదివారం ఉదయం 9 గంటలకు కిడ్నాప్ చేయడంతో అంశం హాట్ టాపిక్ గా మరింది. పోగుల రాజేశం వెంట వెళ్లిన తన భార్యను మార్గ మధ్యలో కారు నుండి బలవంతంగా దింపేసి వెల్లిపోయారని తన భార్య ఆరోపిస్తూ డిఎస్పీ కార్యాలయంలో పిర్యాదు చేయడానికి వేల్లినట్టు తెలుస్తోంది.

## అమర గాయకుడు ఘంటసాలకు ఘన నివాళి

### – కార్యక్రమంలో అలరించిన రవితేజ దంపతుల గీతాలాపనలు



**మంథని, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** ప్రఖ్యాత తెలుగు చలన చిత్రసీమ సుమధుర గాయకుడు,గాన గంధర్వుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు 101వ.వర్ధంతిని పురస్కరించుకుని గౌతమి కళా రవలి ఆధ్వర్యంలో మంథని విద్యార్థి యువత వ్యస్థాపకులు కొండేల మారుతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్యాహించారు. మాచీడి రవితేజ జవహర్ కుమారి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అథితులు ఘంటసాల గానామృత ప్రస్థానం గురించి పరిపరి విధాల కొనియాడారు. తన గాత్రాన్ని స్వరాన్ని మేళవించి పాడిన ఘంటసాల తెలుగు ప్రజలే కాకుండా యావత్ భారతదేశం గర్వించదగ్గ అమర గాయకుడని కీర్తించారు. నవరసాలను తన గొంతులో అలవోకగా పలికించిన మహానుభావుడని కార్యక్రమానికి హాజరైన వక్తలు అన్నారు. ఘంటసాల పాడిన సినిమా పాటలు, మధుర గీతాలు,భక్తి గీతాలు ప్రేక్షకులను శ్రోతలను విపరీతంగా ఆకట్టుకున్నాయని అన్నారు. ఘంటసాల ఆలపించిన భగవద్గీత పారాయణం నేటికీ ఆయన స్థానాన్ని పదిల పరిచిందని అన్నారు. అమర గాయకుడు ఘంటసాల ఆలపించిన ఆణిముత్యాల లాంటి పద్యాలు,జానపద గీతాలు చెక్కుచెదరకుండా శ్రోతల మదిలో ఉన్నాయని కొనియాడారు. ఘంటసాల సంస్మరణార్థం ఆయన స్వరపరిచి ఆలపించిన మధుర మైన పాటలను రవితేజ జవహరి కుమారి దంపతులు,నరేందర్, ఐలి రాజేశ్వరి, లక్మి రాజం,లింగయ్య, శంకర్ లు వీనుల విందుగా ఆలపించి కార్యక్రమానికి శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మధుకర్,సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, రామడుగు మారుతి,తాటి బుచ్చయ్య గౌడ్, డిగంబర్, బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెక్కిరిస్తున్న క్రీడా ప్రాంగణాలు

### – వసతుల్లేవ్.. క్రీడా సామాగ్రి జాడేల్లేవ్..!. – మైదానాల్లో రెండు పోల్స్, ఎక్సర్‌సైజ్ బార్లు – అధికారుల అలసత్వం – మొక్కుబడిగా ఏర్పాట్లు పూర్తి



**రామగిరి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువతను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. వారిలోని నైపుణ్యాలను వెలికి తీసి, క్రీడల్లో రాణించేందుకు వీలుగా గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన నిర్వహణ లోపంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. పెద్దపల్లి జిల్లా రామగిరి మండల వ్యాప్తంగా తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కొన్ని పాఠశాల ముపరిధిలో ఉన్న గతంలోనే మైదానాలకు బోర్డులు తగిలించారనే విమర్శలు ఉన్నాయి. బోర్డులు తగిలించిన కనీస సౌకర్యాలు, శిక్షణ ఇచ్చేందుకు శిక్షకుల ఏర్పాటు వంటివి లేకపోవడంతో క్రీడా మైదానాలు నిరుపయోగంగా మారాయనీ, కొన్ని క్రీడా మైదానాల్లో రెండు పోల్స్, ఎక్సర్‌సైజ్ బార్‌లను ఏర్పాటు చేసి వదిలేశారనీ, ఆటలు ఆడే పరిస్థితి లేదనీ. చాలా ప్రాంగణాలు చెట్లు, పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉన్నాయనీ గ్రామాల్లోని యువత నిట్టూరుస్తూన్నారు. క్రీడా మైదానాలను ఏర్పాటు చేశారే గానీ నిర్వహణను పట్టించుకోకపోవడంతో క్రీడా మైదానాలకు కేటాయించిన ప్రజాధనం వృధా అయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**వసతుల్లేవ్.. క్రీడా సామాగ్రి జాడేల్లేవ్..!**

క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చదును పేరుతో డోజర్లతో నాలుగుసార్లు అటూ ఇటూ తిప్పి,పెద్ద పెద్ద బోర్డులు మాత్రమే తగిలించారు. కానీ క్రీడా ప్రాంగణాలో అవసరమైన క్రీడా సామాగ్రి,వసతులు కల్పించలేదన్న వాదనలో స్తున్నాయి. క్రీడా ప్రాంగణాల చుట్టూ వేప,గుల్మొర్,కానుగ,చింతతో పాటు పలురకాల నీడనిచ్చే మొక్కలు నాటాలి. వాటిని ఎక్కడా నాటలేదు. కొన్ని చోట్ల నాటినా సంరక్షణ లేక ఎండిపోయాయి. కొన్నింటిని పశువులు మేయడం గ్రౌండ్లన్నీ కళా విహీనమయ్యాయి. కొన్ని క్రీడా ప్రాంగణాల్లో క్రీడాకారులు అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది. అరకొర ఏర్పట్లతోనే పలుచోట్ల బిల్లులు చెల్లించినట్లు చర్చించుకుంటున్నారు.

## త్రిశక్తి మాత ఆలయంలో రాజ శ్యామల సమేత చండీ హెూమం

**కోరుట్ల ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ త్రిశక్తి మాత దేవాలయంలో ఆదివారం రోజున రాజశ్యామల నవరాత్రి ఉత్సవ సందర్భంగా ఆలయంలో సామూహిక రాజశ్యామల సమేత చండీ హెూమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యజ్ఞ లో 50 మంది జంటలు పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు ఈ యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. హెూమం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, సభ్యులు విజయ్, కార్తీక్, ఆలయ అర్చకులు పాలెపు శివ, రోహిత్ పాండే మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంద్‌ను జయప్రదం చేయాలని ఖనిలో కార్మిక సంఘాల ర్యాలీ



**గోదావరిఖని, ఫిబ్రవరి11 (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామీణ బంధు,సమ్మె ను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు విజ్ఞప్తి ఆదివారం గోదావరిఖనిలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ,కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అంతర్గాం మండల కేంద్రం వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ పెద్దంపేట్, రామగుండం,గోదావరిఖని వరకు బైక్ సాగింది. ఈ సందర్భంగా ఇఫ్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ. కృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ట్రేడ్ యూనియన్లు రైతు సంఘాల సంయుక్తంగా ల16న గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెకు పిలుపునిచ్చారని,మోడీ ప్రభుత్వ రంగ సంస్థల సహజ వనరులను కార్పొరేట్ల పరం చేసిందని ,వ్యూహాత్మకంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలను అమ్మేసిందని, నేషనల్ మేనేజ్మెషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ నిధులను ప్రైవేటుగా ఇంత ఇన్సూరెన్స్ నేచురల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు సింగరేణిలోని నాలుగు గోకులాకులను వేలం వేయటానికి విస్సు ప్రయత్నం చేసిందన్నారు. 44 లేబరు చట్టాలను నాలుగు కోడలుగా మార్చిందన్నారు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చిందన్నారు. ఈ సమ్మెలో కార్మికులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి. అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్ జిల్లా నాయకులు ఎం దుర్గయ్య, బి బుచ్చయ్య, ఎం కొమరయ్య, కే లింగమూర్తి,పి మొండయ్య, ఎండి యూసఫ్, ఎడ్ల రవికుమార్, ఏ చంద్రయ్య, రాజయ్య, ఏ ఐ ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి మల్లేష్, రాజ కొమురయ్య, వంతు ఆనంద్, రామస్వామి,రమేష్, ఏ తిరుపతి, బాలకృష్ణ, దూలం సతీష్, ఆర్ రాయమల్లు, గుండు రాజయ్య, శంకర్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

### – సీఐటీయూ అఖిలభారత కోశాధికారి సాయిబాబు




**గోదావరిఖని, ఫిబ్రవరి11 (ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సి ఐ టి యూ అఖిలభారత కోశాధికారి సాయిబాబు కోరారు. ఆదివారం గోదావరిఖని శ్రామిక భవన్ సిఐటియు ఆఫీసులో యూనియన్ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పరిపాలనలో భారత స్వాతంత్రం-ప్రజాస్వామ్యానికి ప్రమాదం వచ్చిందని, రాజ్యాంగానికి రక్షణ లేకుండా పోయిందని, పేదవాళ్లు మరింత పేదలుగా ధనవంతులు మరింత ధనవంతులయ్యారని, ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఎన్టిపిసి, ఎల్ఐసి, సింగరేణి, కోల్ ఇండియా, ప్రైవేట్ పరం చేస్తూ గుప్త పెట్టుబడిదారులైన అనిల్ అంబానీలకు దారా దత్తం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణకు కొంగుబంగారంగా విరసిల్లుతున్న సింగరేణి బొగ్గు బ్లాక్ లను గుత్తా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని, కార్మికులకు అనుకూలమైన లేబర్ కోడ్లను మార్చి పెట్టుబడుదారులకు యజమాన్యాలకు బానిసలుగా ఉండే విధంగా చట్టాలను మార్చిందని, రైతందానికి గిట్టుబాటు ధర ఇవ్వకుండా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు వ్యవసాయాన్ని కార్పోటీకరణ చేసే ప్రయత్నాలు చేస్తుందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిజ జీవిత కార్మికుల విత్తనాలు పెంచకుండా పోట్టగొడుతుందని, మొత్తంగా ఈ పది సంవత్సరాల బిజెపి పరిపాలనలో కార్మిక కర్షక ప్రజాల సొమ్మంతా పెట్టుబడిదారుల దగ్గర కూడా పెడుతున్నారని, భారతదేశ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రామిక వర్గం దోపిడికి గురవుతుందని, దేశ స్వతంత్రం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగానికి రక్షణ లేకుండా చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ నెల16న జరుగు దేశ వ్యాప్త సమ్మె ,భారత్ బంద్ తో ప్రతిఘటించాలని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఈ నిరంకుషత్వ బిజెపి పాసిస్ట్ విధానాలను తిప్పి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి , సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు జగన్నాథపురం రోడ్డు ఆక్రమణల తొలగింపు

ములకలపల్లి, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:
ఎస్సై రాజమౌళి చొరవతో జగన్నాథపురం రహదారి ఆక్రమణలను ఆదివారం రోడ్లు భావనల శాఖ ఏఈ లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో పంచాయితీ అధికారులు





మరియు స్థానిక నాయకులతో సహకారంతో ఆక్రమణలను తొలగించారు. పాల్వంచ - దమ్మపేట ప్రధాన రహదారి పూర్తిగా అక్రణలకు గురై వాహనదారులకు ఇబ్బందిగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు రోడ్డును పూర్తిగా అక్రమించి రోడ్డుపైనే వ్యాపారం చేస్తున్నారు. దీనిపై అనేక సార్లు సంబంధిత దుకాణ యజమానులతో మాట్లాడిన ఫలితం లేదు. దీనివలన ఈ రోడ్డుపై ప్రయాణం ఇబ్బందిగా మారింది, అనేక రోడ్డు ప్రమాదాలు సైతం అనేకం జరిగి ప్రజలు మృతి చెందిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. ఈ క్రమంలో స్థానిక పౌరుల పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రోడ్లు భావనల శాఖ మరియు పంచాయితీ అధికారుల సహాయంతో ఆక్రమణలు తొలగించారు.

## మిర్చి చోరి..

టేకులపల్లి, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:
మండల పరిధిలోని తొమ్మిదో మైలు తండాలో ఆదివారం అర్ధరాత్రి కల్లంలో రాసి పోసిన మిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన ఘటన వెలుగులోకి వచ్చింది. తొమ్మిదో మైలుతండాకు చెందిన రైతు గుగులోతు రామచందర్ రెండున్నర ఎకరాలలో మిర్చి సాగు చేశాడు. 15 రోజుల క్రితం మిర్చి తెంపి ఎండబెట్టాడు. ఎండిన మిర్చిని రాసి పోసి ఉంచాడు. శనివారం అర్ధ రాత్రి సమయంలో సుమారు పది క్వింటాళ్ల మిర్చిని గుర్తు తెలియని దొంగలు అపహరించినట్లు రైతు తెలిపారు. దొంగిలించిన మిర్చి విలువ సుమారు రూ. 2 లక్షలు ఉంటుందని రైతు పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని టేకులపల్లి పోలీసులను ఆశ్రయించారు.

## 16న జరిగే సార్వత్రిక బంద్ ను జయప్రదం చేయండి

### సిపిఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ



కూసుమంచి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి భూక్యా నరసింహ ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్ ను అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు నాయకులు మరియు చిన్న సన్నకారు వ్యాపారులు స్వచ్ఛందంగా ఈ బంద్ లో పాల్గొనాలని ఈ బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కూసుమంచి మండల కమిటీ సంపూర్ణం మద్దతు తేలడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.

## చిన్నారి లిఖితశ్రీని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..


తల్లాడ, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పగడాల సురేష్, నాగమణి దంపతుల కుమార్తె లిఖితశ్రీ ఓనీల అలంకరణ వేడుక కార్యక్రమం



అదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కేవీ), మల్లవరం తాజా మాజీ ఉ పసర్పంచ్ ఎర్రి నరసింహారావు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య హాజరై ఆ చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మ వలరాజు, బొమ్మగాని రామనాథం, పడాల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :
తిరుమలాయపాలెం మండలంలోని ఇస్లావత్ తండా లో ఆదివారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది స్థానికుల సమాచారం మేరకు మాలోత్ సురేష్ అనే యువకుడు గ్రామ సమీపంలో ఉన్న చెరువు దగ్గర స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు, యువకుడు మృతి చెందడంతో ఇస్లావత్ తండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి చేతికి అందం వచ్చిన కొడుకు చనిపోవడంతో తల్లిదండ్రులు దస్రు, సేల కన్నీరు మున్నేరు గా విలపిస్తున్నారు.



## రూ. 6.75 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:
మున్సిపల్ పరిధిలో రూ. 6. 75 కోట్ల డియంఎఫ్టి నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు రూ. 6. 75 కోట్ల నిధులతో గోవింద్ సెంటర్ నుండి చెరువు కట్ట వరకు పాఖాల్ రోడ్డు నందు డివైడర్ తో పాటు సెంట్రల్ లైటింగ్, ఇల్లందు పట్టణ ప్రధాన రహదారి ఇరువైపులా ఫుట్పాత్ నిర్మాణం, గోవింద్ సెంటర్ నుండి సత్యనారాయణపురం వరకు సెంట్రల్ లైటింగ్, జెకె బస్టాండ్ నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు సెంట్రల్ లైటింగ్, జగదాంబ సెంటర్ నుండి లలిత్ కళామందిర్ రోడ్డు సెంట్రల్ లైటింగ్, గవర్నమెంట్ హాస్పటల్ నందు ఇంటర్నల్ రోడ్లు కొరకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని స్పష్టం చేశారు. పట్టణంలో మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తామని తెలిపారు. పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాలుగా సహరిస్తామన్నారు. అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ నవీన్, మేనేజర్ అంకుషావలి, కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, సయ్యద్ ఆజామ్, జెకె శీను, సిలివేరి అనిత, కడకంచి పద్మ, గిన్నారపు రజిత, పత్తి స్వప్న, అంకె పాక నవీన్ కుమార్, కుమ్మరి రవీందర్, వాంకుడోత్ తార, మున్సిపల్ ఏఈ, అధికారులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్,



నాయకులు సాంబమూర్తి, మాజీ టీపీసీసీ మెంబర్ జానీ, మాజీ మున్సిపల్ చైర్మన్ యాదళ్ళపల్లి అనసూయ, మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, నాయకులు పింగళి నరేష్, లింగంపల్లి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ మహిళ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మండల తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ నూతన సంఘం ఏర్పాటు

బోనకల్,ఫిబ్రవరి11, ప్రజాజ్యోతి:
ఆదివారం మండల కేంద్రంలోని పంతంగి శ్రీనివాసచారి స్వగృహంలో బోనకల్ మండల తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా రాష్ట మహిళకార్యదర్శి దేవరకొండ రమాదేవి, జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా అధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శికొత్తూరు రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి,ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు అనుగోజు నరహరి చారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ రవీంద్ర చారి,మండల గౌరవ అధ్యక్షులు కొండపర్తి వీరభద్రాచారి సమక్షంలో నూతన బోనకల్ మండల తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.మండల కమిటీ అధ్యక్షులుగా రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విశ్వజ్ఞాచారి, కోశాధికారిన%శీ%చర్లబ్రహ్మ(చంటి),ఉపాధ్యక్షులునంచర్ల వెంకట నరసింహాచారి,రెండవ ఉపాధ్యక్షులు రుద్రాక్షల మల్లికార్జునచారి, సహాయ కార్యదర్శిలు రావుట్ల లక్ష్మణచారి, చిట్టోజు కృష్ణమాచారి, పంతంగి సురేష్ చారి,వెగ్గేల%శీ%బ్రహ్మాచారి, ప్రచార కార్యదర్శులు బంగారు అప్పలాచారి, వజ్రాల రాధాకృష్ణమాచారి, రామ మడుగు సైదేశ్వరాచారి, మేడిద శ్రీనివాసచారి, మరో 11 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.నూతన మహిళా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, మహిళ అధ్యక్షురాలిగా చిట్టన్నోజు కళ్యాణి,మహిళ ప్రధాన కార్యదర్శిగా చిట్టోజు దుర్గ,కోశాధికారిగా పంతంగి రమాదేవి,మిగతా కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,రెబ్బలపల్లి బాబు చారి, ఎర్రోజు వెంకటాచారి, పెద్దోజు ప్రవీణ్, తాటికొండ వెంకటాచారి,జుజ్జూరి ఉపేంద్ర చారి, గుగ్గిళ్ళ వెంకటాచారి, కన్నకంటి సైదాచారి,వివిధ హోదాలో ఉన్న మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన సినీ సంగీత విభావరి

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి).
ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రం నందు స్వర సుధ ఖమ్మం వారి ఆధ్వర్యంలో పద్మశ్రీ స్వర్గీయ ఘంటసాల 50వ వర్ధంతి మరియు






విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు శతజయంతి అలాగే ప్రముఖ కవి కీ"శే"కొమరాజు వెంకటేశ్వర రావు (ఖమ్మం జిల్లా వాసి) "శతజయంతి"ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమాన్ని స్వరసుధ మ్యూజిక్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షులు కొమరాజు మాధవరావు, గౌరవ అధ్యక్షులు పారుపల్లి సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . అనంతరం చిన్నపిల్లల నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్వరసుధ మ్యూజిక్ అసోసియేషన్ - ఖమ్మం వారి ఆధ్వర్యంలో పాడుతా... తీయగా... చల్లగా... సినీ సంగీత విభావరి అలరించింది . ప్రముఖ గాయనీ , గాయకులు వి.వి. రెడ్డి , శ్రీమతి వింజమూరి రేవతి (హైదరాబాద్) , " డా ఎం కోటి శశిశ్రీ (సంగీత విదుషీమణి పురస్కార గ్రహీత హైదరాబాద్) , బి.భారతి (గుంటూరు) , దారాల ప్రియాంక (ఖమ్మం) , శ్రీ కె. మాధవరావు (ఎ.ఐ.ఆర్. గాయకులు ఖమ్మం) , వి. శ్రీనివాసరావు (ఖమ్మం) , యం.డి. జాఫర్ (ఖమ్మం) , పిన్నెల్లి యాదగిరి (ఖమ్మం) , ఇ.నగేష్ ( ఖమ్మం) లు అలనాటి మధుర గీతాలు ఆలపించారు . కార్యక్రమ వ్యాఖ్యాత "కళావాచస్పతి"శ్రీ జి. రవిందర్ (ఖమ్మం) వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు శ్రీమతి డా"వనం కృష్ణవేణి , కోశాధికారి పి.జె. వినయ్ కుమార్ , ప్రోగ్రాం కన్వీనర్ కె.వి. రమణారావు , ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వూటుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

## గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం.

### రాష్ట్ర , జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ , పిట్టల నాగేశ్వరరావు: 2024వ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ:

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి).
గ్రామీణ వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలనుంచి ప్రజల మనానులు పొందాలని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల




సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు . ఆదివారం ఖమ్మం పట్టణంలోని బైపాస్ రోడ్ లోగల శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ మహాసభ జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాత్రనక పగలనక మా మారుమూల గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మ్యానుఫొటోలో గ్రామీణ వైద్యులను గుర్తింపునిచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చిందని ఆ హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు .

రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న గ్రామీణ వైద్యులందరికి ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని కోరారు . ప్రభుత్వ వైద్య సేవలలో గ్రామీణ వైద్యులను భాగస్వాములు చేసి ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగు పరచాలన్నారు . ఎన్నో ఏళ్ల నుండి ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నటువంటి గ్రామీణ వైద్యులను నాటి నుండి నేటి వరకు ఏలిన ప్రభుత్వాలు ఇంతవరకు గుర్తింపుని ఇవ్వకపోవడం శోచనీయమన్నారు . ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన గ్రామీణ వైద్యులకు గుర్తింపునిచ్చి ఆదుకోవాలని అన్నారు . ఆర్ఎంపీల సమస్యల కోసం పోరాడుతాం అరుణోదయ సాంస్కృతిక నాయకురాలు విమలక్క . గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విమలక్క తన ఆటపాటలతో గ్రామీణ వైద్యులను ఉత్సాహపరిచారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామీణ వైద్యులు బతుకులు మారటం లేదని వారికి ప్రభుత్వం పూర్తి గుర్తింపు ఇచ్చేంతవరకు అండగా ఉండి ఉద్యమాలు చేస్తామన్నారు . అనంతరం రాష్ట్ర నాయకుల చేత 2024వ సంవత్సరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు . అలాగే గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాఖ్య ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ , నాయకులు లెక్కల నగేష్ , శంకర్ , రంగు రవీందర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి , ఖమ్మం పట్టణ ప్రముఖ వైద్యులుడాక్టర్ వై ప్రసాద్ , డాక్టర్ సిందూజ , డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు , డాక్టర్ కుటుంభాక శ్రీరామ్ , జిల్లా నాయకులు నారపోగు సుదర్శన్ , ఎన్ మణికుమార్ , జి వెంకటరామయ్య , దొడ్డ పోలురాజు ,టి రాము , కే రాములు,దాసరి శ్రీనివాసరావు , రాయల శ్రీనివాసరావు , ఎండి మహమూద్ , షేక్ హుస్సేన్ మియా , బి వెంకటేశ్వర్లు , అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు .

## బహుజన ముక్తి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మట్టి ప్రసాద్

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :
తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన మట్టి ప్రసాద్ పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యలపై పోరాటం, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి స్పష్టంగా తీసుకుని వెళ్లడం, ప్రజల కష్టసుఖాలలో అందుబాటులో ఉంటున్న విషయాన్ని గుర్తించిన బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ ఆదివారం నాడు హైదరాబాదులోని బహుజన ముక్తి పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షునిగా ప్రసాద్ ని నియమించడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన మట్టి




ప్రసాద్ మాట్లాడుతూ నాకు ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులకు, రాష్ట్రీయ అధ్యక్షులకు ఖమ్మం జిల్లా బహుజన ముక్తి పార్టీ ముఖ్య కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా బాధ్యతను నిష్పక్షపాతంగా ప్రజా శ్రేయస్సు కోసం ఉపయోగిస్తానని అంబేద్కర్ ఆశయాలైన , సమీకరించు బోధించు, పోరాడు, అనే నినాదంతో ముందుకు కొనసాగుతానని, ఖమ్మం జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు దాసరం నాయక్, బి ఎం ఎం రాష్ట్ర అధ్యక్షులు వలిగి ప్రభాకర్, ప్రొఫెసర్ ధర్మయ్య, బి.ఎం.పి ఉపాధ్యక్షులు నరేందర్ పవర్, బి ఎంపీ పార్టీ రాష్ట్రీయ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్యపై కళాజాత బృందాలతో ప్రదర్శన

బోనకల్, ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి:
ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ మండలంలోని రాయన్నపేట, చొప్పకట్లపాలెం, చిన్నబీరవల్లి, లక్ష్మీపురం,బ్రాహ్మణపల్లి గ్రామాలలోని ప్రజలకు అంగన్వాడీలోని పూర్వ ప్రాథమిక విద్యపై కళాజాత



కార్యక్రమాలను కోటి కళా బృందం చేత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కళాబృందం వారు పాటలు మరియు నాటికల ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు అంగన్వాడి సెంటర్ల యొక్క ఉపయోగాలు వాటిలో అందుతున్నటువంటి సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఫర్ట్ సంస్థ సిబ్బంది మాట్లాడుతూ బోనకల్ మండలంలోని ఐదు గ్రామాలలో ఉన్న అంగన్వాడి సెంటర్లకు సన్ టీవీ చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో మండలంలోని ఐదు గ్రామాలలో ఉన్న అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించడం జరిగినదని తెలియజేశారు. అమ్మ ఒడి లాంటి బడి మన అంగన్వాడి అంటూ అంగన్వాడీ కేంద్రాలలో లభించే సేవల గురించి కళాజాత బృందం చేత ఈ ఐదు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడి యొక్క సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. రమాదేవి బదిలీ

కూసుమంచి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. రమాదేవి బదిలీ అయ్యారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా, ఎలక్షన్ కమిషన్ ఆదేశం పై ఒకే జిల్లాలో మూడు సంవత్సరాలు పైబడి పని చేసిన



అధికారులను బదిలీ చేసే ప్రక్రియలో భాగంగా, కూసుమంచి ఎంపీడీవో ఆర్. రమాదేవి బదిలీ అయ్యారు. 2023 ఆగస్టు నెలలో కూసుమంచి మండలం ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. సుమారు 07 నెలల పాటు మండల అభివృద్ధి అధికారిగా విదులు నిర్వహించిన కూసుమంచి మండల ఎంపీడీవో ఆర్ రమాదేవి వివాదరహితులుగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో కిందిస్థాయి సిబ్బందితో, వివిధ విభాగాల శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి , జిల్లా అధికారుల నుండి ప్రశంసలు పొందారు. మండల అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీలు అందరితో సమన్వయం పరిస్థితి పథకాలు అమలులో వేగం పెంచారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్త ఎంపీడీవోల బదిలీల్లో భాగంగా కూసుమంచి ఎంపీడీవో ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

### కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్పుల శ్రీనివాస్ నాయక్

కూసుమంచి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి
గిరిజనుల ఆధ్యాత్మిక ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజు



పుట్టినరోజు ఫిబ్రవరి 15ను తెలంగాణ ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్పుల శ్రీనివాస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాసులైన ఆదివాస గిరిజనలో ప్రజలలో చైతన్యం రగిలించి ఆధ్యాత్మిక చింతతో మానవత విలువలు బోధించి జ్ఞానమార్గం వైపు నడిపించిన సేవాలాల్ మహారాజు జయంతిని ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గి రిజన సంక్షేమ కోసం గురుకుల విద్యార్థుల కోసం భవనాలు నిర్మాణాలు కోసం తెలంగాణ ప్రభుత్వం 1250 కోట్లు, అలాగే ఎస్టి సంక్షేమం కోసం 13 0 1 3 కోట్లు ప్రకటించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన హర్ష వ్యక్తం చేశారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజేఎఫ్) జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా పాలమాకుల జితేందర్, గూడూరు లెనిన్

జనగామ, ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి) :
డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజేఎఫ్) జనగామ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు గా పాలమాకుల జితేందర్, గూడూరు లెనిన్ లను నియమించారు.

పలు దిన పత్రికలలో, వార పత్రికలలో, పక్ష పత్రికలలో, మాస పత్రికలలో పని చేసిన సీనియర్ రిపోర్టర్, సామాజిక నాయకుడు,






డిజేఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జితేందర్



డిజేఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు లెనిన్

ప్రస్తుతం మరో కిరణాలు దిన పత్రిక జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్న పాలమాకుల జితేందర్ ను, డిజేఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రజాజ్యోతి దిన పత్రిక జనగామ జిల్లా సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్న గూడూరు లెనిన్ ను నియమిస్తూ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజేఎఫ్) జాతీయ గౌరవ అధ్యక్షుడు పి.విశ్వనాథ్, జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు మోటపలుకుల వెంకట్, యూసుఫుద్దీన్ ఖాద్రి, వడ్డేపల్లి హనుమంతు, డిజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాసం రత్నాకర్ పటేల్, డిజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంతం యాదిరెడ్డి, ఉపాధ్య క్షులు కోలా శ్రీనివాస్, రామేశా చార్యులు, గొట్టే మనోహర్, డీజేఎఫ్ తెలంగాణా రాష్ట్ర డెస్క్ జర్నలిస్టుల అధ్యక్ష్యుడు బంద్రు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిజేఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జితేందర్ మాట్లాడుతూ జిల్లా నెలకొన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కార కోసం కృషి చేశానని తెలిపారు. చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు, డిజిటల్ పత్రికలు, యూట్యూబ్ చానళ్ళు, శాటిలైట్ చానళ్ళు అనే తేడా లేకుండా అందరి ఐక్యతతో డిజేఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తమ పై నమ్మకంతో అప్పగిస్తూ నియమించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని, తన నియామకానికి సహకరించిన డిజేఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక రవాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి

**దివ్యాంగ విద్యార్థికి ట్రైసైకిల్ అందించిన విద్య ఫౌండేషన్**
**– విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్**

స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):–
దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక రవాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ అన్నారు.




ఆదివారం విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ లో డిగ్రీ చదువుతున్న నిరుపేద దివ్యాంగుడు ఎడ్ల రాజశేఖర్ కు అతని ప్రయాణ సౌకర్యం నిమిత్తం రూ,, పది వేల విలువగల ట్రైసైకిల్ ను ఉచితంగా అందజేయడం జరిగింది. ఘనపూర్ ఎస్సీ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ మాట్లాడుతూ రాజశేఖర్ కళాశాలకు వెళ్ళడానికి ఇబ్బందిపడుతున్నాడని గమనించి అతడు ప్రతి రోజు కళాశాల కు హాజరయ్యేందుకు ఫౌండేషన్ ద్వారా ట్రైసైకిల్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థలకు వెళ్ళేందుకు వీలుగా దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేకంగా రవాణ సౌకర్యాన్ని కల్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాలని అన్నారు. ఈ సందర్భంగా దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు రాపాక సోమయ్య, బిటవరపు శ్రీధరస్వామి, గజ్జల స్వరూపరాణి, సొన్నాయిల కృష్ణవేణి, నెల్లుట్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి మాతను దర్శించుకున్న రావుల

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):
పెబ్బేర్ పట్టణములో చౌడేశ్వరి జాతర సందర్భంగా మాజి ఎంపి.రావులచంద్రశేఖర్ రెడ్డి ఆదివారం అమ్మవారి దర్శనం చేసుకున్నారు.రావుల చంద్రశేఖరరెడ్డి స్థానిక నాయకులు,ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ప్రజలలో భక్తి భావాలతో పాటు ఐక్యత పెరుగుతుందని అన్నారు.రావుల వెంట ఛైర్మెన్ ఎద్దుల.కరుశ్రీ –సాయినాథ్, వైస్ చైర్మన్.కర్రేస్వామి, వనం రాములు, రాజశేఖర్, గోల్డ్.బాలస్వామి,మాధవ్ రెడ్డి,నాతమయ్య,మజీద్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## సంత్ సేవా లాల్ సంఘం జిల్లా నూతన కమిటీ ఎంపిక

**జిల్లా కమిటీ నూతన అధ్యక్షులుగా చంద్రునాయక్, ప్రధానకార్యదర్శిగా రాధాకృష్ణ నాయక్**

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లా సంత్ సేవా లాల్ నూతన సంఘం ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సంఘం అధ్యక్షులు గా చంద్రు నాయక్, ప్రధాన కార్యదర్శి గా రాధా కృష్ణ ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. సంఘం కోశాధికారిగా రాజకుమార్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా సూర్య నాయక్, కృష్ణా నాయక్,ఉపాధ్యక్షులుగా కస్నా నాయక్,నారాయణ నాయక్,కృష్ణా నాయక్, జహంగీర్,జానకిరామ్ నాయక్,శంకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 8 సంవత్సరాలుగా జత్రునాయక్ అధ్యక్షతన సేవా సంఘం అనేక కార్యక్రమాలు నిర్వహించినందుకు కృతజ్ఞతలను కొత్త కమిటీ సభ్యులు తెలిపారు.కొత్త అధ్యక్షులు చంద్రు నాయక్ మాట్లాడుతూ ఈ నెల15 వ తేదీన సంత్ సేవలాల్ భోగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.తరతరాలుగా బంజారా జతిపై రాజకీయంగా అణచివేత కొనసాగుతుందని స్పష్టం చేశారు. అణిచివేత ఎదుర్కొంటూ రాజకీయం గా, ఆర్థికంగా తమ ఎదగాలని, జాతి అభివృద్ధికి అందరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ జెడ్పిటిసి బస్తి రామ్ నాయక్ గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు జయరాం నాయక్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్, విద్యార్థి సంఘ నాయకులు



శివనాయక్ గిరిజన యువకులు విద్యార్థి సంఘ నాయకులు యువజన సంఘం నాయకులు ఉద్యోగస్తులు మాజీ సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు వనపర్తి నాయకులు పాల్గొన్నారు.

## రెండు నెలల పసికూన పైనా మీ దాడి.. ?

**రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**కాంగ్రెస్ ప్రభుత్వానికీ రూ. 8లక్షల కోట్ల అప్పు ఇచ్చి పోయారు**
**బెంజి కార్లలో తిరిగినోళ్ళు అసెంబ్లీకి ఆటోల్లో వస్తున్నారు**
**"డబుల్ ఇంజన్ సర్కార్" కాంగ్రెస్ దే**
**పదేళ్లలో"లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు" ను ఎందుకు చేపట్టలేదు**
**ఉచిత ప్రయాణంలో 16 కోట్ల మంది మహిళల ప్రయాణించారు**
**పెంజర్లలో పాలమూరు న్యాయ యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం**
**హాజరైన ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ..**

కొత్తూరు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు మాత్రమే అయ్యింది. ఇంకా పసికూన లాంటి ప్రభుత్వమేనని బీఆర్ఎస్ డ్రామా కంపెనీ అప్పుడే అరుపులు పెడబొబ్బలు మొదలుపెట్టిందని, ప్రజా పాలన చూసి ఓర్వలేక పోతున్నారని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ పార్టీపై విమర్శనాస్త్రాలు ఎక్కు పెట్టారు. రంగారెడ్డి జిల్లా షాద్



నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలమూరు న్యాయయాత్ర చేపట్టిన సిడబ్ల్యుసి సభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమానికి మంత్రి పొన్నం హాజరయ్యారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న పాలమూరు న్యాయ యాత్ర కార్యక్రమానికి మరో విశిష్ట అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మరో సీనియర్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెంజర్ల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ టిఆర్ఎస్ పార్టీ నేతల తీరును ఎండగట్టారు. రెండు నెలల పసికూన లాంటి ప్రభుత్వంపై టిఆర్ఎస్ మాటల దాడి చేయడం పట్ల నిప్పులు చెరిగారు. గత ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా 16 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఈ రెండు నెలల్లో ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని అన్నారు. దాదాపు 530 కోట్ల విలువ చేసే ప్రయాణమిదని పేర్కొన్నారు. గతంలో ఆర్టీసీ సంస్థ, కార్మికుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని టిఆర్ఎస్ తీరుపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదు అప్పుడే ప్రభుత్వంపై టిఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతున్నారని ఇది సిగ్గుచేటని అన్నారు. బెంజ్ కార్లలో తిరిగే టిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీకి ఆటోలో వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులను రెచ్చగొట్టి రాజకీయంగా వాడుకుని ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గత ప్రభుత్వంలో కెసిఆర్ ఎనిమిది లక్షల కోట్ల అప్పులు బకాయి పెట్టి పోయారని విమర్శించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక దానిని చక్కబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న క్రమంలో ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు మార్పు కోరారు కాబట్టి అధికారాన్ని కాంగ్రెస్ పార్టీ చేతికి ఇచ్చారని అన్నారు.

అధికారం పోయినా టిఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజా పాలన ద్వారా ఒక కోటి 20 లక్షల దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం వాటిని కంప్యూటరీకరణ చేసిందని అన్నారు. గత పదేళ్ల ఏలాంటి అభివృద్ధి పనులు చేపట్టని బీఆర్ఎస్ పార్టీ



రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభిష్టం మేరకు పాలిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారని అందుకే విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు సరైన మార్పు ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు పిఆర్సి ఇచ్చే అంశంలో ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు. 280 కోట్ల బకాయిలను విడుదల చేశారని గుర్తు చేశారు. షాద్ నగర్ నియోజకవర్గంలో లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును గత పది ఏళ్లలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ఆనాడు నిర్లక్ష్యం చేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించడం ఎందుకు అని ప్రశ్నించారు. 200 కోట్ల ప్రొసీడింగ్స్ మున్సిపాలిటీలకు ఇచ్చి నయ పైసా పని కూడా చేయలేదని టెండర్ కూడా లేదని ఎన్నికలకు ముందు ప్రజలను తప్పుదోవ పట్టించాలని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఇక ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే డబుల్ ఇంజన్ సర్కార్ మాది అవుతుందని బిజెపి ఆశలు గల్లంతు కావడం ఖాయమని అన్నారు. తెలంగాణకు బిజెపి అధ్యక్షుడు ఎవరు ఉండాలో కూడా కేసీఆర్ డిసైడ్ చేస్తారని కెసిఆర్, కిషన్ రెడ్డి ఇద్దరు ఒకటేనని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తప్పకుండా డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్,మాజీ సర్పంచులు సుదర్శన్ గౌడ్,అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ గౌడ్,వీరమని దేవేందర్ ముదిరాజ్,ఎంపిటిసి దేశాల అంజమ్మ,మామిడి సిద్ధార్థ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లు దయానంద్ గుప్తా, కుమ్మరి రమేష్, నందిగామ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నియోజకవర్గ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్,యువ నాయకుడు నవీన్ చారి,ఎస్ ఐ పల్లి సురేష్, కోఆప్షన్ సభ్యుడు విజయపాల్ రెడ్డి,పెంటయ్య యాదవ్,కొడిచెర్ల నవీన్, నర్సింలు,శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,తీగపూర్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయండి

**రాష్ట్ర ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి**
**చేవెళ్లలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం**

చేవెళ్ల ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):
ఫిబ్రవరి 16 వ తేదీన జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధు ను విజయవంతం చేయాలని రాష్ట్ర ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యుడు కే



రామస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి హాజరై మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి కార్పోరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతి ఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జి షీటు ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపియన్ చేయాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందును పూర్తిగా విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు కర్షకులకు రైతులకు ప్రజలకు పిలుపు నిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు మోడీ ప్రభుత్వం ఇవ్వలేదని నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించలేదని పేదరికము పెరిగిపోతుందనీ పేదరికం తగ్గించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని కనీస వేతనాలు లేక కార్మికుల బ్రతుకులు చెల్లా చెదరవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే 16 వ తేదీన జరిగే కార్మికుల సమ్మెను రైతులు కార్మికులు కర్షకులు ప్రజా సంఘాలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, నర్సింలు, అంజయ్య, వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఆనందం, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల వేళ..

ట్రాన్స్ ఫర్ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలతో ఎంపీడీవోలను బదిలీ చేశారు. శనివారం ఎమ్మార్వోలను బదిలీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 132 మంది ఎమ్మార్వోలను ప్రభుత్వం ట్రాన్స్ ఫర్ చేసింది. అదేవిధంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది. పలువురు అధికారులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. మరికొందరు డిప్యూటీ కలెక్టర్లు వెయిటింగ్ లో ఉండగా పోస్టింగ్ ఇచ్చారు. ఒకే చోట మూడేళ్లు పనిచేసేవారు సొంత జిల్లాలో విధులు నిర్వహిస్తోన్న వారిని బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం అధికారుల బదిలీ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నట్లుగా స్పష్టం అవుతుంది.

## మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం


వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):
వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ యువకుడు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ కావడంతో ఈ నెల 9న



చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మరణించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా యువనాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ స్పందించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.దహన సంస్కరణ కొరకు రూ.5,000 ల ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాధించాలని కోరారు.

## కన్నుల పండువగ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

దేవరకద్ర, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలం కందూరు గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి మహా యాత్రలో భాగంగా 22వ రోజు కందూర్ గ్రామంలోనీ వీరభద్ర స్వామి



ఆలయంలో వేద పండితులు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరిపించారు. గడపగడపకు గోవు, గోవిందుడు, గీత కార్యక్రమాన్ని గట్టు రంగాచార్యుల సంకల్పంలో భాగంగా తిరుపతి గారి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, గో ఆధారిత వ్యవసాయం, భగవద్గీత పారాయణం, ప్లాస్టిక్ రహిత గ్రా మాల ఏర్పాటు, నక్షత్రవనం మొక్కలు నాటడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టినట్టు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించడానికి కందూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేగూరులో వంశీచందర్ రెడ్డికి ఘన స్వాగతం

**మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు**
**వంశీకి తిలకం దిద్ది ఆహ్వానించిన ఎంపిపి ప్రియాంక శివ శంకర్ గౌడ్**

కొత్తూరు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)
ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ న్యాయ పాదయాత్రకు



మద్దతుగా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్రకు ఆదివారం మండలంలోని చేగూరు గ్రామంలో ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలు ఘన స్వాగతం పలికారు . తమ అభిమాన నేత వంశీచంద్ రెడ్డి చేరుకోగానే ఎంపిపి ప్రియాంక విజయ తిలకం దిద్ది , మహిళలు మంగళహారతులు ఇచ్చి సాదర పూర్వకంగా స్వాగతించారు. అనంతరం మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రథంపై, చల్ల వంశీ చంద్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డిసిసి అధ్యక్షుడు నరసింహారెడ్డి తదితరులు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగుతూ కదిలి వెళ్లారు. వంశీ పాదయాత్ర కు రహదారి పొడుగునా, అడుగడుగునా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, రైతులు, కార్మికులు, కర్షకులు, ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967